| Safaiwala | Literate | 16,800/- | 10 | 01 x Anantapur, 01 x Eluru, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Kadapa, 01 x Karimnagar, 01 x Khammam, 01 x Mahbubnagar, 01 x Secunderabad-I (Trimulgherry) & 01 x Secunderabad-II (Monda Market) | 20 Dec 22 |
| Female Attendant | Literate | 16,800/- | 01 | 01 x Gulbarga | |
| IT Network Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application. | 28,100/- | 01 | 01 x Regional Centre, Hyderabad | |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 28,100/- | 02 | 01 x Secunderabad-I (Trimulgherry) & 01 x Regional Centre Hyderabad | 21 Dec 22 |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 19,700/- | 03 | 01 x Golconda, 01 x Guntur & 01 x Vijayawada | |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 10 | 01 x Anantapur, 01 x Eluru, 01 x Golconda, 01 x Kadapa, 01 x Karimnagar, 01 x Kurnool 01 x Mahbubnagar, 01 x Nellore, 01 x Regional Centre, Hyderabad & 01 x Secunderabad-II (Monda Market) | |

2. **For Terms & Conditions, Application Form & Remuneration**. For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see www.echs.gov.in>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tele No 7382361574 & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **3. Submission of Applications. Station HQ ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State. 4. Last Date of Receipt of Applications. 07 December 2022.** No online applications will be accepted 5. **Interview Date, Timing & Venue**. Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 08:00hrs** on the day of the interview. **6.** Only candidates meeting the Qualitative Requirements should apply. **7.** Attach photocopy of all documents alongwith the application form. **8.** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **9.** No TA/DA is admissible. **10.** Knowledge in Computers is desirable. **11.** In the event of any posts falling vacant due to resignation/illness of present employees in any Polyclinic of HQ TASA between the date of publication of this notice and date of interview, the same will also be filled up through this interview of which the advertisement shall be given in all ECHS Polyclinics, Unit Run Canteens and Army Placement Node.

24-11Pg4 :Layout 1 11/24/22 11:37 PM Page 1



వార్త

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.
-డేనియల్ వెబ్‌స్టర్

# నిరుద్యోగ భూతం!

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ దశాబ్దాల తరబడి పెద్దలు పదేపదే చెబుతూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా యువజన అభ్యున్నతికి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ప్రబలిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీయువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారుకూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి అత్యంత అగమ్యగోచరంగా మారిపోతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా కనీసం జీవించడానికి అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం దొరక్క నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే ఇంజినీరింగ్, మెడికల్ చేసిన అత్యంత ప్రతిభావంతులైన యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాదిరూపాయలు ఇక్కడి ప్రజల ధనంతో తాము చదువుకున్నామన్నది వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచ వ్యాప్తంగా చూసినా మనదేశంలో అగ్రస్థానంలో ఉంది. అందులో తెలుగురాష్ట్రాలు అగ్రపీఠంలో ఉన్నాయి. వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడ సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. స్వయం ఉపాధి పథకాల ద్వారా కొందరికి చేయూత లభిస్తున్నా ఆర్థిక, రాజకీయ అండదండలున్నవారే అధికశాతం దక్కించుకోగలుగుతున్నారు. రాజకీయ పార్టీలకు ఉద్యోగాల కల్పన అనేది ఒక ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది.రాబోయే దశాబ్దంలో ఇరవైఐదు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామన్న స్పష్టమైన హామీతో నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి 2014 అధికారంలోకి వచ్చింది. కానీ ఏమేరకు ఆ వాగ్దానాన్ని పూర్తి చేసిందో అర్థంకాదు. మొన్న మార్చి 2020 నాటికి దేశంలో వివిధ ప్రభుత్వవిభాగాల్లో దాదాపు తొమ్మిదిన్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రప్రభుత్వమే ప్రకటించింది. ఏ విభాగాన్ని తీసుకున్నా దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ఒకపక్క కనీస ఆరోగ్యవసతులు అందక దేశంలో లక్షలాది మంది మరణిస్తుంటే మరొకపక్క ఆరోగ్యరంగంలో దాదాపు నాలుగున్నర లక్షల వైద్యులు సహాయక సిబ్బంది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. కొవిడ్ కష్టకాలంలో సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక విద్యారంగంలో ఖాళీలకు అంతే లేకుండాపోతున్నది. పదవీవిరమణ చేసిన స్థానాల్లో భర్తీ జరగడంలేదు. ఇక నాణ్యమైన విద్యాబోధన ఎలా వస్తుందో అర్థంకాదు. పోలీసు, న్యాయవ్యవస్థ శాఖల్లోనూ ఖాళీల సమస్య తీవ్రంగానే ఉంది. ప్రతి లక్ష జనాభాకు 195 మంది పోలీసు సిబ్బంది ఉండాలని అధికార లెక్కలు స్పష్టం చేస్తుంటే వాస్తవంగా ఉన్నది 155 మంది మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష జనాభాకు 141 పోలీసు పోస్టులు మంజూరు చేసినా వాస్తవంగా 113కి మించి లేదు. ఇక తెలంగాణలో లక్ష జనాభాకు 209 పోస్టులు మంజూరు అయినా ప్రస్తుతం ఉన్నది 130మంది మాత్రమే. న్యాయవ్యవస్థ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. పెరుగుతున్న జనాభాకు, అవసరాలకు అనుగుణంగా పోస్టులు పెంచకపోతేపోయారు ఉన్నపోస్టులు భర్తీ చేయకుండా ఖాళీలు పెంచుకుంటూపోతున్నారు.భారత్‌లో ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీకరణ చేపట్టి మూడు దశాబ్దాలు గడిచిపోయినా నేటికీ నిరుద్యోగ భూతం దేశాన్ని పట్టిపీడిస్తూనే ఉంది. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది నిరుద్యోగులకు తీరని కలగా మిగిలిపోతున్నది. ఏదిఏమైనా రానురాను నిరుద్యోగభూతం భారత్‌లో విజృంభించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యం కాదు. అందులో మరోవాదనకు తావులేదు. కానీ వారు జీవించడానికి ఏదోఒక ఉపాధి కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇప్పటికైనా అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.ఇందులో ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్రబాధ్యతతో ముందుకు నడవాల్సిన యువతరం ఇలా నీరసించి, నిరుత్సాహంలో మునిగితేలడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

అపరిపక్వ మనస్సు ఒక జీవి నుండి మరొక జీవి వద్దకు గెంతుతూ పోతుంటే, పరిణతి చెందిన మనస్సు నింపాదిగా నిలబడుతుంది.



హారీ ఏ ఓవర్‌స్ట్రీట్

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధానకారణం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీ బ్యాగులకొరత వల్లధాన్యం కాంట కోసం వ్యవసాయదారులు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటే రాబోయేరోజుల్లో సమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలోఅక్టోబర్ నెలచివరి వారంనుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీ బ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరత కారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైంది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తూ ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్యను అధిగమించడానికి చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### కులం కార్డు వాడకండి!

మాజీమంత్రి వసంత నాగేశ్వరరావు రాష్ట్రమంత్రివర్గంలో కమ్మ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదంటూ వ్యర్థప్రేలాపనలకు దిగారు. వీరికి కులం తరపున మాట్లాడే హక్కు ఎవరిచ్చారు. వీరేమైనా కమ్మకుల సంఘం అధ్యక్షులా? మరేదైనా ప్రత్యేక అర్హత కలిగి ఉన్నారా? గత మూడున్నర సంవత్సరాల నుంచి పాలక పక్షంనుంచి కమ్మకులస్తులు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రే కుల ప్రస్తావనతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్,సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై ఆధారరహిత ఆరోపణలు, అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. పాలకపక్షం వారు సామాజిక మాధ్యమాల్లో, ఇతరత్రా కులంపేరుపెట్టి వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.రాజకీయ లబ్ధికోసం కల్పిత వార్తలతో ఇతర కులాల వారిని కమ్మకులంపైకి ఉసిగొల్పుతున్నారు. పాలనలో లోపాలను మీడియాలో ప్రచురిస్తే తప్పులు సరిదిద్దుకోకుండా కులం బురద పూస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటుచేస్తున్నపలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంవల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికివిఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నులకొద్దీ ట్రాక్టర్ల ద్వారాతెచ్చి నిత్యంసముద్రాలలో పడవేయడంతో సముద్రజలాలుకాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ర్యాగింగ్‌కు పాల్పడడం దురదృష్టకరం

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మళ్లీ వెలుగుచూడటం ఆందోళనకర విషయం. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కింది తరగతి వారిని శారీరకంగా,మానసికంగా పైతరగతి విద్యార్థులు వేధిస్తూ పైశాచిక ఆనందం పొందడం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు శంకర్ పల్లి రాజేంద్రనగర్, బాసర ఆర్జీయూకేటీలో ఈ నెలలోనే మూడు చోటు చేసుకోవడం ర్యాగింగ్ తీవ్రత ఎలాఉందోఅద్దంపడుతోంది.దీన్నికట్టుదిట్టం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను ఎక్కడా చదువుకోకుండా జీవితకాలం నిషేధం విధించాలి. ఏ విద్యాసంస్థల్లో చేర్చుకోకుండా ఆదేశాలివ్వాలి. అంతేకాకుండా విచారణ జరిపి జైలు శిక్ష, జరిమానా బేషరతుగా విధించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రజాధనం వృధాకాదా?

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేపట్టిన వివిధ దశల్లో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తిచేయకుండా ఏవేవో సాకులు చెబుతూ కాలయాపన చేయడంతో ఎంతో ప్రజాధనంవృధా అవుతున్నది. రాజధాని అమరావతిలో అన్నీపాడు పెట్టారు. వివిధ దశల్లో ఉన్న 30లక్షల గృహ నిర్మాణాలను పూర్తిచేయలేదు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా కుప్పిగంతులు వేస్తున్నారు. ఆయా నిర్మాణాలు రాష్ట్రప్రగతి కోసం, ప్రజల అవసరాల కోసం ప్రజల డబ్బుతో చేపట్టినవి.పాలకుల్లో విజ్ఞతలోపించివితండ, బాధ్యతారాహిత్య వాదనలతో తిరోగమన విధానాలతో రాష్ట్రాని భ్రష్టుపట్టించారు. ఈవిధంగా ప్రజావ్యతిరేక పాలన సాగుతు న్నా ఏ మేధావీ నోరువిప్పడంలేదు.వారి రహస్యఎజెండాఏమిటో మరి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మంచి సినిమాలు రావాలి

ఎంత కాదనుకున్నా సినిమా, క్రికెట్ మన జీవితంలో ఒక భాగం అయ్యాయి. సినీ పరిశ్రమపై ఆధారపడి వేలాది మంది ప్రత్యక్షంగా, లక్షలాదిమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. మంచి సినిమాలు వస్తే జనం వాటిని ఆదరిస్తారు. మంచి కథ, కథనం లేకపోతే భారీ బడ్జెట్‌తో తీసిన చిత్రాలు అయినా పరాజయాన్ని మూటగట్టుకుంటాయి. సమాజంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. వీటిపైన సినిమాలు తీస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. ప్రేక్షకులకు ఒక మంచి మెసేజ్ ఇచ్చే సినిమాలు వస్తే యువత కూడా మంచిదారిలో పయనిస్తుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్లలో 'వెనుకబాటు'ను సమీక్షించాలి

**గతంలో స్థానిక పరిపాలనాసంస్థల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు,విద్యా,ఉద్యోగాలలో వ్యవసాయకులాలు, మతపరమైన మైనారిటీలకు రిజర్వేషన్లతోసహా వివిధ సామాజిక విధానాలను అమలుపరచడంలో మొత్తంకల్పించే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలోనే ఆయా రాష్ట్రాల హైకోర్టులు స్పష్టం చేశాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆ గరిష్ట పరిమితిని పట్టించుకోనట్లే కదా! ఇటువంటి పరిస్థితుల్లో అగ్రకుల పేదలకు, ఆర్థిక వెనుకబాటుతనం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికై అమలుపరుస్తున్న అనుకూల చర్యల పరిస్థితి విచ్ఛిన్నమవ్వడానికి దారితీసే ప్రమాదం ఎంతైనా ఉంది.**

చిమ్మె.జాన్‌బర్నబాస్

విద్యలో, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్ అగ్రకుల పేదలకు ఇవ్వడం రాజ్యాంగబద్ధమేనంటూ 7నవంబర్ 2022న భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఈ కోటా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఏ విధంగానూ దెబ్బతీయదనీ, రాజ్యాంగ విలువలకు కట్టుబడే ఉందనే భావనతో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భిన్నాభిప్రాయాలతో కూడుకొన్నది. ఐదుగురు జడ్జీలలో ఇద్దరు ఇచ్చే తీర్పులో తమ వ్యతిరేకతను కూడా తెలియచేశారు.మెజారిటీ నిర్ణయం మేరకు తీర్పును చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ యు.యు లలిత్ నేతృత్వంలో దినేశ్ మహేశ్వరి వెల్లడి చేశారు. ప్రధాన న్యాయమూర్తి ఎస్‌సి/ఎస్‌టి/ఒబిసి పేదలను విస్మరించడం సరికాదనే భావనతోనే ఉన్న ఇద్దరు సభ్యులలో ఒకరు. మరొకరు జస్టిస్ రవీంద్ర భట్. వీరు 103వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. సమాన అవకాశాలు ప్రయోజనాలు కల్పించడానికి రిజర్వేషన్లను ఒక శక్తివంతమైన ఆయుధంగా రూపొందించారు. ఇప్పుడు కొత్తగా ఆర్థిక కొలమానాల ఆధారంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం ఆమోదయోగ్యమే. అయితే ఎస్‌సి/ఎస్‌టి/ఒబిసిలు ఇప్పటికే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారన్న ఒకే కారణంతో వారిని ఈ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం కొత్తగా అన్యాయం చేయడమే. వీరు సమాజంలో నిరుపేదలుగా ఉన్నప్పటికీ ఇతరుల పేరుతో ఈ రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించారు. వాస్తవానికి కులం, తరగతితో సంబంధం లేకుండా అత్యంత నిరుపేదలను దీని పరిధిలోనికి తీసుకోవాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం అగ్రకులాలకు మాత్రమే అవకాశం కల్పించినట్లయింది. రాజ్యాంగపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తింపు పొందిన ప్రజలను పూర్తిగా ఈ రిజర్వేషన్ల నుంచి విస్మరించడం వివక్ష తప్ప మరొకటి కాదు. ఇది సమానత్వ సిద్ధాంతాన్ని ధ్వంసం చేస్తోంది.అందువల్ల 103వ రాజ్యాంగ సవరణ ఏకపక్షంగా ఉంది అంటూ జస్టిస్ రవీంద్రభట్ తన భిన్నాభిప్రాయాన్ని తెలియచేశారు. దానికి చీఫ్ జస్టిస్ యుయు లలిత్ ఏకీభవించారు. మిగతా సభ్యులైన జస్టిస్ జె.బి. పార్థీవాలా,జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ బేలా.ఎం.త్రివేదిలు అగ్రకులాలకు పదిశాతం రిజర్వేషన్లు ఉండాలనే భావనతో ఉన్నప్పటికీ మొత్తం రిజర్వేషన్ల విధానం పట్ల తమతమఅభిప్రాయాలను తెలియచేశారు. 'సమాజంలో అసమానతలనేవి ఉన్నప్పుడు సమతుల్య సమాజాన్ని సాధించే లక్ష్యంతో అందరినీ కలుపుకొని పోవడానికి ప్రభుత్వపరంగా తీసుకున్న దృఢమైన చర్యే రిజర్వేషన్ అని జస్టిస్ దినేశ్ మహేశ్వరి అభిప్రాయం వ్యక్తం చేశారు.అది సామాజికంగా, విద్యాపరంగా, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకొని రావడానికి ఉద్దేశించిన పరికరమొక్కటే కాదు, ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న ఏతరగతినైనా, వర్గాన్ని అయినా చేర్చుకొని వారి బలహీనతకు పరిష్కారం చూపే మార్గం కూడా. ఈ నేపథ్యంలో కేవలం ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగంలోని ఏముఖ్యమైన లక్షణాన్నీ ఉల్లంఘించదు. ఇప్పుడున్న రిజర్వేషన్లకు అదనంగా ఆర్థికంగా బలహీనవర్గాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడం వలన 50శాతం రిజర్వేషన్లు పరిమితిని అధిగమించినప్పటికినీ అది రాజ్యాంగ సిద్ధాంతాలకు నష్టం చేకూర్చదు అని అన్నారు. ఇందుకు కారణం ఆ సీవింగ్ పరిధి మార్చడానికి వీలులేనిది కాకపోవడమే. ఆ సీవింగ్ కేవలం అధికరణం 15(4), 15(5), 16(4)ల కింద కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే వర్తిస్తుంది అని పేర్కొన్నారు.అలాగే జస్టిస్ జె.బి పార్థీవాలా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రిజర్వేషన్లు అనేవి సామాజిక, ఆర్థిక న్యాయం చేయడానికి ఉన్నవి.అవి స్వార్థ ప్రయోజనంగా మారే అవకాశమివ్వకూడదు. వెనుకబడిన తరగతులకు చెప్పుకోదగ్గ స్థాయిలో




విద్య,ఉద్యోగాల్లో ఆమోదయోగ్యమైన ప్రమాణాలను అందుకున్నారు. అందువలన వారిని వెనుకబడిన తరగతుల జాబితాలోనుంచి తొలగించాలి. తద్వారా నిజంగా సాయం అవసరమైన వారిపై దృష్టి పెట్టడానికి వీలవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెనుకబడిన తరగతులను నిర్ధారించే మార్గాలను గుర్తించే విధానాలను సమీక్షించాల్సిన అవసరం చాలా ఉంది. స్వార్థ ప్రయోజనాలుగా మారేలా రిజర్వేషన్లు నిరవధికంగా కొనసాగకూడదు అంటూ పేర్కొన్నారు. అలాగే జస్టిస్ బేలా ఎం. త్రివేది అభిప్రాయం వ్యక్తం చేస్తూ పై ఇరువురి అభిప్రాయాలతో ఏకీభవించిన జస్టిస్ బేలా ఎం.త్రివేది రిజర్వేషన్లను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. 75ఏళ్ల స్వాతంత్ర్యానంతరం సమాజ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా మొత్తం రిజర్వేషన్లను పునఃపరిశీలించాలి. 2020లో 104వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్,శాసనసభల్లో ఆంగ్లో ఇండియన్లకు రిజర్వేషన్లు రద్దుచేశారు. అదే తరహాలో రాజ్యాంగంలోని అధికరణ15,16 కింద కల్పించిన రిజర్వేషన్లు, ప్రాతినిధ్యాలకు నిర్దిష్ట గడువు విధిస్తే అది సమతుల్యమైన కుల,వర్గ రహితమైన సమాజానికి మార్గం సుగమమం చేస్తుంది అంటూ ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ తీర్పు భారత సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పాలకవర్గ దృక్పథానికి అనుకూలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ స్వభావానికి ప్రతిబింబించే విధంగా ఉన్నది. అందుకే భారతీయ జనతాపార్టీ పెద్దలు దీనిని స్వాగతించారు. భారత ఉన్నత న్యాయ వ్యవస్థ చాలా కాలంగా అఫిర్మేటివ్ ఆక్షన్ లేదా కాంపెన్సేటరీ డిస్క్రిమినేషన్ భావనను సమర్థిస్తూ వచ్చింది. ముఖ్యంగాఎన్‌ఎమ్ థామస్ (1976), ఇంద్రసాహ్నీ (199జీ) కేసులలో వెలువరించిన తీర్పులు ఈ విషయంలో మైలురాళ్లుగానిలిచిపోయాయి. రాజ్యాంగ నిర్దేశిత సమానత్వసూత్రానికి అనుగుణంగా ఉన్నత న్యాయస్థానాలు ఆ తీర్పులు వెలువరించాయి. అయితే ఆ భావనను అమలుపరిచేందుకు కొన్ని కఠినషరతులు విధించాయి. అవి ఏమనగా లబ్ధిపొందే సామాజికబృందాన్ని తార్కికంగా, నిర్ధాయకంగా నిర్వచించితీరాలి. ఆ సామాజిక సముదాయం ప్రతికూలతలు, అల్పప్రాతినిధ్యానికి గురవుతుందనడానికి గట్టిరుజువులు ఉండితీరాలి. రిజర్వేషన్ సదుపాయం కల్పించేందుకు ఇది తప్పనిసరి. రిజర్వేషన్ విధానంలో ఎటువంటి మార్పులు అయినాసరే వాటిపై మొత్తంగా విధించిన గరిష్ట పరిమితిని ఉల్లంఘించకూడదు. ఆమోదయోగ్యం కాని విధంగా అర్హత లేదా సమర్థతను కొత్తరిజర్వేషన్లు ప్రభావితం చేయకూడదు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం పైనాలుగు అంశాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదనిపిస్తోంది.ఈడబ్ల్యుఎస్ కోటాలను సమాకూర్చడంలోనూ,వాటివల్ల ఉత్పన్నమయ్యే సమస్యల గురించి అర్థం చేసుకోవడంలోనూ మెజారిటీ న్యాయమూర్తులు విఫలమైనట్లు అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా 2019లో ఈడబ్ల్యుఎస్ చట్టసవరణను తీసుకొచ్చిన తర్వాత ఒకసర్వే నిర్వహించారు. దేశవ్యాప్తంగా 445 ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులలో 28 శాతానికిపైగా అగ్రకులాల పేదలే అని నిర్ధారణ అయింది. పూర్వనిబంధనల ప్రకారం కల్పించిన రిజర్వేషన్లకు నిర్దేశితగరిష్ట పరిమితి యధాతథంగా ఉంటుందనడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమైన విషయం. అది సమర్థనీయంకాదు. గతంలో స్థానిక పరిపాలనాసంస్థల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు,విద్యా,ఉద్యోగాలలో వ్యవసాయకులాలు, మతపరమైన మైనారిటీలకు రిజర్వేషన్లతోసహా వివిధ సామాజిక విధానాలను అమలుపరచడంలో మొత్తంకల్పించే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలోనే ఆయా రాష్ట్రాల హైకోర్టులు స్పష్టం చేశాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆ గరిష్ట పరిమితిని పట్టించుకోనట్లే కదా! ఇటువంటి పరిస్థితుల్లో అగ్రకుల పేదలకు,ఆర్థిక వెనుకబాటుతనంప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికై అమలుపరుస్తున్న అనుకూల చర్యల పరిస్థితి విచ్ఛిన్నమవ్వడానికి దారితీసే ప్రమాదం ఎంతైనా ఉంది. కాబట్టి ఇప్పుడివ్వబడిన సుప్రీంకోర్టు తీర్పుపాలకవర్గ, హిందూ ఫాసిస్ట్ దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగాఉన్నదని స్థూలంగా చెప్పవచ్చు.అయితే ప్రజాస్వామికవాదులు,ఆయాసామాజిక వర్గాలు ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పేదల అభ్యున్నతికై కొత్త రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామనే ఆర్థిక న్యాయాన్ని సుప్రీంకోర్టు వ్యక్తపరిచినప్పటికినీ, మొత్తం పేద ప్రజలలో 81.5 శాతంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, ఒబిసిలోని నిరుపేదలను ఆ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం పేదలలోని నిరుపేదలకు సమాన అవకాశాలను, సామాజిక న్యాయాన్ని నిరాకరించడమే అవుతుంది. ఇదే అసలైన ప్రజాస్వామిక, రాజ్యాంగ బద్ధమైన సూత్రీకరణ. ●

(రచయిత:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్)

# సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం కృషి

మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికై నిరంతరం పరితపిస్తూ వారి బంగారు భవిష్యత్తుకై ప్రణాళికలు రూపొందిస్తూ విద్యాశాఖలో ఉన్నతమైన మార్పులు తీసుకువస్తుంది. పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో సకల వసతులతో గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తుంది తెలంగాణ సర్కారు. రాష్ట్రంలో వెనుకబడిన పేదవర్గాల వారికి ఉచిత విద్యను అందించాలని దృఢమైన సంకల్పంతో ముందుకుపోతూ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటివి ప్రతియేటా పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా సకలవసతులు కల్పిస్తూ బడిపిల్లలు బడిలోనే ఉండే విధంగా కఠినమైన నిబంధనలు అమలు చేస్తుంది. తెలంగాణలో కొత్తగా సైనిక స్కూల్ కేంద్రీయ విద్యాలయాలు వ్యవసాయ కళాశాలలు హెల్త్ యూనివర్సిటీలు అందుబాటులోకి తీసుకువచ్చి తెలంగాణ విద్యారంగం దేశానికే ఆదర్శంగా ఉండాలని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్పు, బిసివిద్యార్థులు విదేశాలలో చదవడానికి మహాత్మాజ్యోతిరావు పూలే బిసిఓవర్సీస్ స్కాలర్‌షిప్పు, మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పు అందిస్తూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మెస్‌చార్జీల పెంపు వంటివి స్కూల్ విద్యార్థుల దగ్గరనుండి కాలేజ్ విద్యార్థుల దాకా వారి సంక్షేమానికి కృషిచేస్తూ మహాత్మాజ్యోతి రావుపూలే, అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణంగా అందరికి ఉచిత విద్య అందించాలని భావించి ప్రతియేటా నూతన గురుకులాలు, కళాశాలలు మంజూరు చేస్తూ ఈమధ్యన మెడికల్ కాలేజీలను ప్రారంభించి ఉన్నత విద్యతోపాటు విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రంలో ఐటిహబ్ ఏర్పాటు ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా నూతన విద్య పద్ధతులను చేకూరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాలు సాధ్యమైనంతవరకు అందించే ప్రయత్నం కూడా చేస్తుంది. ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాలని తీర్మానించింది. ఆర్థికంగా పలు కారణాల ద్వారా పై చదువులకు దూరమైన వారి కోసం దూర విద్యాకేంద్రాలను తీసుకువచ్చింది రాష్ట్రప్రభుత్వం. ఉన్నత



విద్యకు సంబంధించిన యూనివర్సిటీలను సర్వసుందరంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందిస్తుంది. గత ప్రభుత్వాలతో పోలిస్తే నేడు విద్యావ్యవస్థ మరింత పటిష్టం చేకూరిందని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో హాజరు శాతం కూడా గణనీయంగా పెరిగిందని అంటున్నారు. అదే విధంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరుగా వసతి భోజన సౌకర్యంలో బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు క్లాస్‌లు నిర్వహించడం, స్టడీ మెటీరియల్స్ అందిస్తూ స్టడీ సెంటర్‌ల ద్వారా నీట్ ఐఐటి వంటి ప్రవేశపరీక్షలకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇది పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. తెలంగాణలో ఉన్న లైబ్రరీలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలందరికి పుస్తకాలను అందుబాటులో ఉండే విధంగా చూస్తూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నూతన గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకుని సమర్థవంతంగా విద్యాసంస్థలను నిర్వహించి గడ్డుకాలం నుంచి బయటపడటం జరిగింది. ఆ సమయంలో విద్యార్థులు నష్టపోకుండా ఆన్‌లైన్ ద్వారా పాఠాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత పిల్లలకు కూడా దూరదర్శన్ ద్వారా పాఠాలు ప్రసారం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పలు నివేదికల్లో విద్యారంగానికి పలు అవార్డులు రావడంవిశేషం. మహిళ అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తున్న రాష్ట్రప్రభుత్వం ఈ మధ్యకాలంలో మహిళా యూనివర్సిటీని తీసుకురావడం జరిగింది. టిఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు మరో తీపికబురు అందించింది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినుల ఆరోగ్య, సంరక్షణ కోసం ఈ యేడాది నుంచే బడ్జెట్‌లో సిఎం కెసిఆర్ పాఠశాల, కళాశాలలో ఉచితంగా హెల్త్‌కిట్ల పంపిణీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇందుకుగాను మొత్తం రూ.69.52 కోట్లతో హెల్త్‌కిట్ల కొనుగోలు పంపిణీ కోసం ప్రభుత్వ పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగింది. మహిళలు, వెనుకబడిన బలహీనవర్గాల వారి ఉన్నత విద్యకు రిజర్వేషన్ కల్పించింది తెలంగాణ సర్కార్. ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఉత్తీర్ణత పెరుగుదలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ మధ్యన 'మన ఊరు మన బడి' కార్యక్రమం ద్వారా కూడా ప్రభుత్వబడుల బలోపేతానికి కృషి చేస్తుంది. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా ప్రయత్నిస్తుంది. ●

# సహనం ద్వారానే సమస్యలు పరిష్కారం

రావుశ్రీ

మనం అంతా బలహీనులం, తప్పులు చేసేవారం. పరస్పర అవగాహనతో అర్థం చేసుకొని, తప్పులు మన్నించుకుని, శాంతియుతంగా జీవించే మార్గం ప్రకృతి న్యాయం అని ప్రఖ్యాత ఫ్రెంచ్ రచయిత ఓల్టేర్ తెలిపిన మాటలు వాస్తవమే కదా. ప్రతీ వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక సమయంలో అసహనం ప్రదర్శించుట జగమెరిగిన సత్యం. కరెంట్‌పోయి, కంప్యూటర్ ఆగిపోతే అంతే ఎక్కడలేని కోపం చాలా మందికి వచ్చేస్తూ ఉంటుంది. ఇలా ప్రతీ చిన్న విషయానికి ఇటీవల కాలంలో చాలా మందికి అసహనం జీవితంలో భాగం అయిపోతుంది. దీనివలన కుటుంబ సభ్యుల మధ్య, స్నేహితుల మధ్య ఆగాదాలు పెరిగిపోతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా మత, జాతి, ప్రాంతీయ, సాంస్కృతిక సంబంధమైన అసహనాలు ప్రపంచ యుద్ధాలకు కారణమై అనేక కోట్ల మంది ప్రాణాలు కోల్పోవడానికి, ఆస్తులు ధ్వంసం అవడానికి కారణం అయింది. మానవ చరిత్రలో రెండవ ప్రపంచ యుద్ధ ఘటనలు మాయని ముద్రలు వేశాయి. ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తాజా ఉదాహరణ. మనదేశంలో హిట్‌స్పీచ్‌లతో తరచూ ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. మనదేశంలో ఎమర్జెన్సీ రోజులు నేటికీ మన కళ్లముందు కదలాడుతూ ఉండుట గమనార్హం. ప్రపంచ మానవ సహజమే అనేక మతాలు, కులాలు, జాతులు, భాషలు, రంగులు, సంస్కృతి సంప్రదాయాలు సమ్మేళనం. ఒకరినొకరు అర్థం చేసుకుని, గౌరవించుకుంటూ కొనసాగితేనే ప్రపంచంలో శాంతికపోతం ఎగిరి, సమస్త మానవాళి మనుగడ ఆహ్లాదకరంగా అభివృద్ధి చెంది, మానవజాతి మహోత్సవం వెల్లివిరుస్తుంది. లేనిఎడల మారణహోమం భగ్గుమంటూ మహాప్రదవంలా ముంచెత్తుతుంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు, క్రుసేడ్లు, దక్షిణ ఆఫ్రికాలో జాతి వివక్షత, గోద్రా అల్లర్లు, దేశ విభజన, ప్రస్తుతం అఫ్ఘానిస్థాన్ పరిణామాలు, మయన్మార్, బంగ్లాదేశ్, సిరియాలో జరుగుతున్న మత సాంఘిక, రాజకీయ ఘర్షణలు, రువాండా, బోస్నియా అల్లర్లు, షాహిన్‌బాగ్ ఉదాంతం ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, పాలస్తీనా, ఇజ్రాయెల్, ఘర్షణలు, కరోనా కాలంలో ఏర్పడిన కుటుంబ సభ్యులు మధ్య వివిధ దేశాల మధ్యఏర్పడ్డ అసహనాలు, అమెరికాలో ఇటీవల జార్జ్ ఫ్లాయిడ్‌పైదాడి, యువత ఆత్మహత్యలు ఇటువంటి అంశాలు అన్నింటికీ కారణం అసహనమే. ఫేక్‌న్యూస్, గాసిప్స్, కార్టూన్లు, మత, ప్రాంతీయ, భాషా, లింగ, కుల సంబంధించిన అంశాలు కూడా మానవుని మధ్య, ప్రపంచవ్యాప్తంగా గొడవలు, అశాంతికి కారణం అవుతూ, ప్రాణ ఆస్తి నష్టాలు కలుగుతున్నాయి. అనేక ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచ జ్ఞానం కలిగిన నేటి సమాజంలో కూడా అనేక చోట్ల వివిధ ప్రాంతాల్లో అసహనం మూలంగా ఆస్తిప్రాణ నష్టాలు జరుగుతూ ఉండటం పట్ల పౌర సమాజం దిగ్భ్రాంతి చెందుతుంది. సహనం కన్నా సముద్రం చిన్నది అన్నారు పెద్దలు. మహాత్మాగాంధీ మనదేశానికి అహింస ద్వారానే స్వాతంత్ర్యం సాధించారు. మార్టిన్‌లూథర్ కింగ్ తన మాటల ద్వారా సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నాలు చేశారు. 1964లో పౌరహక్కులు సాధించుట జరిగింది. 1945లో ఐక్యరాజ్య సమితి చార్టర్‌లోనే సమస్యలు పరిష్కారానికి శాంతిఓర్పు అనే అంశాలకు పెద్దపీట వేసింది. 1995లో 185 దేశాలు చేసిన పారిస్ ఒప్పందం అనుసరించాలి అని కోరుతున్నారు. ప్రతీపౌరుడు, దేశం స్నేహానికి, శాంతికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం చేసుకోవాలి. యువత నిజానిజాలు గ్రహించి, శాంతిగా, ఓర్పుతో నిర్ణయాలు తీసుకుని ప్రయాణించాలి. ఉద్రేకాలు పడరాదు. సామాజిక మాధ్యమాలు ఆచితూచి ప్రసారాలు చేయాలి. రేటింగ్ పెంచుకోవడంపై దృష్టి తగ్గించుకోవాలి. సెల్‌ఫోన్ వినియోగం, సీరియల్స్ ప్రభావం, డబ్బు, ర్యాంకులు, గ్రేడులు సాధన కోసం విపరీతంగా ఒత్తిడికి గురి అయి, అసహనం ప్రదర్శించుట జరు గుతుంది. మత్తులకు బానిసలు అగుట కూడా అశాంతికి కారణ మవుతుంది. సమస్యలు పెంచుకోవడం జరుగుతుంది. కుటుంబ సభ్యుల మధ్య కూడా గొడవలు, విడాకులు పర్వం కొనసాగుతోంది. ఇది సమాజానికి మంచి పరిణామం కాదు. కావున ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుంది. శాంతియుతంగా స్నేహపూర్వకంగా చర్చలు జరిపి, సామరస్య వాతావరణం నెలకొల్పాలి. పరిష్కార మార్గాలు కనుగొనాలి. ఒత్తిడి, స్ట్రేస్ తగ్గించుకోవాలి. యోగా, ధ్యాన్యం ఆరోగ్య సూత్రాలు పాటించాలి. మితాహారం భుజించాలి. పరిశుభ్రమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలి. జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలు పాటించాలి. అహింస, సత్యం, శాంతి వంటి లక్షణాలు చిన్నారులు, యువత మెదళ్లకు ఎక్కించాలి. నైతిక విలువలు, మానవతా విలువలు నేర్పాలి. స్వీయనియంత్రణ పాటించే విధంగా తర్ఫీదు ఇవ్వాలి. తల్లిదండ్రులు, టీచర్లు, సామాజిక మాధ్యమాలు సరైన సూచనలు, సలహాలు ఇస్తూ ప్రజల మధ్యసత్సంబంధాలు మెరుగుపరచుట ద్వారా వసుదైక కుటుంబంగా ఈ ప్రపంచం మారుతుందని ఆశిద్దాం. ●

# బెంగాల్ కొత్తగవర్నర్‌గా ఆనంద్‌బోస్ ప్రమాణం



**కోల్‌కత్తా, నవంబరు 23:** పశ్చిమబెంగాల్ నూతన గవర్నర్‌గా సివి ఆనంద్‌బోస్ పదవీబాధ్యతలు స్వీకరించారు. కోల్‌కత్తా హైకోర్టు చీఫ్.స్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఆయన చేత రాజ్‌భవన్‌లోప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్రన టకేబినెట్, మాజీ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీ, లెఫ్ట్‌ఫ్రంట్ ఛైర్మన్ బిమన్‌బోస్ తదితర ప్రముఖులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈకార్యక్రమానికి హాజరుకాలేదు. మణిపూర్ గవర్నర్ లా.గణేశన్‌నుంచి ఆనంద్‌బోస్ బాద్యతలు స్వీకరించారు. జగదీప్‌ధంకర్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడంతో తాత్కాలికంగా మణిపూర్ గవర్నర్ బాద్యతలునిర్వహించారు. 1977 బ్యాచ్ఐఎఎస్ అధికారి అయిన బోస్ కేంద్రంలో కార్యదర్శిగాను, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గాను, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రధాన కార్యదర్శి హోదాలోకూడా పనిచేసారు. రాజ్‌భవన్, రాష్ట్రప్రభుత్వం మధ్య తీవ్రస్థాయిలో వివాదాలు నడుస్తున్న సమయంలో కొత్త గవర్నర్‌నియామకం చర్చనీయాంశం అయింది. ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోకూడా ఇదే తరహా వివాదాలునడుస్తున్నాయి. ఇటీవలివరకూ పశ్చిమబెంగాల్‌లోకూడా ఇదే విధమైన ప్రతిష్టంభన రాజ్‌భవన్, రాష్ట్రప్రభుత్వాలమధ్యనడిచింది. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విపక్షనేత హాజరుకాకపోవడంపై సువేందు సోషల్‌మీడియాలో స్పందించారు. ఈ కార్యక్రమంలో సీటింగ్ ఏర్పాట్లపైనే ఆయన నిరసన ప్రకటించారు. ఇటీవల బిజెపినుంచి టిఎంసికి పార్టీ ఫిరాయించిన నేతల తర్వాత తనకు సీటును ఏర్పాటుచేసారని అందుకే తాను పాల్గొనలేదన్నారు.

## హింస విద్వేషాలకు వ్యతిరేకంగానే

# భారత్ జోడో యాత్ర



## బిజెపిపై జోడోయాత్రలో రాహుల్ ధ్వజం

**బోదర్లి (ఎంపి), నవంబరు 23:** భారత్‌జోడో యాత్ర విద్వేషం, హింసకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న యాత్ర అని, విద్వేషం పునాదులపై దేశాన్ని విభజించి పాలిస్తున్నారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపేర్కొన్నారు. ఇందులోభాగంగానే విద్వేషాన్ని సమాజంలో మరింతగా విషప్రచారంచేస్తున్నారని ఆయన ఆరోపించారు. భారత్ జోడోయాత్ర మహారాష్ట్రనుంచి మధ్యప్రదేశ్‌లోని బోర్డాలి గ్రామంలోకి ప్రవేశించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస, విద్వేషాలనుంచి దేశాన్ని పరిరక్షించి సర్వమత సమానత్వంకోసమే జోడోయాత్రను కొనసాగించదలిచినట్లు చెప్పారు. వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్యానర్లు చేతబూని రాహుల్‌కు ఎదురేగి గ్రామంలోని స్వాగతం పలికారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానాపాటోల్ మూడురంగుల కాంగ్రెస్ పతాకాన్ని మధ్యప్రదేశ్ పార్టీ చీఫ్ కమల్‌నాథ్‌కు అందచేసారు. రాష్ట్రంలో జోడోయాత్ర 12 రోజులపాటు కొనసాగుతుంది. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 380 కిలోమీటర్ల యాత్రకొనసాగుతుంది. ఆ తర్వాత రాజస్థాన్‌కు చేరుతుంది. ఆరువేల జనాభా ఉన్న బోదర్లి గ్రామం మొత్తం అరటి ఆకులతో అలంకరించారు. ఈప్రాంతంలో అరటి తోటల పెంపకం ప్రధాన వ్యవసాయంగా సాగవుతోంది. జానపద నృత్యాలతో కళాకారులు రాహుల్‌కు స్వాగతం పలికారు. శ్రీనగర్‌కు యాత్ర చేరుకునేవరకూ ఏశక్తి కూడా జోడోయాత్రను ఆపలేదని కమల్‌నాథ్‌పేర్కొన్నారు. ఈసందర్భంగా రాహుల్‌మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగంపెరిగిపోయిందని, ద్రవ్యోల్బణం పెరిగిందని ఆరోపించారు. యువతలో భయం బీజాలను నాటుతోందని, యువత, రైతులు, కార్మికుల్లో విషబీజాలు నాటుతోందని ఆరోపించారు. ఫలితంగానే దేశంలో హింస ప్రజ్వరిల్లుతోందన్నారు.

# రూ.8 లక్షల ఆదాయం ఉన్న వారికి పన్ను మినహాయించాలా? :

## మద్రాస్ హైకోర్టులో పిటిషన్

**చెన్నై, నవంబరు 23:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవలే కొట్టివేసింది. రిజర్వేషన్లను సమర్థించింది. అయితే ఆర్థిక వెనుకబాటు తనానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రూ.8 లక్షల ఆదాయపరిమితి ఇప్పుడు కీలక అంశంగా మారింది. ఒకవైపు రిజర్వేషన్ల కోసం రూ.8లక్షల వరకు ఆదాయం కలిగిన వారిని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలని చెబుతూ, మరోవైపు రూ.2.5లక్షల ఆదాయం దాటిన వారిపై ఆదాయపన్ను ఎలా వేస్తారంటూ మద్రాస్ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ సత్యనారాయణ ప్రసాద్‌తో కూడిన మద్రాస్ హైకోర్టు ధర్మాసనం దీనిపై కేంద్ర న్యా శాఖ మంత్రి, ఆర్థిక శాఖ, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ విభాగానికి నోటీసులు జారీచేస్తూ, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. కన్నూర్‌కు చెందిన రైతు, డిఎంకె పార్టీకి చెందిన శ్రీనివాసన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఫైనాన్స్ యాక్ట్ 2022లోని పారాగ్రాఫ్ ఎ, పార్ట్ 1లోని మొదటి షెడ్యూల్‌ను పక్కన పెట్టాలని పిటిషనర్ కోరారు. ఒక కటుంబ స్థూల ఆదాయం రూ.7, 99,999 వరకు ఉంటే ఆర్థికంగా వెనుక బడిన వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాన్ని పొందేం దుకు అర్హులంటూ ప్రభుత్వం ఆదాయపరిమితిని నిర్ణయించింది. కనుక యేటా రూ.7,99,999 ఆదాయం కలిగిన వారి నంఉచి ఆదాయపన్ను వసూలు చేయడానికి అనుమతించకూడదు. ఎందు కంటే పన్నులను వసూలు చేసేందుకు అనుసరిస్తున్న విధానంలో హేతబద్ధత కానీ, సమానత్వం కానీ లేవు అని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఒక వర్గం రిజర్వేషన్లకు అర్హులంటూ ఆదాయ పరిమితిని నిర్ణయించిన ప్రభుత్వం, అదే విధానాన్ని సమాజంలోని ఇతర వర్గాలకూ వర్తింపచేయడమే కాకుండా, పన్నులు వసూలు చేయరాదని కోరారు. ఈ కేసులో కోర్టు తీర్పునకు ఎంతో ప్రాధాన్యం ఉండనుంది.

Ref.B1/303/2022, dt.07-11-2022

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

### ఫారమ్ నెం. VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (19), సబ్‌రూల్ (1) ననుసరించి)

### ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, కచ్చులూరు గ్రామము నందలి ముంపు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురియగు నిమిత్తం భూమి అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టర్ (భూ.సే.) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధికల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయమును గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇ ఐ ఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖవారి లేఖ నెం. జె-12011/74/2005 -1ఎ1, తేది 25-10-2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగము 43(1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపనకొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది.10-05-2020వ తేదీన జారీ చేసిన జి.ఓ.ఎమ్.ఎస్.నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టర్ (భూ.సే) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ, యూనిట్-1, రాజమహేంద్రవరం వారికి, వారి సిబ్బందికి ఇందు మూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలో సెక్షన్ - 11 (4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి ప్రత్యేక కలెక్టర్ (భూ.సే) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ, యూనిట్-1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ - 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరవది) దినములలోగా కలెక్టర్ / ప్రత్యేక కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

### షెడ్యూల్

జిల్లా:తూర్పు గోదావరి | మండలం: దేవీపట్నం | గ్రామం : కచ్చులూరు

| క్రమ సంఖ్య | సర్వే నెం. స.డి.నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం య.సెం ట్లు | భూ సేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు / కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 7-1A | రైతు పుంజ | 1.80 | 1.80 | నేసిక వెంకయ్య | కొండ | కొండ | 7/2 | కొండ | -- |
| 2 | 10-2A | రైతు పుంజ | 0.99 | 0.50 | తీగల పెంటమ్మ | Sy.No. 10/1 | Sy.No. 10/3 | కొండ | Sy.No. 1 | -- |
| 3 | 10-2B | రైతు పుంజ | 0.91 | 0.91 | తీగల మంగమ్మ | Sy.No. 10/1 | Sy.No. 10/4 | కొండ | Sy.No. 1 | |
| మొత్తం | | | | 3.21 | | | | | | |

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

Ref.B1/42/2022, dt.09-11-2022

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

### ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125 సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.14.49 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై భూమి ప్రజాహిత కార్యాలకు అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము** అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున, ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.14.49 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయింపు నిమిత్తము స్థలసేకరణ నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకట చేసియున్నారు.

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం : గంగవరం (ఏజెన్సీ) | గ్రామము : కామవరపుపాడు

| వ. నెం | సర్వే నెం | భూమి వివరణ | మొత్తం విస్తీర్ణం ఎ. సెం. | భూసేకరణలో పడిన భూమి విస్తీర్ణం ఎ. సెం. | పేరు & ఆసక్తి ఉన్న వ్యక్తి యొక్క చిరునామా | హద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు, నిర్మాణాలు మొదలైనవి వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 5-1ఎ | స.పుంజ | 5.10 | 5.10 | పిట్ల సన్యాసిరావు (తండ్రి) లచ్చన్న (Ac.1.70)<br>పిట్ల సూర్యారావు (తండ్రి)లచ్చన్న (Ac.1.70)<br>పిట్ల గంగరాజు (తండ్రి) లచ్చన్న (Ac.1.70) | దోసల పల్లి | స.నెం. 5-1బి | స.నెం. 5-2 | స.నెం. 1 | ఖాళీ |
| 2 | 5-1బి | స.పుంజ | 2.69 | 2.69 | పిట్ల సన్యాసిరావు (తండ్రి) లచ్చన్న (Ac.0.89)<br>పిట్ల సూర్యారావు (తండ్రి)లచ్చన్న (Ac.0.90)<br>పిట్ల గంగరాజు (తండ్రి) లచ్చన్న (Ac.0.90) | స.నెం. 5-1ఎ | స.నెం. 4 | స.నెం. 5-2, 15 | స.నెం. 2 | ఖాళీ |
| 3 | 6 | స.పుంజ | 7.31 | 6.70 | కురుడు సుబ్బారావు (తండ్రి) నాగరాజు | దోసల పల్లి | స.నెం. 15 | స.నెం. 7 | స.నెం. 5 | పనస-2<br>మామిడి-4<br>జీడిమామిడి-11<br>వేప-4 |
| మొత్తము | | | | 14.49 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# అఫ్తాబ్ నన్ను నరికి చంపేస్తాడు

## 2020లోనే పోలీసులకు ఫిర్యాదు చేసిన శ్రద్ధా

**న్యూఢిల్లీ, నవంబరు23:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న శ్రద్ధావాకర్ హత్యకేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. నిందితుడు ఆమెను ముక్కలుగా కోసి ఢిల్లీలోని అటవీ ప్రాంతంలో విసిరినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. తనకు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందని ఆమె ముందుగానే భయపడినట్లు తెలుస్తున్నది. రెండేళ్ల క్రితం మహారాష్ట్రలోని వసాయ్‌లో ఆమె చేసిన ఫిర్యాదు బట్టి ఈ విషయం వెల్లడవుతోంది. ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం శ్రద్ధా, అఫ్తాబ్ సహజీవనం చేస్తోన్న సమయంలో రెండేళ్ల క్రితం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. అఫ్తాబ్ ఆమె మీద చేయిచేసుకున్నాడు. ఊపిరాడకుండా చేసి, చంపాలని చూశాడని ఆ ఫిర్యాదులో పేర్కొంది. నన్ను చంపి, ముక్కలు చేసి, విసిరేస్తానని బెదిరించాడు. నన్ను కొట్టి ఆరునెలలు అయింది. కానీ చంపేస్తానని బెదిరించడంతో ఫిర్యాదు చేసే ధైర్యం చేయలేకపోయాను అని దానిలో ఆమె పేర్కొంది. ఇదివరకు ఆమె మొహంపై గాయాలతో ఉన్న ఫొటో ఒకటి బయటకు వచ్చింది. అదే యేడాది తన స్నేహితుడికి ఆమె దానిని షేర్ చేసింది. తీవ్ర వెన్ను గాయాలు కావడంతో అప్పుడు ఆమె ఆసుపత్రిలో కూడా చేరిందని ఆ స్నేహితుడు వెల్లడించాడు. అయితే ఈ రెండు ఘటనలు ఒకటేనా లేదా తెలియాల్సి ఉంది. ఆ ఫిర్యాదులో ఆమె అఫ్తాబ్ కుటుంబం గురించి ప్రస్తావించింది. ఈ ప్రవర్తన గురించి అతడి తల్లిదండ్రులకు తెలుసు. వారికి మేం కలిసి ఉంటున్నామని కూడా తెలుసు. వారు అప్పుడప్పుడు మా దగ్గరకు వచ్చేవారు. మా పెళ్లికి ఆశీస్సులు కూడా ఉన్నాయి అని చెప్పిన ఆమె అతడితో కలిసి ఉండటానికి ఇష్టం లేదని ఫిర్యాదులో పేర్కొంది. అయినప్పటికీ శ్రద్ధా అతనితోనే ఎందుకు కలిసుందనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సుప్రీంలో మరో నాలుగు కొత్త బెంచ్‌లు: సిజెఐ

**న్యూఢిల్లీ, నవంబరు 23:** సుప్రీంకోర్టులో కొన్ని రకాల కేసులను మాత్రమే చూడడానికి సరికొత్త బెంచ్‌లను వచ్చే వారం నుంచి ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయాన్ని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్ వెల్లడించారు. నాలుగు రకాల అంశాలకు సంబంధించి విచారణలు నిర్వహించేందుకు వచ్చే వారం నుంచి ఈ సరికొత్త బెంచ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. "సుప్రీంకోర్టులో నాలుగు ప్రత్యేక బెంచ్‌లు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి క్రిమినల్ అంశాలు, ప్రత్యక్ష-పరోక్ష పన్నులు, భూ సేకరణ, వాహన ప్రమాదాల క్లెయిమ్‌లు వంటి అంశాలను విచారించనున్నాయి" అని తెలిపారు. ఓ కేసుకు సంబంధించి అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఓ న్యాయవాది చేసిన అభ్యర్థనకు సిజెఐ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.



వచ్చే వారం ఏర్పడే స్పెషల్ బెంచ్ ఎదుటకు ఆ కేసును తీసుకెళ్లాలని సూచించారు. తనకు తెలిసినంత వరకు జస్టిస్ సూర్యకాంత్ బెంచ్ భూసేకరణకు సంబంధించిన కేసులను విచారిస్తుందని వెల్లడించారు. ఇక ప్రత్యక్ష-పరోక్ష పన్నులకు సంబంధించిన కేసులను బుధ, శుక్రవారాల్లో స్పెషల్ బెంచ్ విచారించనుంది. ఈ కొత్త బెంచ్‌ల ఏర్పాటుతో పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని న్యాయశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

Ref.B1/270/2022, dt.15-11-2022

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

### ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125 సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.48.00 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం,ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున, ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.48.00సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం:దేవీపట్నం | గ్రామం: రాజుపేటలోద్ది

| క్రమ సంఖ్య | సర్వే నెం./ స.డి.నెం | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ.సెంట్లు | భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 1 | పుంజ | 5.20 | 5.20 | సారపు వెంకటేశ్వరులు దొర (Ac.1.74)<br>సారపు చిన వెంకటేశ్వరులు దొర(Ac.1.73)<br>సారపు అబ్బాయి దొర(Ac.1.73) | దోసల పల్లి | స.నెం. 7 | స.నెం. 2 | దోసల పల్లి | -- |
| 2 | 32 | పుంజ | 10.01 | 10.01 | ఏడిద సత్యనారాయణ(Ac.4.00) | స.నెం. 33, 34 | కొత్త పల్లి | స. నెం.35 | స.నెం. 30, 31 | -- |
| | | | | | సర్వ సిద్ధి నాగరాజు (Ac.1.00) | | | | | టేకు -10<br>జీడిమామిడి-15<br>సపోటా-3 |
| | | | | | పల్లి బోయిన పైడితల్లి(Ac.1.00) | | | | | -- |
| | | | | | పల్లిబోయిన కుమారి (Ac.1.01) | | | | | -- |
| | | | | | అప్పికొండ సత్యవతి(Ac.1.00) | | | | | టేకు-5<br>వేప-5 |
| | | | | | కిల్లాడి లోవమ్మ (Ac.1.00) | | | | | -- |
| | | | | | పడాన అప్పలకొండ(Ac.1.00) | | | | | -- |
| 3 | 34-2 | పుంజ | 3.08 | 3.08 | బొంగు అప్పారావు (తండ్రి) అప్పలస్వామి (Ac.0.69)<br>బొంగు సూరిబాబు (తండ్రి) అప్పలస్వామి (Ac.0.68)<br>బొంగు రమణమ్మలు (భర్త) నాగేశ్వర రావు(Ac.1.03)<br>బొంగు వెంకటేశ్వరులు (తండ్రి) నరసింహ మూర్తి (Ac.0.68) | స.నెం. 34-1 | స. నెం.34-3 | స.నెం. 35 | స.నెం. 33 | -- |
| 4 | 40-1 | పుంజ | 2.99 | 1.49 | దిండి ఈశ్వరి (భర్త) ప్రకాశం | స.నెం. 42 | స.నెం. 40/3, 40/2 | స.నెం. 40/2 | స.నెం. 39 | వరి<br>వేప-3<br>రాడి-5 |
| | | | | 1.50 | బాలసా నాగేశ్వరరావు (తండ్రి) వెంకటరామయ్య | | | | | వరి<br>వేప-2<br>రాడి-5 |
| 5 | 42-1A | పుంజ | 1.54 | 0.77 | గౌతు ప్రకాశరావు (తండ్రి) సుబ్బారావు | స.నెం. 48 | స.నెం. 42/1B | స.నెం. 41 | స.నెం. 43, 39 | వరి |
| | | | | 0.77 | గౌతు గంగరాజు (తండ్రి) సుబ్బారావు | | | | | వరి |
| 6 | 42-2 | పుంజ | 4.48 | 4.48 | దిండి రామారావు (తండ్రి) నరసన్న | స.నెం. 42/1 B | స.నెం. 40 | స.నెం. 41 | స.నెం. 39, 40 | వరి<br>వేప-6<br>రాడి-25 |
| 7 | 43-3A | పుంజ | 2.50 | 2.50 | గౌతు ప్రకాశరావు (తండ్రి) సుబ్బారావు(Ac.1.25)<br>గౌతు గంగరాజు (తండ్రి) సుబ్బారావు (Ac.1.25) | స.నెం. 43-1, 46 | స.నెం. 39 | స.నెం. 43/3 B | స.నెం. 43/1, 2 | వరి |
| 8 | 48-1B | పుంజ | 2.18 | 0.28 | గౌతు ప్రకాశరావు (తండ్రి) సుబ్బారావు | స.నెం. 52 | స.నెం. 48/2B | స.నెం. 49 | స.నెం. 46, 48/1 A | వరి |
| | | | | 1.35 | గౌతు చక్రరావు (తండ్రి) ప్రకాశరావు | | | | | |
| | | | | 0.55 | వనం ప్రభావతి (భర్త) త్రిమూర్తులు | | | | | |
| 9 | 48-2B | పుంజ | 6.00 | 2.215 | గౌతు ప్రకాశరావు (తండ్రి) సుబ్బారావు | స.నెం. 48/1 B | స.నెం. 42, 84 | స.నెం. 49 | స.నెం. 43, 48/2 A | రాడి-20<br>వరి<br>వేప-3 |
| | | | | 2.245 | గౌతు చక్రరావు (తండ్రి) ప్రకాశరావు | | | | | రాడి-20<br>వరి<br>వేప-3 |
| | | | | 0.58 | వనం ప్రభావతి (భర్త) త్రిమూర్తులు | | | | | వేప-4<br>వరి |
| | | | | 0.96 | మాధవరపు టుల్లమ్మ (భర్త) వెంకటరావు | | | | | వరి |
| 10 | 49-1 | పుంజ | 3.46 | 3.46 | తుల్లి చంద్రరావు (తండ్రి) అప్పల స్వామి | స.నెం. 50, 52 | స.నెం. 84 | స.నెం. 50, 49/2 | స.నెం. 48 | వరి |
| 11 | 50-1A | పుంజ | 1.67 | 1.67 | మాదారపు నరసయ్య (తండ్రి) బంగారయ్య | స.నెం. 51 | స.నెం.49 | స.నెం. 50/1 B | స.నెం. 49 | జీడిమామిడి-70<br>వరి |
| | 50-1C | పుంజ | 0.01 | 0.01 | | స.నెం. 51/1 | స.నెం. 49 | స.నెం. 50/2 | స.నెం. 50/1 B | -- |
| 12 | 50-2 | పుంజ | 1.31 | 1.31 | మాదారపు నరసయ్య (తండ్రి) బంగారయ్య | స.నెం. 51 | స.నెం.49 | స.నెం. 82 | స.నెం. 50/1 C | వరి |
| 13 | 51-2B | పుంజ | 1.71 | 1.71 | వంగపండు రమాదేవి (భర్త) అప్పారావు | స.నెం. 82 | స.నెం. 51/3C | స.నెం. 82 | స.నెం. 51/1A | వరి |
| 14 | 51-3A | పుంజ | 0.62 | 0.62 | మాదారపు నరసయ్య (తండ్రి) బంగారయ్య | స.నెం. 51/1B | స.నెం. 50 | స.నెం. 51/1A | స.నెం. 51/1B | వరి |
| | 51-3C | పుంజ | 1.24 | 1.24 | | స.నెం. 51/2 B | స.నెం. 50 | స.నెం. 50/2, 82 | స.నెం. 51/1A | -- |
| మొత్తం | | | | 48.00 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



## నేడు పోలిస్వర్గం.. నోము-ప్రాశస్త్యం కథ

మాడుగుల నవంబర్ 23 ప్రభాతవార్త

స్త్రీలు కార్తీక మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోము పోలి స్వర్గం నోము. ప్రాచీనకాలం నుంచి కార్తీక మాసంలో స్త్రీలు అందరిని ప్రభావితం చేసే నోములలో పోలి స్వర్గం నోము ఒకటి. ఆశ్వయుజ అమావాస్య మొదలుకొని కార్తీక అమావాస్య వరకూ ప్రాతః కాలమేలేచి నదీ స్నానం చేసి దీపములను వెలిగించలేనివారు ఈ పోలి స్వర్గం నాడు తెల్లవారుఝామునే లేచి నదిలో స్నానమాచరించి అరటిదొప్పలో దీపములు వెలిగించి వదిలిపెట్టిన యెడల కార్తీకమాసం అంతా తెల్లవారు ఝామున నదీస్నానమాచరించిన ఫలితం, దీపాలు వెలిగించిన ఫలితం కలుగును. పోలిదీపాలను అమావాస్య రోజున కాకుండా, మర్నాడు వచ్చే పాడ్యమి (పోలి పాడ్యమి) రోజున వెలిగించుకోవాలి. స్త్రీలందరూ ఈ రోజున కలసికట్టుగా నదీస్నానం చేసి, నది ఒడ్డునే దీపములను వెలిగించి, నోమును ఆచరించి, బ్రాహ్మణోత్తము నలకు స్వయం పాకములు, దీపదానములు ఇచ్చి ఆశీర్వాదములు పొందుతారు. కార్తీకమాసం దీపాలను వెలిగిస్తే బొందితో స్వర్గానికి చేరుకుంటామా లేదా అన్నది తరువాత మాట. ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంతర్యం. పోలమ్మ భక్తికి మెచ్చిన పరమశివుడు ఆమెను పుష్పక విమానంపై స్వర్గమునకు తీసుకువెళ్ళే వృత్తాంతమే పోలిస్వర్గం నోము కథ.

### పోలి స్వర్గం నోము కథ

ఓ మారుమూల గ్రామానికి చెందిన రజక స్త్రీకి ఐదుగురు కోడళ్లు ఉండేవాళ్లు. ఆ అయిదుగు కోడళ్లలో చివరిది, చిన్నది అయిన కోడలే పోలమ్మ. చిన్నప్పటి నుంచి కూడా పోలమ్మకు దైవభక్తి ఎక్కువ. పూలు కోయడం, పూజలు చేయడంతోనే ఆమెకి కాలం గడిచిపోయేది. పెళ్లి జరిగేంత వరకూ దైవంతో ఆమె ఏర్పరచుకున్న అనుబంధానికి ఎలాంటి ఆటంకం కలగలేదు. కానీ పెళ్లి అయిన తరువాత ఆమె ఆనందానికి గండి పడింది. పూవులు కోయడానికి, పూజలు చేయడానికి అసలు గుడికి వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయింది. అందుకు కారణం ఆమె అత్త. సాధారణంగా ఇంటి కోడలకి దైవభక్తి ఎక్కువగా వుంటే ఎవరైనా మెచ్చుకుంటారు. కానీ పోలి విషయంలో అది తారుమారైంది. పోలి అత్తకు తాను మహా భక్తురాలిననే గర్వం ఎక్కువ. కొంత మంది అమ్మలక్కలు కూడా ఆమె వెనకచేరి భజన చేయడం వలన ఆమెలో మరింత అహం కారం పెరిగింది. పోలి కారణంగా తన పేరు కాస్తా పోతుందని భావించి ఆమెను మాత్రం ఇంటి పట్టున వుంచి, మిగతా కోడళ్ళను తీసుకుని గుడికి వెళ్లి వచ్చేది. ఈ నేపథ్యంలో ఒక కార్తీక అమావాస్య రోజున పోలికి ఇంటి పనులు పురమాయించి, ఆమెకి పూజా సామాగ్రి అందుబాటులో లేకుండా చేసి మిగతా కోడళ్లతో అత్త నదీ స్నానానికి వెళ్లింది. పోలి ఏ మాత్రం బాధపడకుండా, బావి దగ్గరే స్నానం చేసి, పత్తి చెట్టు నుంచి పత్తి తీసి వత్తిని చేసింది. చల్ల కవ్వానికి వున్న వెన్నను తీసి దానితో దీపాన్ని వెలిగించి దైవానికి నమస్కరించింది. పోలి భక్తికి మెచ్చిన దైవం ఆమె కోసం పుష్పక విమానం పంపింది. ఊరు జనం చూస్తుండగానే పోలి ఆ విమానం ఎక్కింది. విమానం కొంచెం పైకి లేవగానే అక్కడికి వచ్చిన అత్త, తాను కాకుండా తన కోడలు స్వర్గానికి వెళ్లడానికి వీల్లేదంటూ పోలిని కిందకి లాగడానికి ఆమె కాళ్లు పట్టుకుంది. ఆ వెంటనే మిగతా కోడళ్లు ఒకరి తరువాత ఒకరుగా ఒకరి కాళ్లు ఒకరు పట్టుకుని విమానం నుంచి కిందకి వేలాడసాగారు. అది చూసిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ విమానం నుంచి కిందకి పడదోశారు. పోలి మాత్రం బొందితో స్వర్గానికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఆశ్వయుజ అమావాస్య మొదలు కార్తీక అమావాస్య వరకూ ప్రతి నిత్యం బ్రహ్మీ ముహూర్తంలో నిద్రలేచి నదీ స్నానం చేసి దీపం వెలిగించి పోలి కథ చెప్పుకుని అక్షితలు తలపై వేసుకోవడం ఆనవాయతీగా వస్తోంది.

## జోలపుట్టులో అంబరాన్ని తాకిన అంబలం పూజ




ముంచంగిపుట్టు నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం జోలపుట్టు గ్రామంలో ఆ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జగన్నాథ్ పండా శ్రీనివాస పండలు ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల ధరిస్తూ ఉంటారు. అయితే 18వ పడి పూర్తిచేసుకుని 19వ పడిలో అడుగు పెడుతున్న సందర్భంగా వారు ఈ ప్రత్యేక అయ్యప్ప స్వామి అంబులం పూజను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆంధ్ర ఒడిస్సా ప్రాంతాలకు చెందిన అన్ని పీఠాలకు చెందిన అయ్యప్ప స్వాములను భక్తులను ప్రత్యేక ఆహ్వానాలు పంపి పూజకు ఆహ్వానించారు. ఈ పూజా కార్యక్రమాన్ని చూసేందుకు సుమారుగా 1500 నుండి 2000 మందికి పైగా అయ్యప్ప భక్తులు భవానీ భక్తులు తరలివచ్చారు. అంతేకాకుండా ఈ ప్రత్యేక అయ్యప్ప సెట్టును చూసేందుకు పూజను తిలకించేందుకు ఇతర భక్తులు సైతం సుమారుగా 3000 మందికి పైగా ఈ పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇంత పెద్ద వ్యయంతో విశాఖ ఏజెన్సీ 11 మండలాల్లో ఎక్కడా కనీవినీ ఎరుగని విధంగా ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విఘ్నేశ్వర పూజ అనంతరం జగన్నాథ్ తండ్రి శ్రీ పండా దంపతులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి అనంతరం అయ్యప్ప పూజను నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి ఒడిస్సా పొట్టంగి ఎమ్మెల్యే ప్రీతం పాడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించి ఆధ్యాత్మికతను పెంపొందించడం మంచి ఆలోచన అని ఆయన అన్నారు. అదేవిధంగా జోల పుట్టులో నిర్మించ తలపెట్టనున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి తనవంతుగా ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ అంబలం పూజను తిలకించి పూజలో పాల్గొనేందుకు ఒడిస్సా ప్రాంతానికి చెందిన కోరాపుట్టు సిమిలి గూడ జైపురుకు మల్కనగిరి వనక డిల్లీ బోయిపరి గూడతో పాటు ఆంధ్ర నుండి ముంచంగిపుట్టు పెదబయలు పాడేరు అరకు హుకుంపేట తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భవానీ, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పూజను తిలకించారు. పూజ అనంతరం కోనసీమ జిల్లా అంబాజీ గ్రామానికి చెందిన సంగీత స్వరనిధి నేషనల్ అవార్డు గ్రహీత రాజేష్ గురుస్వామి తన ప్రత్యేక గానామృతంతో అయ్యప్ప మరియు విజయవాడ కనకదుర్గమ్మ తదితర పాటలతో భక్తులను అలరించారు. ఆ సమయంలో భక్తులు భక్తిపారవశ్యంతో మునిగితేలారు. కొంతమంది భక్తులకు అమ్మవారు అయ్యప్ప పూనకాలు రావడంతో పూజా ప్రాంగణమంతా ఆధ్యాత్మికతతో దద్దరిల్లి పోయింది. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారికి అల్పాహారాన్ని సైతం ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమం నిర్వహించేందుకు ఎస్.కోటకు చెందిన గురుస్వామి మణికంఠను సంపంగి సూరిబాబు గురుస్వాముల ఆధ్వర్యంలో అంబలం పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద పూర్ ఎక్సైజ్ సందీప్ కుమార్ మహాపాత్రో మార్క్ అండ్ బిజినెస్ బొంబురుదారు, జ్వాలా పొట్ట అయ్యప్ప సేవా పీఠం నుంచి పాడును గుప్తేశ్వరరావు సిహెచ్ రాంబాబు గంటి గౌరీ శంకర్రావు కోటగిరి ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ భారీ అంబలం పూజను తిలకించేందుకు భారీగా భక్త జన సందోహం తరలిరావడంతో జోలపుట్టు ప్రాంతం అంతా కిక్కిరిసిపోయింది.

## కోటి దీపోత్సవం బందోబస్తును పర్యవేక్షించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పద్మనాభం గ్రామంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి కోటి దీపోత్సవం పోలీసు బందోబస్తు మధ్య సజావుగా నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ దీపోత్సవం జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహిస్తున్న తీరును స్వయంగా పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు అందించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం

### బాదుడే బాదుడు కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు



ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం మారుమూల లక్ష్మీపురం పంచాయితీలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సుత్తిగూడ గ్రామంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ శాస్త్రిబాబు మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బాదు డే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ సుత్తిగూడ గ్రామంలో సీసీ రోడ్డు,మంచినీరు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అదే విధంగా ప్రజలకు రేషన్ కార్డులు చాలా మందికి కల్పించలేని పరిస్థితి ఉందని, పట్టాలు రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు అందరికి కల్పించాలని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో సంక్షేమ పథకాలు అందరికీ అమలు జరిగేదని నేడు ఎవరికి సంక్షేమ పథకాలు అమలు చేయలేని స్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెంచిన నిత్యావసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని వైసిపి ప్రభుత్వాన్ని పాంగి శాస్త్రిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు టిడిపి సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో, రామదాసు, భగలేవ్, రఘుపతి పడాల్,సుబ్రహ్మణ్యం గురుమూర్తి, కిల్లో రోష్ని, దశరధ రామకృష్ణ, రెల్లి గురుమూర్తి, కృష్ణ తదితరులు మహిళలు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై తస్మాత్ జాగ్రత్త

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ నేరగాళ్ళు ప్రతినిత్యం కొత్త తరహా మోసానికి పాల్పడుతున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం లాంటి మహానగరంలో ఆర్మీ, నేవీ వంటి పలు కేంద్ర సంస్థలు ఉండడం వలన సైబర్ నేరస్తులు ఆర్మీ ఉద్యోగులుగాను పరిచయం చేసుకుంటూ నేరాలకు పాల్పడుతున్నారు. మ్యాజిక్ బ్రిక్స్, హౌసింగ్ డాట్ కమ్, 99 యాక్సిస్, ఓఎల్ఎక్స్ వంటి అప్లికేషన్స్ వాడుతున్న వారిని బురిడి కొట్టించి సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని విశాఖ పోలీసులు సూచిస్తున్నారు.

### సైబర్లో నేరగాళ్లు మోసాలు చేసే విధానం..

ఇల్లు అద్దెకు కావాలని మ్యాజిక్ బ్రిక్స్, హౌసింగ్ డాట్ కమ్, 99 యాక్సిస్, ఓఎల్ఎక్స్ యాప్స్‌లలో వారి యొక్క వివరాలు ఉంచుతారో వారిని నమ్మించి తాము ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నామని, తమకు వైజాగ్ ట్రాన్స్ ఫర్ అయ్యిందని, మీరు పెట్టిన రెంట్ హౌస్, సోల్డ్ ఫ్లాట్ మా కుటుంబ సభ్యులకు కూడా నచ్చిందని రెండు రోజుల్లో అద్దెకు వస్తామని అడ్వాన్సు కూడా చెల్లిస్తామని బాధితునికి నమ్మకం కలిపిస్తారు. ఫేక్ ఆర్మీ యూనిఫాం ఫోటో ఐడి కార్డ్, ఆధార్ కార్డ్ పంపించి బాధితులు నమ్మేట్టుగా చేస్తారు. వారు ఈ క్రింది విధంగా మోసం చేస్తారు. ముందుగా బాధితులతో రెంటల్ అగ్రిమెంట్‌కి వస్తారు. తరువాత తమ ఆర్మీ ప్రాసీజర్ వేరేవిధంగా వుంటుందని నమ్మించి, తమ ఆర్మీ అకౌంటుకి ముందుగా హౌస్ గల యాజమానే తమకు ఒక రూపాయి జిపే, ఫోన్‌పే, పేటిఎమ్ వాటి ద్వారా పంపించవచ్చని నమ్మిస్తారు. బాధితుడు రూపాయి పంపిన వెంటనే అతనికి తిరిగి రూపాయి కి ఇంకో రూపాయి కలిపి మొత్తంగా రూ.2లు తిరిగి బాధితుడునికి అకౌంటుకి వస్తాయి. ఇదే విధంగా ఎక్కువ డబ్బులు వేసినా వస్తాయని బాధితుడు నమ్ముతాడు. ఉదా..ఒక మూడు నెలల అడ్వాన్స్ నిమిత్తం రూ.30,000లు ట్రాన్స్‌ఫర్ చేయమని బాధితుడుని అడుగగా బాధితుడు కూడా డబల్ అమౌంట్ రూ.60,000లు వస్తుందనే ఉద్దేశ్యంతో ఇండియన్ ఆర్మీ పైన వున్న నమ్మకంతో అతను చెపిన విధంగానే రూ.30,000లు ట్రాన్స్‌ఫర్ చేస్తాడు. కాని డబల్ అమౌంట్ రూ.60,000లు రాకపోవడంతో వెంటనే బాధితుడు అతనీని అడుగగా మీరు రూపాయి పంపించారు కదా కాబట్టి మిగిలిన మొత్తం రూ.29,999 పంపించామని మొత్తం రీఫండ్ వచ్చేస్తుందని చెప్పి, మోసపూరితంగా అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాడు. మరల అమౌంట్ రిసీవ్ కాలేదు అంటూ తిరిగి పంపించాలని, ఈ విధంగా బాధితుడు తాను మోసపోయినట్టు తనకు తానుగా తెలుసుకునే వరకు అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాడు.

### క్యూఆర్ కోడ్ మోసాలు..

బాధితునికి క్యూఆర్ కోడ్ పంపించడం జరుగుతుంది. అందులో ఉదా.. రూ30,000లు డిస్ప్లే అవుతుంది. దానిని స్కాన్ చేస్తే అమౌంట్ క్రెడిట్ అవుతుందని బాధితుడుని నమ్మిస్తారు. కానీ అందులో వున్న క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసిన వెంటనే మన యుపిఐ పిన్ అడుగుతుంది. డబులు క్రెడిట్ అవుతాయనే ఉద్దేశ్యంతో పిన్ ఎంటర్ చేసిన వెంటనే బాధితుడుని అకౌంటు నుండి డబులు డెబిట్ అవుతాయి. మరలా మీకు పాత అమౌంట్ తో కలిపి మొత్తం డబ్బులు వస్తాయని క్యూఆర్ కోడ్ పంపించడం జరుగుతుంది. బాధితుడు తాను మోసపోయినట్టు తనకు తానుగా తెలుసుకునే వరకు అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాడు. అదేవిధంగా బాధిత వ్యక్తుల మొబైల్‌లో ఉన్న ఆన్లైన్ యాప్‌లలో ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆప్షన్‌ను వారిచేతనే ఓపెన్ చేయించి మోసం చేయు క్రమంలో నేరస్తుని యొక్క బ్యాంక్ ఖాతా వివరాలు అందులో నమోదు చేయించి మనీ రిసీవ్డ్‌లో బాధితుని వివరాలు టైప్ చేయించడం వలన బాధితుడు తనకు రిసీవ్ అవు తుందని భావించి ఓటిపిని ఎంటర్ చేయించి మోసపూరితంగా డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు.

### విశాఖలో ఇదే తరహాలో మోసం..

విశాఖపట్నంలో నివసించే చాలా మంది వ్యాపార వేత్తలు తమ యొక్క వ్యాపార వివరాలను ఆన్లైన్ గూగుల్ ఉండడం వల్ల, నగరానికి చెందిన ఒక వ్యాపారవేత్తకు తాను ఆర్మీ అధికారిగా పరిచయం చేసుకుని, తను ఐఎన్ఎస్ కళ్యాణి నుంచి మాట్లాడుతున్నానని చెప్తూ వారి హాస్పటల్లో 100 ఫ్యాన్లు అవసరం ఉన్నాయని చెప్తూ క్వటేషన్ కావాలని ఒక ఆర్మీ ఐడి కార్డ్ పంపి మోసలకి పాల్పడుతున్నారు. ఇదే విధంగా సర్జికల్ వస్తువులపై ఒక వ్యాపారవేత్తకు ఫోన్ చేసి మోసం చేయడం జరిగింది. ఇదేవిధంగా ఓఎల్ఎక్స్ వంటి వాటిలో పోస్ట్ చేసినటువంటి వివిధ రకాల వస్తువులు, వాహనాలు, సరుకులు, ఇతర పోస్ట్ చేసే వ్యక్తులకు కాల్ చేసి తదుపరి వారిని ఆర్మీ వ్యక్తులమని నమ్మించి పై విధంగా మోసం చేస్తునట్టు సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు.

### విశాఖలో 40కి పైగా కేసులు నమోదు..

విశాఖపట్నంలో మ్యాజిక్ బ్రిక్స్, హౌసింగ్ డాట్ కమ్, 99 యాక్సిస్, ఓఎల్ఎక్స్‌ల పేరిట మోసాలు సుమారు 40 పైగా కేసులు సైబర్ క్రైమ్ పీఎస్‌లో నమోదు అయ్యాయి. ఇన్వెస్టిగేషన్లో భాగంగా వీటికి సంబంధించిన అకౌంట్లు అన్నీ కూడా రాజస్థాన్ భరత్‌పూర్‌లో, అల్వార్ జైపూర్ పరిసర ప్రాంతాలకు సంబంధించి చెందినవిగా గుర్తించడం జరిగింది. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు మేరకు ఒక టీం రాజస్థాన్‌లోని భరత్ పూర్, పరిసర ప్రాంతాలకు ఇన్వెస్టిగేషన్ నిమిత్తం పంపించడం జరుగుతుందని సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు.

## 68 లక్షలతో నాడు నేడు పనులకు శంకుస్థాపన

### పనులు వేగవంతం చేయండి : దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త



ముంచింగిపుట్ మండలం దారెల గ్రామ పంచాయితీ రంగిలిసింగి, పెద్దపెట గ్రామాలకు స్కూల్ నాడు నేడు ద్వారా బిల్డింగ్స్ గ్రాంట్ అవ్వడంతో స్థానిక సర్పంచ్ పాండు రంగ స్వామి విద్యా కమిటీ సభ్యులతో శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి మాట్లాడుతూ పంచాయితీలో పెద్దపేటకు 34 లక్షలు, రంగిలిసింగికు 34 లక్షలు చికుచింతకు రూ.36 లక్షలు మంజూరు అయ్యిందని పనులు వేగవంతం చేసి సకాలంలో బిల్డింగ్ హ్యాండ్ ఓవర్ చెయ్యాలని గతంలో స్కూల్ బిల్డింగ్ లేక అనేక ఇబ్బందులు పడ్డమనీ విద్యార్థులకు చదువు రావాలంటే చదువుకొనే పరిసరాలు బాగుంటేనే క్రమశిక్షణ, విద్యా వస్తుందని నాడు నేడు ద్వారా బిల్డింగ్స్ కోసం అనేక పోరాట చేసిన సందర్భాలు ఉన్నాయని ఇప్పుడు ప్రజలు సహకారంతో బిల్డింగ్ పనులు వేగవతం చెయ్యాలని అన్నారు. హెచ్ఎంస్ అప్పలస్వామి, దీప్తి, ఇంజనీరింగ్ గిరీష్ దొర, వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి, విద్యాకమిటి చైర్మన్ శంకర్, కామేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యం

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యమిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పేరుతో కార్పొరేట్ వైద్యాన్ని ఎలా అందించేందుకు కృషి చేశారో నేడు ఆయన తనయుడు వైఎస్ ఆశయ సాధకులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన బాటలోనే పేద ప్రజలందరికీ ఇంటి వద్దకే వైద్యం అందించాలని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పెదగూడ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగనవాడీ కేంద్రాన్ని అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణతో కలిసి సుభద్ర బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇంటికి వైద్యుడు వచ్చి వైద్యం అందించడం అనేది ఎక్కడా లేదని కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ఏర్పాటు చేయడం అనేది నిజంగా ఓ చారిత్రాత్మకమైనటువంటి అంశమని, ఈ సందర్భంగా గిరిజనులు అందరు తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సుభద్ర తెలిపారు. గిరిజనులకు వైద్యం అందాలంటేనే వైజాగ్ లాంటి సుధీర ప్రాంతాలకు తరలి వెళ్లే పరిస్థితులు గతంలో ఉండేవని కానీ నేడు పాడేరులో మెడికల్ కాలేజ్, జిల్లా ఆసుపత్రి, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు మన కాళ్లవద్దకే ప్రభుత్వ వైద్యం తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి ఎంతలా కృషి చేస్తున్నారన్న విషయం సుస్పష్టమని చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించాలని ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారని నేడు జగన్మోహన్ రెడ్డి వైద్యాన్ని ఇంటి ముందుకు తీసుకువచ్చిన టువంటి ఘనకీర్తిని సాధించారని సుభద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఫలాలు ఇప్పుటికిప్పుడే కనిపించకపోయినా గిరిజన ప్రాంత పేద ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడు తుందని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం ప్రయోజనాలు మన ముందు కనిపిస్తాయని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ అనే కార్యక్రమం గిరిజనులకు ఉత్తమ వైద్యం అందించేందుకు ఖచ్చితంగా ఉపయోగపడుతుందని సుభద్ర చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీబి భాగ్యవతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, వెంగాడ రమేష్, స్థానిక సర్పంచ్ మండి బాబురావు, ఉప సర్పంచ్ హరి ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ తమర్బా గణపతి, కమల, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కూడా మచ్చలింగం, జగబంధు, సన్యాసిరావు, జెవివిఎన్ మూర్తి, తిరుపతి, జయదేవ్, పిత్ బాస్, రాజారావు, తిరుపతి, అప్పారావు, దామోదరం, సాధురం, రాంప్రసాద్, పులిరాజు, సురేష్, కోటి, సింహాద్రి, విక్రమ్, నాగేష్ అరకు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ కూడా దాసు, పెద్దగూడ పంచాయతీ నాయకులు చిట్టపులి గజపతి, నమయ్య, శంకరరావు, దామోదరం, సుందర్రావు, రవి, సురేష్, సంజీవరావు, మాధవరావు, బలరాం, గణపతి, జగన్, రాజులు ఎంపీడీవో కే కిరణ్ కుమార్, తహశీల్దార్ నరసమ్మ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మండల అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం వనబసింగి పంచాయితీ కేంద్రంలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారి పనులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర బుధవారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఆ గ్రామస్తులతో మాట్లాడుతూ అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో అవసరం మేరకు సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. తనకున్న పరిధిలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ప్రజలు నేరుగా తనకే సమస్యలను తెలియజేయవచ్చని వాటి పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని సుభద్ర హామీ ఇచ్చారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీటీసీ మల్లిఖార్జున్, వైఎస్ఆర్సిపి నాయకులు జెవివిఎన్ మూర్తి, జగబంధు, ప్రసాద్,రాంప్రసాద్, సింహాద్రి, సన్యాసి, తిరుపతి, పంచాయితీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే మెరుగైన వైద్యం

### పెదగూడలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం

ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త



ప్రజల చెంతకే మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించడం జరుగుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలు అన్నారు. మండలంలో గల పెదగూడ పంచాయితీ కేంద్రంలో ఎన్ఆర్‌హెచ్ఎం నిధులు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్రంను బుధ వారం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ, జెడ్పీచైర్‌పర్సన్ సుభద్రలు రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు. మందులు, ఆరోగ్య ఉప కేంద్రంపై ఆధారపడి ఉన్న గ్రామాల వివరాలను వైద్యాధికారి రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా నిత్యం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని గ్రామ స్థాయిలో పిహెచ్‌సీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో క్షణాల్లో ఆరోగ్య కేంద్రాలకు చేరుకోవచ్చన్నారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ మన్యంలో వైద్యం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు వల్ల గిరిజనులు వైద్య రంగంలో కూడా ఎదగాలన్నది ముఖ్యమంత్రి జగనన్న ఉద్దేశం అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం వల్ల గిరిజనుల గడప వద్దకే వైద్యం అందించడం ఆంధ్రలో తప్ప ఏ రాష్ట్రంలోను జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, పిఆర్ఏఈఈ మురళీకృష్ణ ఐసిడిఎస్ సీడీపీవో రాజేశ్వరి, సర్పంచ్‌లు బాబూరావు, రమేష్, ఎంపీటీసీలు గణపతి కమల వైసీపీ మండల నేతలు జగబంధు, జెవివిఎన్ మూర్తి, మత్స్యలింగం నమ మ్మయ్య, జయదేవ్, అప్పారావు, శంకరరావు, దాసు పులిరాజు, వెంకట్, దామోదరం, పీత్‌బాష్, హరిప్రసాద్, నారాయణలతోపాటు వైద్య సిబ ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టిబాబు కుటుంబానికి వైసీపీ నేతల పరామర్శ



ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ మినుముల పుట్టు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత వంతాల చిట్లిబాబు ఇటీవలే గుండెపోటుతో మరణించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆదేశాలతో బుధవారం మండల వైసీపీ నేతలు మినుములపుట్టు గ్రామానికి వెళ్లి చిట్టిబాబు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వైసీపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబానికి బియ్యం బస్తా, నూనె, పప్పులను అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైసీపీ మండల నేతలు గాసిరావు, జెవివిఎన్ మూర్తి, పిత్‌బాష్, దామోదరం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదగూడ పంచాయితీలో గడప గడప కార్యక్రమం



ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతల్లో అభివృద్ధి, సంక్షేమ పాలన చేసి చూపుతున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండ లంలో గల పెదగూడ పంచాయితీ గలగండ, సారధి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ 154 గడపలకు తిరిగారు. ప్రతీ గ్రామంలోనూ గిరిజనులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. బుధవారం ఉదయం నుంచి ప్రతీ గడపకూ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయో లేదా అని ఆయన ఆరా తీశారు. అవ్వ తాతలను, మహిళలను, రైతులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మఒడి రైతు భరోసా, వైఎస్సా ర్ ఆసరా, చేయూత, వాహనమిత్ర, విద్యాదీవెన తదితర పథకాల గురించి ప్రజల వద్ద ప్రస్తావించి ఇవన్నీ గ్రామాల్లో అర్హత కలిగిన వారందరికీ అందుతున్నాయో లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని అన్నారు. ప్రజల యోగక్షేమాలను వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ ఆపార్టీ నాయకులకే అందేవని వైపీపీ ప్రభుత్వం కుల, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గలగండ గ్రామంలో ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలను 21 మంది గిరిజన రైతులకు ఎమ్మెల్యే ఫాల్గుణ చేతుల మీదుగా పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, ఎంపీడీవో ఎన్.కిరణ్‌కుమార్, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, సర్పంచ్‌లు మండి బాబూరావు, వెంగడ రమేష్, ఎంపీటీసీలు గణపతి, కమల, వైసీపీ మండల నేతలు జగబంధు, మత్స్యలింగం, అప్పారావు, దాసు, పులిరాజు, వెంకట్, రాంప్రసాద్, అర్జున్, శంకర్ పిత్‌బాష, హరిప్రసాద్, గణపతి, గోపాలరావు, పలు శాఖల అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన విద్యార్థినికి అభినందనలు



ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త

విశాఖలోని గీతం యూనివర్సిటీలో 8 ఐటిడిఎలకు చెందిన ఆశ్రమ పాఠశా లల విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్ర ట్రైబల్ మీట్‌లో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక పాఠశాల-1 విద్యార్థిని సత్తా చాటింది. జాలిన్ త్రోలో ద్వితీయ స్థానంలో నిలువగా, డిస్కస్‌త్రో లో తృతీయ స్థానంలో నిలిచింది. బుధవారం విద్యార్థిని అనురాధ, పీడీ కె.నర్సింహమూర్తికి పాఠశాల హెచ్ఎం కె.లక్ష్మి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, కె.ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం లక్ష్మి కోరారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
గురువారం 24 నవంబర్ 2022


# డిప్యూటీ కలెక్టర్లుగా పలువురికి పదోన్నతి

## ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

తహల్దార్లగా విధులు నిర్వహిస్తున్న పలువురి అధికారులకు డిప్యూటీ కలెక్లర్లగా పదోన్నతి కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురి తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లగా పదోన్నతి లభించింది. విశాఖ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎంఎ మనోరంజని, టిసిహెచ్ పడాల్, వెంకట సత్య సాయి రామమోహన్‌రావు జిల్లెల్లా, వివిఎస్ లోకేశ్వరరావు మారోటు, బాబ్జి కుంచేయ్, ఎస్ రాణి అమ్మాజీ, కె.రమామణి, కె.కళావతి, కెజి వేణి, బిఎస్ ప్రకాశరావు, ఎస్‌వి అంబేద్కర్, పి.భాగ్యవతి, పివిఎల్ఎన్ గంగాధరరావులను డిప్యూటీ కలెక్లర్లగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు

# 2,43,903 ఓటర్లు నమోదు

## డ్రాఫ్ట్ ప్రకటించిన ముఖ్య ఎన్నికల అధికారి

ప్రభాతవార్త, విశాఖపట్నం

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి బుధవారం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఓటర్ లిస్టు డ్రాఫ్ట్‌ను విడుదల చేశారు. ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలో ఇప్పటి వరకూ రెండు లక్షల, 43వేల, 903 మంది పట్టభద్రులు నమోదు చేసుకున్నారని వీటిపై ఏమైనా అభ్యంతరాలుంటే డిసెంబరు 9లోగా ఫారమ్ 18, లేదా 7, 8 ఫారాల ద్వారా తెలియజేయాలని చీఫ్‌ఎలక్షన్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మూడేళ్ళ క్రితం ప్రారంభించిన డ్రామాను..

# రక్తి కట్టించలేకపోతున్నారు 'చంద్రయ్యా!'

**లేని కంపెనీలను తరిమేశారంటూ ప్రచారం**

**వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మొదలైన అబద్ధాల నాటకం**

**సోషల్ మీడియా వేదికగా ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడి**

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే రాజకీయ ప్రత్యర్థుల అబద్ధాల నాటకం మొదలైందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయ సాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. టీడీపీ రాని కంపెనీలను, లేని వ్యాపార సంస్థలను ఇక రాకుండా ఏపీ ప్రభుత్వం తరిమేసిందనే ప్రచారం మొదలెట్టిందని దుయ్యబట్టారు. వాస్తవానికి అఖిలాంధ్ర ప్రజానీకం అధికారం నుంచి శాశ్వతంగా తరిమేసింది చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీని అని చెప్పారు. ఈ చేదు నిజాన్ని దిగమింగులేక బాబూ అండ్ కంపెనీ, ఆయన పక్క వాయిద్య మీడియా కంపెనీలు జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక కంపెనీలు ఏపీ నుంచి పోతున్నాయనే అత్యంత నీచమైన ప్రచారం మొదలెట్టాయని మండిపడ్డారు. చంద్రబాబు చివరి హయాంలో 2014–19 మధ్య చేసుకున్న ఉత్తుత్తి వ్యాపార ఒప్పందాలు ఆయన పాలనలోనే వాస్తవ రూపం దాల్చలేదని తెలియజేశారు. కాని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిందనే ఏడుపుతో 'భారీ పెట్టుబడులతో రావాల్సి వున్న' కంపెనీలు కనుమరుతయ్యా యంటూ తెలుగుదేశం అనుకూల మీడియా దర్శకత్వంలో టీడీపీ అగ్రనేతలు, చోటామోటా నాయకులు వీధుల్లో అల్లరి మిగతా11లో

# సీఎం జగన్‌కు ఘన స్వాగతం







విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం ఆయన ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఉదయం 9.45 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతి, మాధవి, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వీఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, సీపీ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, జేసీ విశ్వనాథన్, డీసీపీ సుమిత్ గరుడ్, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి, ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం మిగతా11లో

శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

# నేటి నుంచి ప్రారంభం

**ఉదయం 10.15 గంటలకు తొలి పూజా కార్యక్రమం**

**పకడ్బందీగా ఏర్పాట్లు**



(ప్రభాతవార్త–విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర జిల్లాల కల్పవల్లిగా పేరొందిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. గురువారం నుంచి ప్రారంభంకానున్న మార్గశిర మాసోత్సవాలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. వచ్చే నెల 23వ తేదీ వరకూ జరగనున్న మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా తొలి గురువారం(నేడు)నకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 10.15 గంటలకు అమ్మవారి ఆలయంలో తొలిపూజా కార్యక్రమంతో మార్గమాసోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఈ తొలి పూజా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పాలకవర్గం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ట్రస్టుబోర్డు సభ్యులు, ఈఓ శిరీషా తదితరులు పాల్గొననున్నారు. బుధవారం అర్ధరాత్రి(తెల్లవారితే గురువారం) తొలి పూజా కార్యక్రమం జరగాల్సి వుంది. అయితే.. మార్గశిర మాస పాడ్యమి సూర్యోదయానన్తరం ప్రారంభమవుతున్న కారణంగా మహోత్సవముల సంకల్పం గురువారం ఉదయం 10.15 గంటలకు ప్రారంభం కానున్నట్లు అధికారులు వివరించారు. తొలి గురువారం కావడంతో... అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొనే అవకాశముంది. ఈ నేపధ్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. మంచినీరు తదితర వాటిని ఆలయ యంత్రాంగం ఏర్పాటు చేసింది. పోలీసు యంత్రాంగం ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టింది. మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే రెండు పర్యాయాలు జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో అన్ని శాఖాధికారులతో సమీక్ష కార్యక్రమాలు జరిగాయి. మంగళవారం జేసీతో పాటు పోలీసు ఉన్నతాధికారులు, దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు కూడా ఆలయంలో ఏర్పాట్లు చేసిన.. వివిధ ఏర్పాట్లను పరిశీలించారు.

# నేవీ డే వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రభాతవార్త, విశాఖపట్నం



డిసెంబర్ 4న నిర్వహించనున్న నేవీ డే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, నావికాదళ అధికారులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 4న నిర్వహించే నౌకాదళ దినోత్సవానికి ముఖ్యఅతిధులు వస్తున్నారని ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నేవీ డే జరిగే ఆర్కేబీచ్, పట్టణంలోని ఇతర ముఖ్య ప్రాంతాలల్లో సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్‌కు సూచించారు. డయాస్, సిటింగ్, పార్కింగ్, బారికేటింగ్, సౌండ్, ఎల్ ఈ డీ స్క్రీన్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యఅతిధులు వస్తున్ననేపధ్యంలో వారికి కాన్వాయ్, బందోబస్త్, ట్రాఫిక్ కంట్రోల్, పాసులు తదితర అంశాలపై పోలీసు కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా నేవీ డే రోజులన అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నందున ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జీవీఎంసీ ప్రజలకు మంచినీటి సదుపాయం, బయో టాయిలెట్స్ కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ దీపాలు అన్ని సక్రమంగా పనిచేయాలని, నేవీ డే రోజున విద్యుత్ సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం అంబులెన్స్, వైద్యాధికారులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. సమావేశంలో నేవీ ఆఫీసర్లు సాకిత్ ఖన్నా, వివిఎస్‌సి రావు, దివాకర్, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్, డిప్యూటీ పోలీసు కమిషనర్ సుమిత్ సునీల్ గరుడ్, డిఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఎన్నారైలతో సమావేశమైన మంత్రి అమర్నాథ్

## -వైసీపీకి అండగా ఉండాలని అభ్యర్థన

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

సింగపూర్ లో 12వ సౌత్ ఏసియా ఇన్వెస్ట్మెంట్ ఫోరం సదస్సుకి రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరయ్యారు. ఏపీఎన్ఆర్టిఎస్ కోఆర్డినేటర్ పిల్లి సంతోష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ మద్దతు దారులైన ఎన్ఆర్ఐ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎన్నారైలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కూడా అదే మద్దతును కొనసాగించాలని కోరారు. అంతకుముందు ఏపీఎన్ఆర్టిఎస్ కోఆర్డినేటర్ పిల్లి సంతోష్‌కుమార్‌రెడ్డి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వైఎస్సార్సీపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏపీలో వివిధ వర్గాలకు మేలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దార్శనికత గురించి కూడా ఆయన వివరించారు. వైఎస్సార్సీపీ సింగపూర్ ఎన్నారైలకు కృతజ్ఞతలతో విందు తర్వాత కార్యక్రమం ముగిసింది.



# ఇన్ఫోసిస్ కోసం చకచకా...

# విశాఖలో పూర్తి స్థాయి కార్యకలాపాలు

విశాఖపట్నం, నవంబర్ 23 ప్రభాతవార్త

దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ విశాఖలో పూర్తి స్థాయి కార్యకలాపాలు చేపట్టడానికి అవసరమైన చర్యలను జిల్లా యంత్రాంగం చకచకా తీసుకుంటోంది. ఇప్పటికే విశాఖ రుషికొండ ఐటి సెజ్‌లో అక్టోబర్ ఒకటిన ఇన్ఫోసిస్ శాటిలైట్ కార్యాలయాన్ని తెరిచింది. త్వరలోనే ఈ ఐటి సెజ్ నుంచి ఉద్యోగులు విధులు నిర్వహించడానికి ఇన్ఫోసిస్ సన్నద్ధమవుతోంది. రోడ్డుకు మరమ్మత్తులు, వీధి లైట్లు, మరో వైపు భీమిలీ వెళ్లే బీచ్ రోడ్డు నుంచి ఐటి సెజ్‌కు వెళ్లే రోడ్డు మరింత మెరుగు పరచడంతో పాటు మరమ్మతులు చేపట్టేందుకు జీవీఎంసీ అధికారులు సన్నద్ధమవుతున్నారు. అలాగే రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడకుండా ఈ రోడ్డుకు ఇరువైపులా పూర్తిస్థాయిలో వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నారు.

### భద్రతకు పెద్దపీట

ఐటీ సెజ్‌కు వెళ్లే దారిలో భద్రత (సెక్యూరిటీ)పై కూడా దృష్టి సారిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలను, ఆకతాయిలు, తాగుబోతులు, అల్లరిమూకల ఆగడాలను కట్టడి చేయడానికి పోలీసులు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం పోలీసులతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో ఇన్ఫోసిస్‌తోపాటు ఐటి సెజ్‌లో విధులు నిర్వహించడానికి వెళ్లి వచ్చే ఉద్యోగినులు ఎలాంటి భయాందోళనలకు ఆస్కారం లేకుండా చూస్తారు. త్వరలో విశాఖ క్యాంపస్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు పరిశ్రమల శాఖ నుంచి అన్ని ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.రామలింగేశ్వరరాజు చెప్పారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తున్నామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం



12లో





# కోట్లు విలువచేసే ఇరిగేషన్ స్థలం ఆక్రమణ!

## తహశీల్దార్‌కు ఇరిగేషన్‌శాఖ అధికారుల ఫిర్యాదు





పాయకరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త

ఆక్రమణదారులపై కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులే చూసీచూడనట్లుగా వ్యవహరించడంతోపాయకరావుపేటలో అక్రమణదారుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. కొంతమంది ఆక్రమణదారులు పంచాయితీ లేఅవుట్‌లలో కేటాయించిన స్థలాలను ఆక్రమించుకుని అమ్మేసుకోగా మరికొంతమంది దర్జాగా ఇళ్ళు కట్టుకుంటున్నారు. ఇలాంటి ఆక్రమణదారులవిషయంలో అధికారులు కఠినచర్యలు తీసుకో కపోగా కొంతమంది అధికారులు ఆక్రమణదా రులకుఅండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పాయకరావుపేటలో కొంతమందిఆక్రమణదారులు మిగతా11లో

## సైబర్ నేరాలపై తస్మాత్ జాగ్రత్త



6లో

**మ్యాజిక్ బ్రిక్స్ హోసింగ్ డాట్‌కమ్ 99**

**యాక్సిస్, ఓఎల్ఎక్స్‌ల పేరిట మోసాలు**

**విశాఖలో 40కి పైగా కేసులు నమోదు**

**రాజస్థాన్‌లోని భరత్‌పూర్, అల్వార్ జైపూర్**

**పరిసర ప్రాంతాలకు దర్యాప్తు బృందం**

# అభిరుచులలో రారాజు స్టాంపుల సేకరణ

**యువతను జ్ఞానం, ఆనందాన్ని అన్వేషించేలా ప్రేరేపించాలి**

**ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి**



11లో

వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా

# పంచకర్ల రమేష్‌బాబు!

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త



విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ఆ పార్టీ అధిష్టానం నియామకం చేసినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని 26 జిల్లాలకు దాదాపు ఏడాది క్రితం కొత్త అధ్యక్షులను నియామకయ్యారు. ఈ 26 జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మిగతా11లో

# కొత్తమెనూ పాటించండి:ఎంఈఓ డివిడి ప్రసాద్

నక్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త



నక్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుధ వారం మధ్యాహ్నం ఎండిఎం నిర్వాకులతో సమావేశం జరిగింది. ప్రభు త్వం ఆదేశించిన కొత్తమెనూ అందరూ సక్ర మంగా రోజూఅ మలుచేయాలని ఎంఈవో డివిడిప్రసాద్ ఎండిఎం నిర్వాహకులకు సూచిం చారు.ప్రతిరోజూ మెనూప్రకారం తయారుచేసిన ఆహారపదార్థాలలో సూచించిన దినుసులుతప్పకుండా వెయ్యాలని నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.ప్రతిరోజూ ఎటు వంటి ఆహారపదార్థాలు వండాలన్నదానితో పాటుగా వాటిని వండే విధానాన్ని వివరిం చారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని రుచికరమైన ఆహారాన్నివండి విద్యార్థులకు ఆప్యాయంగా వడ్డించాలని సూచించారు. సూచించిన విధంగా మెనూఅమలుచేయకపోతే రుచికరంగా ఉండకపోతే తగుచర్యలు ఉంటాయని ఎంఈఓ ఈసంధర్బంగాఎండిఎం నిర్వాహకులకు తెలియచేసారు.

# జిల్లా పరిషత్ అధికారి శ్రీరామమూర్తికి ఘనసత్కారం

నక్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త



జిల్లాపరిషత్ అధికారి శ్రీరామ మూర్తిని నక్కపల్లి జెడ్పీటీసి గోసలకాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసంనానాజీలు ఘనంగా సత్క రించారు. నక్కపల్లికి వచ్చిన సం ధర్భంగా ఆయనను కలిసి మర్యా దపూర్వకంగా సత్కరించారు. పలుఅభివృద్ధి విషయాలపై చర్చించారు. ఎండీఓ దెందుకూరిసీతారామరాజు, ఎంఈఓ డివిడిప్రసాద్‌లు ఉన్నారు.

# ఎమ్మెల్యే గొల్లబాబూరావును కలిసిన నర్సీపట్నం ఆర్‌డీఓ జయరాం

నక్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్‌డీఓ సిహెచ్ జయరాం పాయక రావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావును మర్యాదపూ ర్వకంగాకలిసారు. ఎస్‌రాయవరం మండలం కొర్రు ప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద ఆర్‌డీ కలిసారు. పలువిషయాలపై మాట్లాడారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నక్కపల్లి ఎస్‌రాయవరం పర్యటనలో భాగంగా ఆర్‌డీఓ కలిసారు. పలువిష యాలను ఎమ్మెల్యే ఆర్‌డీఓకి వివరించారు. గడపగడపకార్య క్రమంలభాగంగా ఇండ్లస్థలాలుపై మాట్లాడారు. భూసర్వేకార్యక్రమం సక్రమంగా జరుగు తున్న తీరుతెన్నులనుఅడిగితెలుసుకున్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా జయంతి వేడుకలు



నక్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడుగ్రామంలో సత్యసాయిబాబా భజనమండలి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాబా 97వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి బాబాసన్నిదిని దర్శించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అభిషేకాలను నిర్వహించారు. అనంతరం నిర్వహించిన భారీఅన్నసమారాధన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. చుట్టుప్రక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాలొ న్నారు. రాజకీయప్రముఖులు బాబాపీఠాన్ని దర్శించుకున్నారు.



# వైఎస్సార్ ఫ్యామిలీ కాన్సప్టు క్లినిక్ ప్రారంభం

పాయకరావుపేటరూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా పాయ కరావుపేట మండలం శ్రీరా మపురం ప్రాధమికా రోగ్య వైద్యకేంద్రం పరిధి పాల్తేరు-1సచివాలయంలో వైఎస్సా ఆర్ ఫ్యామిలీకాన్సప్టు క్లినిక్ ను ఆగ్రామ సర్పంచ్ గోసల కృష్ణ, ఎంపీటీసి ఇసరపు సత్యనారాయణ, పంచా యితీసెక్రటరీ షేక్ హుస్సేన్‌వీరంతా ప్రారంభించారు. వైద్యాధికారిణి వైతులసినవీన, 104మెడికల్ ఆఫీసర్ రత్నశేఖర్‌రోగులను పరీక్షించి అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మం దులు అందచేసారు.దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులు అందరూ ఫ్యామిలీకాన్సెప్ట డాక్టర్ క్లినిక్‌ను వినియోగించుకున్నారని మధుమేహము, పక్షవాతం, పిట్సు గుండెజబ్బులు, థైరాయిడ్, టిబిక్యాన్సర్ మొదలగు వ్యాదులతో ఎంతోకాలంగా మంచానపడి ఉన్న రోగులకు కూడా క్లినిక్‌లో భాగంగా వారిఇళ్ళకు వెళ్ళి పరీక్షించి వారికి వైద్యాధికారులు వైతులసినవీన, రత్నశేఖర్ ఇందుకు సంభందించినసూచనలు సలహాలు ఇచ్చారని మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్‌ప్రసాద్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి ఆర్‌జెబాలాజీసింగ్, హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, సచివాలయం సీహెచ్ఓ పిదేవి, సచివాలయం హెల్తుసెక్రటరీకల్పలత, 104 డీఈఓ డిశివలక్ష్మి, 104వాహన పైలెట్ ఎంబికెరాజు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేత

కశింకోట, నవంబరు 23,ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామం లో గల సాగర్ సిమెంటు వ్యవ స్థాపకుడు స్వర్గీయ సమ్మిడి వీరారెడ్డి జ్ఞాప కార్థం మండలంలోని 13 జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2021-22 విద్యా సంవత్సరంలో పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహ నగదు అందించారు.మండలంలోని కశిం కోట, వెదురుపర్తి, బయ్యవరం,నర్సింగ పల్లి,కన్నూరు పాలెం,ఏఎస్‌పేట,జమాదులపాలెం,తేగాడ కేజీబివి, మోడల్‌పాఠశాల,తాళ్ళపాలెం,తాళ్ళపాలెం గురుకుల పాఠశాల,కొత్తపల్లి హైస్కూల్‌లో 2021-22 విద్యా సంవత్సరంలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో మార్కులు సాదించిన విద్యా ర్థులకు 20వేలు, 15వేలు,పదివేలు రూపాయలు విద్యారుదలకు సాగర్ సిమెంటు యాజమాన్యం బుధ వారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దారు బి.సుధాకర్,మండల విద్యాశాఖాధికారి కె.చిట్టిబాబు పాల్గొని మాట్లాడుతూ సాగర్‌సిమెంటు యాజమాన్యం వారు పెద్ద మొత్తంలో విద్యార్థులకు విద్యను ప్రోత్సాహిస్తూ నగదును ందించడం చాలా ఆనందదా యకమన్నారు.అనంతరం తహశీల్దారు బి.సుధాకర్, ఎంఈఓ చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులను సాగర్ సిమెంటు సీనియర్ మేనేజరు కె.శ్రీనివాస రావు సిబ్బంది శాలువాకప్పి జ్ఞిపకలు అందించారు.ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంటు సీనియర్ మేనేజరు సంజీవరెడ్డి,ఏజిఎంలు ప్రసాద్ బాబు,గోపిరెడ్డి,హెచ్‌ఆర్ పాండురంగారావు,పర్సనల్ ఆపిషరు సంతోష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు మలసాని రమణశ్రీ,స్వర్ణకుమారి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగు ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రారంభం

గాజువాక, నవంబర్23, ప్రభాతవార్త.



జీవీఎంసీ 67వ వార్డులో బొజ్జన్నకొండ, కృష్ణనగర్, జోగవానిపాలెం, చినతల్లమ్మ కాలనీ ప్రాంతాల్లో ప్రజలు లో ఓల్టేజ్ సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకున్న డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ నాలుగు ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. దీంతో బుధవారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి పల్లా చినతల్లి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు, నాయకులు పల్లా పెంటారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వాడవాడలా శ్రీ సత్యసాయి జన్మదిన వేడుకలు

గాజువాక, నవంబర్23, ప్రభాతవార్త.





భగవాన్ శ్రీసత్య సాయి 97వ జన్మదిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అన్నసమారాధన, పేదలకు వస్త్రాలు, పండ్లు పంపిణి వంటి సేవా కార్యక్రమాలను నిర్వహకులు ఏర్పాటు చేశారు. వేకువ జాము నుండి నగర సంకీర్తనలు, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం పలు చోట్ల కేక్ కటింగ్‌లు చేశారు.వెంపళ్లనగర్‌లో... శ్రీసత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 97వ జన్మదిన వేడుకలు 74వ వార్డు వెంపళ్లనగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం 2వందల మంది నారాయణులకు అమృతకలశాముల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఆర్ఎస్ నాయుడు, న్యూపోర్టు ఎస్ఐ శ్రీనివాసరావు, బి.బాబూరావు, ఎస్.బాబూరావు, ఎం.కొండబాబు, ఎన్.శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వరి, గల్లా విజయకుమారి, శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులతో పాటూ వెంపళ్లనగర్ గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.వడ్లపూడి లక్ష్మీపురం కాలనీలో భగవాన్ శ్రీసత్యసాయి ఆలయంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని పూజలు అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, కరణం వెంకటరావు, కృష్ణంరాజు శ్రీనివాస్, బాబూరావు, రాంబాబు, రమేష్ తదితరులు భారీగా భక్తులు పాల్గొన్నారు.జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో జరిగిన శ్రీ సత్యసాయి జయంతి వేడకులకు వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.జీవీఎంసీ 87వ వార్డులో సత్యసాయి బాబా జన్మదిన వేడుకల్లో భాగంగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వృద్దులకు పండ్లు, బట్టలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు బొడ్డ గోవింద్, కోమటి శ్రీనివాసరావు, ప్రగడ వేణుబాబు, ఆడారి శ్రీను, శ్రీరాములు, జెర్రిపోతుల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఘనసత్కారం

గాజువాక, నవంబర్23, ప్రభాతవార్త.



జీవీఎంసీ 61వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా అశేష సేవలందించి ఇటీవల బదిలీ అయిన నల్ల శ్రీనివాస్‌యాదవ్‌ను బుధవారం వార్డు కార్పొరేటర్ కొణతాల సుధతో పాటూ వార్డు పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా సుధ మాట్లాడుతూ శ్రీనివాస్ తమ వార్డులో అందరినీ కలుపుకుంటూ అందరినీ సమన్వయం పర్చుకుంటూ అద్భుతమైన సేవలందించారన్నారు. ఆయనకు ఈ చిరు సన్మానాన్ని అందించి అందులో తనను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దాడి సత్యనారాయణ, శరగడం శ్రీనివాస్, చట్టి నూకరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు డి.రవికుమార్, నవరత్నంలతో పాటూ సచివాలయాల సెక్రటరీలు, సూపర్‌వైజర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సైన్సు ప్రదర్శన

పరవాడ, నవంబర్23, ప్రభాతవార్త



విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారు చేసిన వివిధ సైన్సు ఆకృతులుతో కూడిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.బుధవారం మండలంలోగల వాడచీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 35 అంశాలతో సైన్సు మోడల్ ప్రదర్శన ను విద్యార్థులతో ఎర్పాటు చేసారు.ఈ ప్రదర్శనలో పర్యావరణం, కాలుష్య రహిత పంటలు,సే ంద్రీయ ఏరువుల ద్వారా వ్యవశాయం,మోడల్ హోం, త్రీడీ చిత్రాలు అబ్బురపర్చేలా ఎర్పాట్లు చేసారు. ఈకార్యక్రమాల్లో పాఠశాల హెచ్‌యం కర్రి జగన్ మోహన్ నాయుడు,సైన్సు, గణితం ఉపాద్యాయులు ఖగేశ్వరరావు, రమేష్ బాబు,సంపతిరావు, కూర్మారావు,శీరంశెట్టి సంజీవరావు,ఎం ఇందిరావు,విజయలత,గాయిత్రి,సౌజన్యలతో పాటు సీనియర్ ఉపాద్యాయులు పద్మలత,అన్నాజిరావు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాలెంటీర్ల ఖాళీల భర్తికి ప్రకటన

పరవాడ,నవంబర్23, ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాల్లో ఖాళీగా వాలెంటీర్ల నియామకానికి ప్రకటన జారీ చేసామని ఎండిఓ హేమసుందరరావు అన్నారు. బుధవారం వాలెంటీర్ల ఖాళీలతో కూడిన ఒక ప్రకటనను ఎంపిడిఓ కార్యాలయం నుండి జారీ చేసారు.మండలంలోగల తాణాం, రావాడ,నాయుడు పాలెం,వెన్నల పాలెం,వాడచీపురుపల్లి గ్రామాల్లో అయా రిజర్వేషన్‌ల ప్రాప్తికి వాలెంటీర్ల ఖాలీలు అన్‌లైన్‌లో చూపిన విధంగా ఈనెల 24,25 తేదిల్లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వాలెంటీర్ల ధరఖాస్తులను బట్టి అర్హుల ఎంపిక నిర్వహిస్తామని అన్నారు.వాలెంటీర్ల ఖాలీలు ఆయా రిజర్వేషన్‌ల ఆధారంగా మాత్రమే భర్తి చేయనున్నామని మరిన్ని వివరాలకు ఆయ గ్రామ సచివాలయాలను కాని, మండలపరిషత్ కార్యాలయం ను కాని సంప్రదించాలని అన్నారు.

# పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి గుడిలో ఘనంగా దీపోత్సవం

పాడేరు,నవంబర్ 23,ప్రభాతవార్త:





పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో దీపోత్సవం బుధవారం రాత్రి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయానికి మహి ళలు అధిక సంఖ్యలో వచ్చి ముగ్గులతో శివలింగం ఆకారంతో రూపొందించి వాటిపై దీపాలను వెలిగించి భక్తి శ్రద్ధలతో దీపోత్స వాన్ని నిర్వహించారు.శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారిని దర్శించుకుని ధ్వజ స్తంభం వద్ద దీపాలలను వెలిగించి ప్రత్యేక పూజలను మహిళలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు,సిహెచ్ రమాదేవి దం పతులు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,సిద్దినాతికొండలరావు,పూసర్లగోపి,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# 25న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కొయ్యూరు, నవంబర్23, ప్రభాతవార్త

ఈనెల26న భారతరాజ్యాంగం దినోత్సవం సంధర్భంగా ఈనెల25న మండలకేంద్రంలో పదోతరగతి, ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు అల్లూరియూత్‌సభ్యులు బల్లాప్రసాద్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. రాజ్యాంగంరచనలో అంబేద్కర్‌పాత్ర, దాని ఆమోదం, అమల్లోనికి వచ్చిన విధానం, భారతరాజ్యాంగంయొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు మరింత తెలియచేసేందుకు వీలుగా ఈ అంశంపై వ్యాసరచనపోటీలు నిర్వహించనున్నట్టు వివరించారు. మరిన్ని వివరాలకు 9491551266 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరియూత్‌సభ్యులు లకెసురేష్, సురబోయినచిన్ని, నత్తూరుసోమన్నదొర, జి.లక్ష్మణ్, జి.చిన్ని, జన్నినాగేంద్ర, నరేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన పాడేరు సెయింటెన్స్ కాన్వెంట్ స్పోర్ట్స్‌డే

**ముఖ్య అతిధులుగా హజరైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర -అలరించిన విద్యార్థినీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు.. సాహస విన్యాసాలు:**






పాడేరు,నవంబర్ 23,ప్రభాతవార్త:

పాడేరు సెయింటెన్స్ కాన్వెంట్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ డే ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ స్పోర్ట్స్ డేకు ముఖ్యఅతిధులుగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ హాజరయ్యారు.వీరికి స్కూల్ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికింది.స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఆటలు పోటీల్లో విజేతలకు చైర్‌పర్సన్ సుభద్ర,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ పతకాలను అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన స్పోర్ట్స్ డే సభలో విద్యార్థులను,వారి తల్లిదండ్రుల నుద్దేశించి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రసంగించారు.స్పోర్ట్స్ డేలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభను ఆటల్లో కనబరిచారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.క్రీడల్లో లీడర్ షిప్ అలవాటు అవుతుందన్నారు.విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొని చక్కడి ప్రతిభ్ఢ కనబరిచి అందరి మన్ననలు పొందాలని ఆమె పిలుపు నిచ్చార.విద్యార్థులు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ముచేయకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత పధవులను అదిరోహించి యాజమాన్యానికి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు.క్రమిశిక్షణకు మారుపేరుగా ఉండే సెయింటెన్స్ స్కూల్‌లో చదివే విద్యార్థులు ఉన్నతంగా ఎదుగుతూ అభివృద్ధి చెందుతున్నారన్నారు.నాణ్యమైన విద్యబోధనతో చక్కటి విద్యనందించాలని యాజమాన్యాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు.విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరు పాడేరు సెయింటెన్స్ కాన్వెంట్ అని ఇక్కడ విద్యనభ్యసించే విద్యార్థులు డాక్టర్లుగా,ఇంజనీర్లుగా ,ఉపాధ్యాయులుగా తదితర ఉన్నత పధవుల్లో స్థిరపడి ఉన్నారని ఇక్కడ పాఠాలు చెప్పె ఉపాధ్యాయులు అనుభవజ్ఞులన్నారు.2017 నుంచి 2021 సంవత్సరం వరకూ ఐదు సంవత్సరాలు పాడేరు సెయింట్స్ కాన్వెంట్‌లో టీచర్‌గా విధులు నిర్వహించి ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా రావడం ఎంతో అదృష్టంగా బావిస్తున్నానని చైర్స్ పర్సన్ సుభద్ర అన్నారు.క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ అందరినీ ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత ఈ యాజమాన్యనికి ఉందన్నారు.నూతన విద్యా విధానంలో విద్యదనందించడంతో పాటు క్రమశిక్షణ చదువుతో ఉన్నత శిఖరాలకు అదిరోహిస్తున్నారని చైర్ప్రర్సన్ సుభద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులకు పట్టుదలతో విద్యనభ్యసించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సబ్‌కలెక్టర్ అభిషేక్ పిలుపు నిచ్చారు.

## ఆకట్టుకున్న విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన.. ఫైర్ జంప్

పాడేరు సెయింటెన్స్ కాన్వెంట్ లో నిర్వహించిన స్పోర్ట్స్‌డేలో విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన,ఫైర్ జంప్ ఎంతగానో అకట్టుకున్నాయి.అలాగే కరోనా కాలంలో ప్రజలు పడిన ఇబ్బందులకు కరోనా బాధితులకు వైద్యులు,వైద్య సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలను ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ స్పోర్ట్స్ డే కార్యక్రమంలో సెయింటెన్స్ కాన్వెంట్ ప్రిన్స్‌పాల్ అని చెరియా,వైస్ ప్రిన్స్‌పాల్ సీనా,కానె ్వంట్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి!

**'అంగన్వాడీ'ల సమావేశంలో సిఐటియు నేత అప్పలనాయుడు**

కొయ్యూరు, నవంబర్23, ప్రభాతవార్త



డిసెంబర్ 20,21 తేదీల్లో పాడేరులో నిర్వ హించనున్న అల్లూరి సీతారామరాజు జిల్లా, మొదటి మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియుమండలనేత వై.అప్పలనాయుడు కోరారు. బుధవారం మం డలంలోని నడింపాలెం సెక్టార్‌లోని అంగనవాడికార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-ఉద్యోగులు, అసంఘటితకార్మికులంతా ఈ మహాసభలలో పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వం, అలాగే రాష్ట్రంలోని వైసిపిప్రభుత్వాలు ఈ రెండూ కార్మికులపై నిర్బంధాన్ని విధిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. దీనివలన అంగనవాడికార్యకర్తలపై పనిభారం పెరిగిందన్నారు. కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్సు, పెన్షన్, ఉద్యోగభద్రత కల్పించాలని పలుమార్లు డిమాండ్‌చేసినా చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఉందన్నారు. కార్పోరేటర్లకోసం చట్టాలను వారికి అనుకూలంగా మార్పుచేస్తున్నారని దుయ్యపట్టారు. ప్రభుత్వరంగాలను ప్రైవేటురంగాలుగా మార్పుచేస్తున్నారన్నారు. ఈ సమస్యలను మహాసభల్లో చర్చించి భవిష్యత్‌కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగనవాడి యూనియన్‌నేతలు ఎం.వెంకటలక్ష్మి, దేవుడమ్మ, నూకరత్నం, సత్యవతి, రాజేశ్వరి, దేవుడమ్మ, భారతి, శ్రీదేవి తదితరకార్మికులు పాల్గొన్నారు.

# జోగంపేట హైస్కూల్లో సైన్సుఫేర్..

గొలుగొండ నవంబర్ 23, ప్రభాతవార్త



విధ్యార్థుల్లో ఉన్న ప్రతిభకు సైన్సు పేర్ వేధికగా నిలుస్తుదని జోగంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మీ అన ్నారు. హైస్కూలో ఈ నెల 22,23తేదిల్లో విద్యార్ధులు రూపొందించిన వివిద కళా అకృతుల ను తిలకించారు. నేటి సాంకేంతిక విదానం తెలిసేలా,అలాగే పూర్వ కాలంలో ప్రజలు,రైతులు జీవన విదానం తెలియజేస్తు రూపోందించ అకృతులు బాగున్నాయని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే ఇంత పెద్దసంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగసామ్యులు చేసిన ఉపాధ్యాయులకు కృషి గణమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విధ్యార్థులు విధ్యతోపాటు సమాజంలో ప్రస్తుతం ఏటువంటి సరిస్థతులు ఉన్నాయె తెలుసుకునే అవకాశం ఉంటుదన్నారు. తమ భవిష్యత్ భాటలకు సైన్సు పేర్ ఉపయెగపడుతుదని అన్నారు. 6వతరగతి నుండి 10వ తరగతులు విద్యా విధ్యార్థులు రూపోందించిన 55రకాల కళా ఖండాల అకృతులను జువ్వల దేముడు, జోగంపేట హైస్కూలు చైర్మెన్ చిటికెల వరహలబాబు,వైస్ సర్పంచ్‌తో లాలం స్వామినాయుడుతో కలసి తిలకించారు. అనతరం ప్రాధాన ఉపాధ్యాయులు సరోజిని మాట్లాడుతూ విద్యార్దులకు మేము కేవలం సైన్సు పేర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పామని,వారు ఏటువంటి అకృతులు రూపోందించాలో చెప్పలేదన్నారు. వారి ముదస్సులో ఉన్న అలోచనలు అదారంగా నేడు ఈ కళా ప్రద్సన ఏర్పాటు చేయగలిగామన్నారు. విధ్యార్దులు రూపోందిని అకృతులకు ఉపాధ్యాయులు గ్రూలుగా నమెదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థిని,విధ్యార్థులు,పాధ్యాయులు పాల్గోన్నారు.

# పుట్టపర్తి సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు



గొలుగొండ నవంబర్ 23,ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ ఎఎల్ పురంలో పుట్టపర్తి సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బజనమండలి బృందం అధ్వర్యం లో ఘనంగా నర్వహించారు. స్థానిక షిరిడిసాయి మందిరంలో సత్యసాయిబాబా చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. బజనబృదం ప్రత్యేక గీతాలపనతో హర తులు ఇచ్చారు. ఈ సందర్భంగా 97మంది వృద్ధులకు గ్రామీన బ్యాంకు మేనేజర్ వై వెంకటేశ్వర్లు చేతులు మీదిగా దుప్పట్లు పంపినీ చేసారు. సాత్యసాయి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాదనకు బారీ స్థాయిలో భక్తులు హజరై ప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకల్లో పూజారి దక్షిణామూర్తి,కమిటీ సభ్యులు సత్యంబాబు, రామారావు,బజనమండలి కన్వినర్ దుల్లా శ్రీనివాసు,పల్లి సత్యనారాయణ, లగుడు రాజశేఖర్,గోలకొండ రమణ,కృష్ణ,భక్తులు జన్మదిన వుడుకల్లో పాల్గోన్నారు.

## కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం.. అర్హతే ప్రామాణికం

**అదే జగనన్న రాజ్యం : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



89వ వార్డు నందు వార్డు ఇంచార్జ్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో అప్పల నరసింహకాలనీ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతతంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరు చేయబడిన నాలుగు వర్కులకు మొత్తం 20లక్షలు నిధులతో కూడిన రోడ్ల డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఉన్నారు. తదనంతరం 400గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి , వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిస్కారాల కోసం సంబందిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళలు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీ లెక్కింపు

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



ఆశీలమెట్ట నందు వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాల యంలో బుధవారం హుండీ లెక్కింపు 27వ రోజులకు గాను రూ. 18,58,006/-బంగారం నిల్, వెండి-276గ్రాములుగాను, యుఎస్ఏ డాలర్స్ 75, సింగపూర్ డాలర్స్ 54, ఇంగ్లాండ్ పౌండ్స్ 10, శ్రీలంక రూపాయలు 100, చెక్స్-111, వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయిన టిఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపుకార్యక్రమానికి శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులగా వి.వసంతకుమార్ వచ్చారు. దేవాలయం సిబ్బంది జి గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్ ఈ అప్పలరాజు,భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంకవానిపాలెంలో శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



లంకవానిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ సత్యసాయిబాబా స్వామి వారి 97వ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారి వేకువజామున 5గంటల నుంచి శ్రీ స్వామివారి నగరసంకీర్తన ప్రారంభమైంది. శ్రీ భగవాన్ సత్యసాయిబాబా వారి పత్రాలతో, కొళాటాలు నడుమ, శ్రీభగవాన్ సత్యసాయిబాబా వారి 97వ జన్మదిన వేడుకల ఘణంగా జరుపుకున్నారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం కూడా నిర్వహించారు. అలాగే సత్యసాయిబాబా వారి భజన కార్యక్రమం కూడా కనులవిందుగా నిర్వహించారు. భజన కార్యక్రమం అనంతరం స్వామివారి కేక్ కటింగ్ చేయడం అయినది. సత్యసాయిబాబా వారి మందిరం నిర్మించుటకు అనేక మంది భక్తులు భారీ గా విరాళములు ఇవ్వడం జరిగింది. సత్యసాయిబాబా జన్మదిన వేడుకలలో గ్రామ ప్రజలు, పెద్దలు, పిల్లలు, మహిళలు, యువకులు, పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీ బాబా వారి జన్మదినవేడుకలలో ముఖ్యఅతిధిగా లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు పాల్గొని స్వామి మందిరం నిర్మాణానికి తన వంతుగా విరాళం ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇక అనేకమంది భక్తులు కూడా స్వామివారి మందిరానికి విరాళములు ప్రకటించడం జరిగింది. అలాగే ఈకార్యక్రమానికి ఎక్స్ సర్పంచ్ అవగడ్డ సోంబాబు , కోరుపోలు స్వామి నాయుడు, కె కోటపాడు మండలం (కోఆర్డినేటర్) కిల్లాడ రామకృష్ణ, యూత్ కొఆర్డినేటర్ కె కోటపాడు మండలం కిల్లడ కృష్ణ సహాయక కోఆర్డినేటర్ గొర్రిపాటి రాము, (లంకవాని పాలెం భజన మండలి కన్వీనర్) వేచలపు స్వామినాయుడు, సింగంపల్లి ఈశ్వరరావు, అంగనపూడి టీచర్ పైదిత ల్లమ్మ , ప్రజలు కూడా పాల్గొని శ్రీ సత్యసాయిబాబా ఆశీస్సులు పొందారు.



## రైల్వే సమస్యలపై చర్యలు కొరకు డిఆర్ఎం అనూప్‌సత్పతిని కలిసిన ఎంపీ ఎంవివి, ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



విశాఖపట్నం నియోజకవర్గ పరిధిలో గల రైల్వే సమస్యలపై చర్యల కొరకు డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్‌సత్పతి తో కలిసి బుధవారం విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పశ్చిమ నియోజవకర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌లు రైల్వే సమస్యలపై చర్చించారు. రైల్వే డివిజనల్ మేనజర్ విశాఖపట్నం ఎంపీ ఎం వి వి సత్యనారాయణతో, విశాఖ పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌లతో కలసి రైల్వే సమస్యల పరిష్కారం కొరకు వినతిపత్రం అంజేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో పలు సమస్యలు 56వ వార్డు గవరకంచరపాలెం నుండి దాయనందనగర్ వరకు పాదచారులకు అండర్పాస్ నిర్మాణం, పోర్టు మరియు రైల్వే సరిహద్దుల మధ్యలో రాజీవ్‌కాలనీ నందు డ్రైనేజీ నిర్మాణం 57వ వార్డు నందు సుభాష్‌నగర్ నుండి రైల్వే లోకోషెడ్డ్ వరకు కొత్త రోడ్డు నిర్మాణం, మర్రిపాలెం శ్యామ్ నగర్ నుంచి నూతన డ్రైనేజీ నిర్మాణం 89వ వార్డు నందు కొత్తపాలెం వద్ద గల అండర్ బ్రిడ్జిని వెడల్పు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడటం, ఎల్లపు వాని పాలెం ఊరు, అనుకోని ఉన్న వ్యవసాయ భూములకు ఎలక్ట్రికల్ లైన్ ఏర్పాటు చేయడం కొరకు అనుమతులు మంజూరు. 90వ వార్డు నందు గవరవీధి నందుగల డ్రైనేజీ కి రిటైనింగ్ వాల్ , నిర్వహణకు అనుమతులు, 91, 92వ వార్డుల నందు భాజీ జంక్షన్ ఎస్సీ కాలనీ దిగువ నుంచి స్మశానం వరకు రోడ్డు నిర్మాణం కు అనుమతుల కావాలని , వెంకటాపురం నందు గల ఐదు మతాల నుండి భారి వాహనాలు మరియు రవాణా వాహనాలు వెళ్లే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం చర్యలు గురించి చర్చించడమైనది. ఈసమస్యలపై వ్యక్తిగతంగా పరిశీలించి పర్యటించి తగు చర్యలు తీసుకుంటామని డివిజన్ రైల్వే మేనేజర్ సత్పతి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బెహరాభాస్కరరావు, కోఆప్షన్‌మెంబర్, పి వి సురేష్, స్థాయి సంఘం సభ్యులు దొడ్డి కిరణ్, నమ్మి శ్రీను, ఐతం శెట్టి గోపి, మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కొటక్ సేల్షియన్ స్కూల్ టీచర్‌కు సత్కారం.. మెమెంటో అందజేత



అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

కొటక్ సలేషియన్ స్కూల్ లో జరిగిన డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా స్కూల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొటక్ స్కూల్ విద్యార్థిని పి సుధరాణి కి నిబద్ధతతో కూడిన సేవలందించినందుకు గాను ఆమెకు స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాడెంట్ జె.యల్ రవికుమార్ నేతృత్వంలో గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయుని సుధరాణి మాట్లాడుతూ తాను చదివిన స్కూల్ లోనే తాను టీచర్ గా పనిచేయడం తనకు చాలా సంతోషంగా వుందన్నారు. ఈ డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటక్ స్కూల్ లో విద్యార్థులను మంచి భావిభారత పౌరులుగా తయారు చేస్తున్న కోటక్ స్కూల్ యాజమాన్యంతో పాటు తనవంతు టీచర్ గా పాత్ర వున్నందుకు చాలా సంతోషంగా వుందని అన్నారు. ఈనేపథ్యంలో స్కూల్ ప్రిన్సిపాల్ జె యల్ రవికుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

**-మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**

అనకాలపల్లి, ప్రభాతవార్త



రాష్ట్రంలోని పంచాయితీ వ్యవస్థను నీర్వర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పంచా యితీలకూ ఇస్తున్న నిధులను ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి దారిమళ్లిస్తున్నాడని మాజీ శాషన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. వైకాపా పాలనలో గ్రామల అభివృద్ధి పై చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. కేంద్రం పచాయితీలకు ఇస్తున్న నిధులు జగన్‌రెడ్డి బినామీల జేబుల్లోకి వెళ్తున్నాయని అన్నారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నినాదానికి వైకాపా పాతరవేసిందని అన్నారు. ముఖ్యమంత్రి జగనో మ్హన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి గ్రామాలలో పర్యటిస్తే ప్రజల పడుతున్న బాధలు తెలుస్తాయని అన్నారు. బుధవారం అనకాపల్లి పట్టణం గవరపాలెంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం దరిమళ్ళించిన 8600కోట్ల రూపాయలను తక్షణమే ఆయా పంచాయితీలకు విడుదల చేయాని డిమాండ్ చేశారు. జగన్‌మెహన్‌రెడ్డి పాలనంతా దోచుకోవడం-దాచుకోవడమే అని అన్నారు. పంచాయితీల నిధులు లాగేసుకుంటే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. నిధుల లేమి వలన గ్రామాలలో పరిశుభ్రత లేక సీజనల్ వ్యాధులు ప్రభులులుతున్నాయని అన్నారు. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ కూ కూడా డబ్బులు లేకుండా చేశారని అన్నారు. ఈక్యాక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, పచ్చికూర రాము, మండల తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాచండీ హోమం రుద్రాభిషేకం నిర్వహణ

**-ఎంవిఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు**

అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త



సర్వేజనా సుఖినోభవంతు ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని లోకకళ్యాణార్ధం ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా గాజువాక ముత్యాల గార్మెంట్స్ కంపెనీ నందు కార్తీక మాసం బహుళ అమావాస్య పురస్కరించుకొని లక్ష్మీనారాయణ శివపార్వతుల కు ప్రీతయిన రోజున ప్రత్యేక పూజలు ముత్యాల వెంకటేశ్వరరావు నిర్వహించారు. ప్రముఖ చతుర్వేద వేద పండితుల సారథ్యంలో విగ్నేశ్వరపూజతో మొదలుపెట్టి చండీ హెమం, మహాఉపన్యాస పూర్వక రుద్రాభిషేకం , నగగ్రహ నక్షత్ర చండీ హమం , చతుర్విధ పారాయణం, నవగ్రహాల మండపారాధన,జపాలు, హోమాలు, వేదమంత్రాలతో ఆర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి సూర్యకుమారి, తనయులు రాజేశ్‌బాబు, సతీష్‌బాబు , ఎంవిఆర్ యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంటి పరీక్షలు శతశాతం పూర్తి చేయాలి

**డిఎం అండ్ హెచ్ ఓ డా.ఏ హేమంత్**

అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త



జిల్లాలో విద్యార్థులకు శత శాతం కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ పిలుపు నిచ్చారు. బుధవారం ఎన్టీఆర్ అసుపత్రిలో నిర్వహించిన జిల్లా అంధత్వం నివారణ సంస్థ ప్రధమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అంతటా నాణ్యమైన సేవలు అందించడం కంటి జాగ్రత్తల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా నేత్రదానం గూర్చి విస్తృత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంధత్వ నివారణకు ప్రైవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంధ సంస్థలు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలో అంధత్వం ఏ మేరకు ఉంది బాధితులు ఎంతమంది వారికి ఏ విధమైన చికిత్స జరుగుతున్నది అనే అంశాలపై ఎప్పటికప్పుడు చర్చ జరగాలన్నారు. అంధత్వం గల వారిని గుర్తించాఇ ఐ క్యాంప్స్ ద్వారా మెరుగైన చికిత్స అందించాలన్నారు. కమిటీ కన్వీనర్ డాక్టర్ జి వి రమణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు పీహెచ్సీల ద్వారా అందజేస్తున్న కంటి వైద్య చికిత్సలు గురించి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 2158మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేశామన్నారు. 50పాఠశాలలలో 13395 విద్యార్థులకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. వారిలో 840మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకంలో 94,494మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించామని వారిలో 33,313మందికి కళ్ళజోళ్ళు అందించామని వివరించారు. కంటి జాగ్రత్తలు అంధత్వం నివారణపై అవగాహన కలిగించేందుకు ఐ క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మరింత ప్రభావవంతంగా చేపట్టేందుకు సభ్యులు తమ సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు. ఈసమావేశంలో ఎన్టీఆర్ ఆసుపత్రి సూపర్టెంట్ డాక్టర్ పి శ్రావణ్‌కుమార్, సభ్యులు డాక్టర్ కామేశ్వర గుప్తా, డిపిఆర్ఓ డి సాయిబాబా, కె దేవుడు, ఎం నాగమణి, శంకరఫౌండేషన్ కె వేణుగోపాల్, పుష్పశ్రీ ఆసుపత్రి పి వెంకటేష్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంత పద్మనాభుని మెట్ల పంక్తి దీపోత్సవ కార్యక్రమంలో రూపాకుల రవికుమార్

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



శ్రీ అనంతపగ్మనాభుని మెట్ల పంక్తి దీపోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ రూపాకుల రవికుమార్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీస్వామివారిని దరి ్శంచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక బహుళ అమావాస్య రోజున జరిగే ఈకార్యక్రమానికి లక్షలాదిమంది భక్తులు ముఖ్యంగా మహిళలు ఈకార్యక్రమంలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో దీపారాధనలు చేసి శ్రీస్వామివారి ఆశీస్సులు అందుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మీ, యస్ మహేష్, ఎస్ చాతుర్య, క్షీరాబ్ధి , ద్యుతి, గేదెల శ్రీహరి, పి కృష్ణారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, గౌరీ రెడ్డి, బర్ల కనకమ్మ, హంస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కండేపల్లి దగ్గర సత్యసాయి క్యాన్సర్ హస్పిటల్

**-క్యాన్సర్ అధ్యయన కేంద్రం ప్రారంభం -పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రొంగలి, ఎంపీపీ, జెడ్పిటిసిలు**



అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

సత్యసాయిబాబా 97వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం శృంగవరపు కోట నియోజకవర్గంలో చిన్న కండేపల్లి గ్రామము దగ్గర సత్యసాయి క్యాన్సర్ ఆసుపత్రి, క్యాన్సర్ అధ్యయన కేంద్రం ప్రారంభించి హోమము, పూజా కార్యక్రమంలో స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఎస్.కోట ఎంపీపీ ఎస్ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధా రాజు, జడ్పిటిసి ముమ్ములూరి వెంకటలక్ష్మీ, ఎస్ కోట సర్పంచ్ సంతోషి కుమారి, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు , ఇతర ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర మత గ్రంథాలుగా భావించి అమలు చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం

**పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



62వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జాలారి వీధి సచివాలయం పరిధిలో 46వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం 400గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా మేనిఫెస్టో యే పవిత్ర మత గ్రంథాలుగా భావించి పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి ఫలాలను ఎటువంటి కుల మత, వర్గ వైసమ్యాలు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని ప్రతి గడపగడపకు ప్రభుత్వ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా అందజేయడం ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని రానున్న ప్రభుత్వం పని చేస్తుందని రానున్న కాలంలో ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ప్రతి లబ్ధిదారులును పాల్గొన్న ప్రజలను సమన్వయకర్త ఆనంద్‌కుమార్ కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పి వి సురేష్, 40వ వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా ఇంచార్జ్ దాడి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, పీలా మాధవి, బిశెట్టి గణేష్, 90వ వార్డు నమ్మి శ్రీను, 89వ వార్డు అయితంశెట్టి గోపి రావాడ అప్పారావు, జి కామేశ్వరరావు, జి లక్ష్మణరావు, డా.చింతాప్రభాకర్, సూరాడ అనుదీప్ జి ఎల్ వి నరేష్, ఆడారి నాగరాజు,వెంకటరత్నం, చంటి సింగారపు సత్యనారాయణ, రఘునాధరెడ్డి, పరశరాం, భూషణం,యమ్ జగన్ జి నాగేంద్ర వెంకట అప్పారావు, రామకృష్ణ, భారతి, అనంతలక్ష్మి, నియోజకవర్గంపు స్పందన బాబురావు, సంపత్ వార్డు నాయకులు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యలో నైపుణ్యాల కొరతను అధిగమించాలి

**గీతం స్తుతి కార్యక్రమంలో నిపుణుల సూచన**

రుషికొండ, నవంబర్ 23, ప్రభాతవార్త



పారిశ్రామిక రంగంలో ఆటోమేషన్ పెరుగుతున్నప్పటికి 21లక్షలకు పైగా ఉద్యోగాలు ఉన్నాయని ఐతే యువతరం తగిన నైపుణ్యాలను సాధించినప్పుడే అవకాశాలు చేజిక్కించుకోగలరని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రారంభమైన స్తుతి కార్యక్రమంలో నిపుణులు సూచించారు.ఇంజనీరింగ్, సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించడానికి , అధ్యాపకులలో, విద్యార్థులలో అవగామన పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఆంధ్రప్రదేశ్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న స్తుతి కార్యక్రమంలో బాగంగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ మేథడ్స్ ఫర్ ఆటోమొబైల్ అప్లికేషన్స్ శిక్షణను ఎయు సెంటర్ ఫర్ నానో టెక్నాలజీ డైరెక్టర్ డా.రాంజీ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం అధ్యయనం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని అందుకు స్తుతి వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. నూతన అంశాలపై అవగాహన పెరగడానికి స్వదేశీ, విదేశీ విశ్వవిద్యాలయాల నిపుణులతో నెట్‌వర్కింగ్ అవసరమన్నారు. ఇండస్ట్రీ 4.0లో భాగంగా విద్యార్థులు 3డి ప్రింటింగ్, కృత్రిమ మేధ, మిషన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై నైపుణ్యాలను సాదించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ మాట్లాడుతూ పరిశోధలకు ఉపయోగించే శాస్త్ర పరికరాల వెనుక సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవాలన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర వి.శ్రీనివాస్ మాట్లాడుతూ డిఆర్‌డిఓ సహ హెచ్‌పిసిఎల్ వంటి పరిశ్రమలతో కలిసి తాము పనిచేశామని పదార్థ విజ్ఞానంపై పరిశోధనలకు అధునాతన ప్రయోగశాలలను అబివృద్ధి చేశామన్నారు. గీతం స్తుతి ప్రాజెక్టులో వివిధ కళాశాలల అధ్యాపకులకు పరిశోధనలకు తమ ప్రయోగశాలలో వివిధ ప్రాజెక్టులపై అవగాహన కలిగిస్తామన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ గీతం స్తుతి ప్రాజెక్టులో భాగంగా ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలోని వివిధ కళాశాలలో ఇప్పటి వరకు 7శిక్షణా కార్యక్రమాలను ఏదాది పొడవునా నిర్వహించామని తద్వారా దాదాపు 350మంది అధ్యాపకులు ప్రయోజనం పొందారని తెలిపారు. స్తుతి ప్రాజెక్టు నిర్వహణ ద్వారా భారత శాస్త్ర సాంకేతిక విభాగం డిఎస్‌టి గీతం ప్రాజెక్టు లను గీతంలో సమీక్షించి డిఎస్‌టి అనుమతికి పంపడం జరుగుతుందని వెల్లడించారు. అధ్యాపకులలో పరిశోధనా కాంక్షను పెంచడం స్తుతి ప్రాజెకుట అంతిమ లక్ష్యం అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి శివప్రసాద్, డా.విఎస్ఎన్ వెంకటరమణ, కార్యదర్శి డా.పి శ్రీనివాసరావు, డా.సిహెచ్ శోభ పాల్గొని ప్రసంగించారు. ఈనెల 29వ తేదీ వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు హజరయ్యారు.

## విశాఖ ఉత్తర నియోజవకవర్గం వైసీపీ శ్రేణుల ఆత్మీయ కలయిక

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో బుధవారం ముడసర్లోవ పార్కులో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కె కె రాజు ని అభినందిస్తూ ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, పశ్చిమనియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే యస్ ఏ రహ్మాన్, పంచకర్ల రమేష్‌బాబు, తైనాల విజయ్‌కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు సీతం రాజుసుధాకర్, చొక్కాకుల లక్ష్మీ, వెంటరావు, కాయల వెంకటరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఎటువంటి వెనకడుగు వేయకుండా విశాఖ ఉత్తర నియోజవకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిస్కరిస్తూ ప్రజల అభిమానాన్ని చూడడమే కాకుండా అదే క్రమంలో పార్టీ అప్పజెప్పిన ప్రతి బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదరణ పొందారని కొనియాడారు. వచ్చే ఎన్నికలల్లో విశాక ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నేపద్యంలో కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి అత్యధిక మెజార్టీతో కె కె రాజు ని గెలిపించాలని కోరారు.




### న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఏడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి, నాతవరం, రోలుగుంట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9848306312

## సీతం ఇంజనీరింగ్ రహదారి అవగాహనా సదస్సు

మాధవధార, నవంబర్ 23 ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతా అవగాహనా సదస్సు రహదారి భద్రతా జిల్లా సభ్యులు మజ్జి అప్పారావు పర్యవేక్షణలో జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో యువకులు యువతులు, ఉద్యోగస్తులు గాయపడి మృతి చెందడం జరుగుతున్నదని, హెల్మెట్, సీటు బెల్టు ధరించి రహదారి నియమాలను పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండ డం ఎంతైనా శ్రేయస్కరం అని మజ్జి అప్పారావు అన్నారు. గుడ్ సమరిటన్ ప్రోగ్రాం ద్వారా రూ.5000 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రము ప్రమాదాలకు గురి అయిన వారికి సహాయపడి వారికి అందజేయాలని తెలియజేశారు. రహదారి భద్రతా జిల్లా సభ్యులు దేవరపల్లి శ్రీరామమూర్తి విద్యార్థులు వాహనాలను జాగ్రత్తగా నడుపుతున్న, ఓవర్టేకింగ్ చేయరాదని రహ దారి మర్యాదలు పాటించాలని అన్నారు. ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఆవేశంతో వాహనవ నడపడం, అతివేగంగా నడపడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలకు గురికావడం వలన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తీరనిలోటు ను, శోకాన్ని కలిగిస్తున్నారని, ప్రతి లక్ష మందిలో ముప్పై మంది మృతి చెందుతున్నారని ఇది తీవ్రంగా పరిగణించవలసిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ (రోడ్ సేఫ్టీ ఎస్.ఐ), రవిశంకర్ ప్రసాద్ (ఎమ్.వి.ఐ), రోడ్ సేఫ్టీ ఆఫీసర్ డా.సాయికుమార్, తహశీల్దార్, బంగారు రాజు విద్యార్థులకు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. ఈ సదస్సుకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హాజరైనారు. ఇటు వంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కళాశాల సిబ్బందికి కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి, ఛైర్మన్ బొత్స సత్యనారాయణ తమ అభినందనలు పంపించారు.

## బోడమెట్టపాలెంలో భూమి రీసర్వే

భీమునిపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త



భీమిలి మండలం, బోడమెట్టపాలెం గ్రామంలో భూమి రీసర్వేలో భాగంగా బుధవారం గ్రామంలో డ్రోన్ ఫ్లై చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ కోరాడ వేణుగోపాల్ అలాగే గ్రామ సర్పంచ్ ముద్దాడ అప్పియ్యమ్మ ఎంపిటీసీ సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు వైస్ సర్పంచ్ బొట్ట ఏర్ణమ్మ గ్రామస్తులు, సర్వే బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ భూమిలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారు వాళ్ళ తాలూకా భూములను మోటివేషన్ పద్ధతి చేసుకొని 100% మోటివేషన్‌లేని గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన కోరడమైనదని కనుక ఈ గ్రామానికి సంబంధించి ఎవరైనా ఇతర ప్రదేశాల్లో ఉన్నట్టయితే వాళ్ళు ఈ సందేశాన్ని తెలుసుకొని సచివాలయానికి వచ్చి అప్లికేషన్స్ అప్లై చేసుకోమని ఆ గ్రామంలో విఆర్ఓ, సర్వేలను సంప్రదించవలసిందిగా కోరుచున్నామన్నారు. దీని నిమిత్తం ఎవరిని దళారులుగాని మూడో వ్యక్తినిగాని సంప్రదించవద్దని కేవలం సచివాలయంలోనే రూ.135లతో అప్లికేషన్ పెట్టుకోమని చెప్పడం జరిగిందని వారసత్వం గానీ చనిపోయినటు వంటి ఖాతాలుగాని అన్నదమ్ములు సంబంధించి, ఎలాంటి తగువులు లేకుండా చేసుకోవాలని గ్రామస్తులకు తెలియజేయడం జరిగిందన్నారు.

## సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం ధ్యేయం

### పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూపొందించారని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని పశువుల బంధం, సోమరవీధి, గాడిదలమెట్ట, చెడుపల్లి, కలిని గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై 228 గడపలను ఆమె సందర్శించారు. ప్రతి గడపలోనూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు గురించి ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఆర్థిక అంశాలతో కూడి నటువంటి సమస్యలు పరిష్కారానికి ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ శాసన సభ్యులు స్వయంగా ఇంటింటికీ తిరిగిన పరిస్థితులు ఎప్పుడూ లేవని కూడా చెప్పుకొచ్చారు. అనేక మంది ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారానికి గ్రామ సచివాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం జగనన్న రాజ్యంలో సాధ్యమైందని ఆమె స్పష్టం చేశారు. శాసన సభ్యులు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. దీనిలో భాగంగానే సచివాలయానికి రూ.20 లక్షలు ప్రభుత్వం కేటాయించినట్టు ఆమె వెల్లడించారు. స్థానిక సర్పంచ్ లలిత, ఎంపిటిసి మీనా కుమారి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనూష దేవి, ఎంపిటిసిలు దాసరి దార లక్ష్మి, చింతాడ జయలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, కోఆప్షన్ మెంబర్ నాజర్ వల్లి, గంగన్న పడాల్, కరుణానిధి, ఉప సర్పంచ్ రాజేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## 26 నుంచి భవన నిర్మాణ కార్మికుల జాతీయ మహాసభలు

చింతపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త



ఈనెల 26 నుండి 28వరకూ రాజమహేంద్రవరంలో నిర్వహించే జాతీయ భవన నిర్మాణ కార్మికుల జాతీయ మహాసభలకు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సమితి సభ్యులు ఎల్వి రమణ మహాసభల గోడప్రతులను విడుదల చేసి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం చేసిన ఇసుక పాలసీ వలన లక్షలాది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. అంతే కాకుండా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న నిధులన్నీ ప్రభుత్వం ఇతర పథకాలకు దారి మళ్లించి కార్మికులకు అన్యాయం చేసిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి గత మూడేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న 32 వేల లబ్ధిదారులకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు శిరసపల్లి లోవ, శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మణికంఠ, రామకృష్ణ, చిన్నబ్బాయి, చిన్నారి, సోపారావు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం



చింతపల్లి నవంబరు 23 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 234 బెటాలియన్ కమాండెంట్ సంజీవ్ కిరణ్ ఆదేశాల మేరకు అన్నవరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో బుధవారం సివిక్ యాక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మినీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో సుమారు 4 గ్రామాలకు సంబంధించిన టీములు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్లో అన్నవరం కాలనీ గ్రామానికి చెందిన టీం విజేత కాగా, రేగులు గ్రామానికి చెందిన టీం రన్నరప్‌గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో 234 బెటాలియన్ జి.కంపెనీకి చెందిన అసిస్టెంట్ కమాండెంట్ మేఘ నాయర్, అన్నవరం ఎస్ఐ సాయికుమార్, 234 బెటాలియన్ జి.కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ అనంతరం క్రీడాకారులకు, వాలీబాల్, నెట్, ఇతర క్రీడా సామాగ్రిని అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో అన్నవరం గ్రామానికి చెందిన పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు క్యారం బోర్డ్, చదరంగం క్రీడా సామాగ్రిని అందజేశారు.

## ఘనంగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

యలమంచిలి, నవంబర్ 23 ప్రభాతవార్త



పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని సత్యసాయిబాబా సేవ సమితి కన్వీనర్ తెలిపారు. బుధవారం ఉదయం 5గం.లకు సుప్రభాతం అనంతరం పట్టణంలోని పురవీధుల్లో నగర సంకీర్తన జరిగింది. ఉదయం గం.8:30లకు సాయిబాబా వేదమంత్రాలతో పతాకావిష్కరణ చేసి భజన మందిరం వద్ద వ్రతాలు చేశారు. అనంతరం మహా నారాయణ సేవ, సాయంత్రం ఐదు గంటలకు భజన, ఝూలా ఉత్సవం నిర్వహించారు. సత్యసాయి బాబా పల్లకి సేవ ఊరేగింపుగా భజన కీర్తనలు ఆలపిస్తూ పట్టణంలోని పురవీధుల్లో బాబా వారి చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు





ఎస్.రాయవరం, నవంబర్ 23, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గెడ్డపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుని గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాల అమలుపై స్థానిక నాయకులను అధికార్లను వివరాలు కనుగొన్నారు. పథకాలు, అభివృద్ధి పనులపై ఎటువంటి జాప్యం, నిర్లక్ష్యం సహించనని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా పనిచేయాలని సూచించారు. కుల మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ ఫలాలు అందచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో సంక్షేమ పథకాలు

జి.మాడుగుల, నవంబర్ 23 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం భీరం పంచాయితీ అనర్భ గ్రామంలో పర్యటించిన జి.మాడుగుల మండల వైసీపీ నాయకులు, సోమవారం జి.మాడుగుల మండల టీడీపీ నాయకులు ఏర్పాటు చేసుకొన్న కార్యక్రమాన్ని ఖండిస్తూ గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అనర్భ గ్రామస్తులు, మండల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. వైసీపీ సుపరిపాలన చూసి టీడీపీ ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ లో భారీ చేరికలు జరుగుతుంటే అది చూసి టీడీపీ నాయకులు వారి సింపతీ కోసం టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు కండువాలు వేసుకుం టున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతావుంటే అది చూసి ఓర్వలేక టీడీపీ నాయ కులు బురదజల్లే కార్యక్రలు చెయ్యడం విడ్డురంగా ఉందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో వైసీపీ 175స్థానాలు గెలుస్తుందని టీడీపీ నాయకులు చిల్లరి రాజకీయాలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం జన హృదయ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని ప్రాంతాలు కులానికి మతానికి ప్రాంతానికి వర్గానికి పార్టీలకు అతీతంగా సమాన పరిపాలన చేస్తుంటే టీడీపీకి కని పించలేదా అని చిల్లర రాజకీయం అంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. వైస్ ఎంపీపీ కే సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు ఎస్ రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కే రాంబాబు, గెమ్మెలి సర్పంచ్ ఎస్.కొండబాబు లువ్వాసింగి ఎంపిటీసీ జి.సన్యాసిదొర కె.కొడపల్లి సర్పంచ్ ఏం.వెంకటరమణ యువజన అధ్యక్షులు ఎల్ కళ్యాణం వైసీపీ నాయకులు అంద్రయ్య ప్రశాంత్ ప్రకాష్ నాయుడు సోషల్ మీడియా లక్ష్మణ్ బాలన్న శ్రీను నారాయణ గోపాల్ వర లక్ష్మి పండు నాయుడు అనర్భ గ్రామం వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణ మూర్తి సీనియర్ నాయకులు రాంబాబు గ్రామ పెద్దలు కర్రన్న వార్డు సభ్యురాలు వింజమ్మ లక్ష్మి పోతురాజు గ్రామస్తులు యువకులు మహిళామణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు

### సర్పంచ్ దోరబాబు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన



కె.కోటపాడు నవంబర్ 23 ప్రభాతవార్త

సత్య సాయి బాబా 97వ జన్మదిన వేడుకలు మండలంలోని లంక వానిపాలెం గ్రామ సర్పంచి వేచలపు దొరబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామి వారి నగర సంకీర్తన ప్రారంభం అయ్యి శ్రీ భగవాన్ సత్య సాయిబాబా వారి వ్రతాలతో కోలాటాల నడుమ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నము 12 గంటల నుంచి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు చిడతలు, భజనలు, కోలాటాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్వామివారి నూతన ఆలయం నిర్మాణం కొరకు నిర్మాణం కొరకు సర్పంచ్‌తో పాటు అనేకమంది దాతలు విరాళాలు అందజేశారు. కె.కోటపాడు మండల కోఆర్డినేటర్ కోరుపోలు స్వామి నాయుడు, యూత్ ఆర్గనైజర్ కిలాడి రామకృష్ణ, యూత్ సహాయ కోఆర్డినేటర్ కిలాడి కృష్ణ, భజన మండలి కోఆర్డినేటర్ గోరిపాటి రామయూత్ సభ్యులు సాయి బాబా అభిమానులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

యలమంచిలి, నవంబర్ 23 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి శ్రీరామ్ నగర్ కాలనీలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి. రమణమూర్తి రాజు(కన్నబాబు) ప్రతీ ఇంటికి వెళ్తూ అక్కడున్న లబ్ధిదారులను సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకుని ప్రజలు చెప్పినటువంటి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి వైస్ చైర్మన్‌లు నాగేశ్వరరావు, గుప్తా, ఎంపిపి గోవింద్, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్యదొర, కౌన్సిలర్లు చిన్నమ్మలు, సత్తిబాబు, వెంకట్, అచ్యుతరావు, మున్సిపల్ ఆర్వో నీలిమ, టిపిఓ శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు సేనాపతి రాము, కుమార్, శివ, డాక్టర్ త్రినాధ్, కొండబాబు, రమణ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జరుగబోయే పాదయాత్రకు అందరూ కృషి చేయాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, నవంబర్ 23 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ దేశంలో చేస్తున్న అక్రమాలు, ఆర్థిక విధానాలను తరిమికొట్టాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ తెలిపారు. బుధవారం నగరంలోని రైల్వే న్యూ కాలనీ దగ్గర సింకా గ్రాండ్ హోటల్‌లో కాంగ్రెస్ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు మాట్లాడుతూ జోడో యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనంతపూర్ నుండి శ్రీకాకుళం వరకు పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించుకుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ రైల్వే జోను, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని అజెండాతో అన్ని జిల్లాల్లో పాదయాత్ర చేపడుతున్నామని వెల్లడించారు. పిసిసి అధ్యక్షులు ఆదేశానుసారం రాష్ట్రంలో పాదయాత్ర అనంతపూర్ నుండి శ్రీకాకుళం వరకు విజయవంతం కావడానికి ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ వంతు కృషి చేస్తామని మూల వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ రుద్రరాజ, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఛైర్మన్ వినయ్‌కుమార్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఎ.నారాయణరావు, ట్రైనింగ్ సెల్ చైర్మన్ దోల శ్రీనివాస్, నగరకాంగ్రెస్ అధ్యక్షులు గొంప గోవిందరాజు పాల్గొన్నారు.

## ఈకో టూరిజం ఏర్పాటుకు పిసిసిఎఫ్ స్థల పరిశీలన

అరకులోయ నవంబర్ 23 ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రమైన అరకులోయ నియోజకవర్గ పరిధిలో ఈకో టూరిజం ఏర్పాటుకు అటవీ శాఖకు చెందిన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి (హెచ్‌ఓఎఫ్‌ఎఫ్) గుంటూరు, మధుసూదన రెడ్డి అరకులోయకు చేరుకొని స్థల పరిశీలన చేశారు. దీనిలో భాగంగా అరకు అటవీశాఖ పరిధిలోకి వచ్చే అంజోడా ప్లాంటేషన్ ఫారంను విశాఖ సిసిఎఫ్ రామ్మోహనరావు, పాడేరు డిఎఫ్ఓ కే.వినోద్ కుమార్, విశాఖ డిఎఫ్ఓ, అరకు అటవీ రేంజ్ అధికారి పి.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. బుధవారం అటవీ రేంజ్ అధికారి పి.శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ అరకులోయకు విచ్చేసిన పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డికి అరకులోయ అటవీ రేంజ్ కార్యాలయం వద్ద పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డికి అధికారులతో కలిసి ఘన స్వాగతం పలికామన్నారు. అరకు పర్యటనలో భాగంగా పిసిసిఎఫ్ అటవీ రేంజ్ కార్యాలయం మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అరకు సిఐ జీడి బాబుకు ఘన సన్మానం

అరకులోయ, నవంబర్ 23 ప్రభాతవార్త



నిరంతరం ప్రజల కోసం రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబుకు ఇటు ప్రజల నుండి అటు ప్రజాప్రతినిధుల నుండి ప్రశంసలు అందుతున్నాయి. అరకు సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు విధి నిర్వహణలో ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించి, సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ అందరి మన్ననలను అందుకుంటున్నారు. అరకులోయ, డుంబ్రి గుడ మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, సిఐ జిడి బాబు సేవ కార్యక్రమాలను, చిత్త శుద్ధితో నిర్వహిస్తున్న విధులను తెలుసుకొని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో కలిసి ప్రత్యేకంగా సిఐను అభినందిస్తూ ఘనంగా సన్మానిం చారు. అలాగే సర్పంచులు ప్రజాప్రతినిధులు కూడా సిఐని ఘనంగా సన్మానించారు.

## ఎస్బి ఏడీసీపీ ఆనందరెడ్డికి డీసీపీ-2గా పోస్టింగ్

### -ఈ మధ్యనే నాన్ కేడర్ ఎస్పీగా పదోన్నతి -డైనమిక్ పోలీస్ అధికారిగా ఖ్యాతి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్రంలోని 22 మంది సివిల్ అడిషనల్ ఎస్పీలకు నాన్ కేడర్ ఎస్పీలుగా ఈ నెల జులై 27న పదోన్నతులు కల్పిస్తూ హెూంశాఖ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారందరికీ పోస్టింగ్‌లు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతుల ప్యానెల్‌లో ఉన్న వారిలో విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీగా విధులు నిర్వర్తిస్తున్న కె.ఆనందరెడ్డి ఒకరు. నాన్ కేడర్ ఎస్పీల పోస్టింగ్‌లలో భాగంగా ఎస్బి ఏడిసిపి ఆనందరెడ్డిని విశాఖ నగర డీసీపీ-2గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 1996 బ్యాచ్‌కు చెందిన ఆనందరెడ్డి గతంలో విశాఖ నగరంలోని టాస్క్ ఫోర్స్, మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన అనుభవంతో పాటుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏడిసిపిగా ఉంటూనే టాస్క్ ఫోర్స్ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ తనదైన శైలిలో సేవలు అందించిన డైనమిక్ పోలీస్ అధికారిగా ఖ్యాతి పొందారు.

## రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులుగా లక్ష్మి



ఆనందపురం నవంబర్ 23, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులుగా మండలంలోని గంభీరం సర్పంచ్ వానపల్లిలక్ష్మి ఎన్నికయ్యారు. ఈనెల 17, 18, 19 తేదీలలో విజయవాడలో బాలోత్స భవనంలో రాష్ట్ర స్థాయి సర్పంచుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది సర్పంచులు పాల్గొన్నారు. వైసిపి పార్టీ నుండి గెలుపొందిన 80 శాతం సర్పంచులు కాగా టిడిపి నుండి 18% ఇతర పార్టీల నుండి రెండు శాతం సర్పంచ్‌లుగా గెలుపొందారు. అయినా టిడిపి పార్టీ సర్పంచ్ వానపల్లి లక్ష్మిని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మి భర్త వానపల్లి ముత్యాలరావు (ఈశ్వర్ రావు) 2006 నుండి 2011 వరకు రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. సర్పంచుల సమస్యలు హక్కులపై వానపల్లికి విశేషమైన అనుభవం ఉండడంతో వానపల్లి లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తొలగించిన వ్యాపార సముదాయాన్ని వెంటనే పునరుద్ధరించాలి

### భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



ఆనందపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

వేములవలస కూడలిలో తొలగించిన వ్యాపార సముదాయాన్ని వెంటనే పునరుదించి వ్యాపారస్తులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కోరాడ రాజ బాబు జాయింట్ కలెక్టర్‌కు వ్యాపారస్తులు తరఫున తెలియజేశారు. బుధవారం జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ గేమ్ రూల్స్ కూడలిలో మౌలిక వస్తువులను పరిశీలించారు. ఇక్కడకు చేరుకున్న రాజబాబు మాట్లాడుతూ హైవే ఇస్తున్న భాగంగా కోడలు వ్యాపారస్తుల షాపులను తొలగించారన్నారు. తొలగించిన వ్యాపారస్తులకు అనుకూలమైన చోట స్థలాలు ఇవ్వాలన్నారు. కూడలిలో ట్రాఫిక్కు సమస్యగా ఉన్నదని గ్రామస్తులు వ్యాపారస్తులు రోడ్లు దాటడానికి పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఉన్నటువంటి బస్ కాంప్లెక్స్ ను తిరిగి పునరుద్ధరించాలని, పెందుర్తి రోడ్డు నుండి మండల ఆఫీసు రోడ్డుకి మధ్యలో జనాలు రోడ్డు దాటడానికి వీలుగా ఫుట్పాత్ నిర్మాణం చెయ్యాలన్నారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆదర్శ్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

భీమునిపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త



గత 40 రోజుల క్రితం రెండో వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ప్రతి గడపకు వచ్చి నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఆ రోజు ప్రజల తెలిపిన అభ్యర్థన మేరకు రెండు ప్రధానంగా ఉన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అవంతి శ్రీనివాస్ హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ.20 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ 15, 20 సంవత్సరాల నుండి ఉండిపోయిన సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని, అభివృద్ధి చెయ్యడానికి కావాల్సింది పెద్ద వయస్సు, అనుభవం కాదని, పెద్ద మనస్సు ఉండాలని, చెప్పిన వెంటనే పనులు పూర్తి చెయ్యడం అనేది సినిమాల్లో జరుగుతుందని కానీ నిజ జీవితంలో చేసి చూపిస్తున్నామని తెలిపారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్నపుడు 5సం.ల్లో రూ.4 కోట్లు అభివృద్ధి పనులు, చెయ్యలేకపోయాం అని అందుకే ముందు చూపుతో భీమిలి మున్సిపాలిటీని గ్రేటర్ విశాఖలో విలీనం చేశామని అందువలనే 3 సం.రాల్లో సుమారు 1,2,3,4 వార్డుల్లో సుమారు రూ.24 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ పరిష్కార మార్గాలను చూపుతున్న అవంతికి స్థానిక ప్రజలు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూరినారాయణ, వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చిప్పాడ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు బింగి హరికిరణ్ రెడ్డి, సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ శరగడ నాగిరెడ్డి, బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు, బిసి సెల్ సెక్రటరీ తెడ్లపు అప్పలరాజు, విద్యార్థి విభాగ నాయకుడు నమ్మి లక్ష్మణ్, వార్డు వైస్ ప్రెసిడెంట్ శరగడ శివంజనేయ రెడ్డి, నందిక రమణ, డబిరు ప్రశాంతి, సీనియర్ నాయకులు చిల్ల గణేష్ రెడ్డి, చిల్ల సూరినారాయణ, శీరపు శ్రీరాములు, ఎరుసు అప్పారావు, చెట్ల నర్సి, శరగడ నాగిరెడ్డి, మహిళా ప్రెసిడెంట్ చిల్ల ప్రమీల, దుర్రి రామాయమ్మ, మద్ది లక్ష్మి, వార్డు వాలంటీర్స్, సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం చిట్టివలస జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో రూ.1కోటి 20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కార్పొరేటర్ అక్రమాని పద్మావతి, అక్రమాని రామునాయుడు, హెచ్.ఎమ్.రాణి, ఉపాధ్యాయులు పి.లక్ష్మి, ఎస్.పద్మావతి, నాయకులు కొప్పల కృష్ణారావు, ఉప్పాడ నాగేశ్వరరావు, పంద్రి విజయ్, ఏ.చినబాబు, ఏ.ఎమ్.సి. చైర్మన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అవంతి



భీమునిపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

భీమిలి జీవియంసి 1,2,3వార్డుల పరిధిలో గల కే.నగరప్పాలెం, నల్లమారమ్మ గుడి నుండి గంగడిపాలెం వరకు సాధారణ నిధులు రూ.44.60 లక్షల సిసి రోడ్డు, కాలువల నిర్మాణం కోసం కాపులుప్పాడ సచివాలయ పరిధిలో కొండపేట-గొల్లల పాలెం - ఎస్.సి. కోలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీలకు గానూ రూ.20లక్షలు పైపు లైనులు పునర్ధరించి నీటి సరఫరా అభివృద్ధి చేయు నిమిత్తం కె.నగరపాలెం-2 సచివాలయ పరిధిలో గొల్లల తిమ్మాపురం - రెడ్డిల తిమ్మాపురం -చిన మంగమారిపేట - రామాద్రి కోలనీ - నరసింహ నగర్ ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలకు గానూ రూ.17.85 లక్షలు నిధులతో పైపు లైనులు పునర్ధరించి నీటి సరఫరా అభివృద్ధి చేయు నిమిత్తం నిధులు రూ.20 లక్షలు వ్యయంతో సీసీ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా శంకుస్థాపనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆలోచన నియోజకవర్గంలో ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులు పరిష్కారం చేయవలసిన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని గుర్తించడమే అని ఇది సుపరిపాలనకు వినూత్న శ్రీకారం అని దీని వలన ఎంఎల్ఏలు ప్రజల్లోకి నేరుగా వెళ్ళి పర్యవేక్షణలో వారితో మమేకమవ్వడం కోసమే అని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయడం చాలా సంతోషంగా ఉందని భీమిలి నియోజకవర్గంని మంచి అభివృద్ధి నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు- జీవీఎంసీ 4వ వార్డు కార్పొరేటర్ దౌవులపల్లి కొండబాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు సింగన్న, టీ అప్పన్న, నల్ల బాబు, ఇన్‌చార్జ్ ముతంశెట్టి మహేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి కంచర్ల విరాళం

ఆరిలోవ, నవంబర్ 23, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు విశాలాక్షినగర్ శ్రీ భక్తతుకారం ఆలయంలో శ్రీ అయ్యప్ప మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి బుధవారం ఉపకార్ సేవా సంస్థ, ఎస్ఎస్ఎల్ క్రియేషన్స్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు 20 బస్తాల బియ్యం బ్యాగులు విరాళంగా అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సినీ హీరో కంచర్ల ఉపేంద్ర హాజరయ్యారు. గురుస్వాములు ఉపేంద్రకు పూలమాలలతో శాలువ



కప్పి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వాములకు ఆయన చేతుల మీదుగా ప్రసాదం వితరణ చేశారు. అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని, ఎంతో నియమనిష్టాలతో కూడిన దీక్ష అయ్యప్ప దీక్షని, దీక్ష చేపట్టిన స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం అందులో నేను పాల్గొనడం అయ్యప్ప స్వామికి సేవ చేసినట్టేనని ఉపేంద్ర అన్నారు. ఎంతోమంది అయ్యప్ప భక్తులకు, భవానీలకు ప్రసాదం అందిస్తున్న అయ్యప్ప మిత్ర బృందం సభ్యులకు ప్రత్యేక దన్యవాదాములు తెలిపారు.

## భూ ఆక్రమణలు జరగకుండా మండలాన్ని కాపాడండి

### తహశీల్దార్‌కు వైకాపా రాష్ట్ర నాయకులు వీసం వినతి



నక్కపల్లి,నవంబర్23,ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని కొంతమంది దళారుల ప్రమేయంతో భూముల రికార్డులు తారుమారు అవుతున్నాయని, ఆ పరిస్థితుల నుంచి నక్కపల్లి మండలాన్ని కాపాడాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ బుధవారం వినతిపత్రం అందజేశారు. నక్కపల్లి మండలంలోని కొన్ని పంచాయితీలకు సంబంధించిన భూముల రికార్డులు తారుమారు జరుగుతున్నాయని, దీనివలన నష్టం జరిగే ప్రమాదం ఉందని తహశీల్దార్‌కు వివరించారు. చీడిక రెవెన్యూ పరిధిలో బినామీ భూములకు సంబంధించిన సర్వేనెంబరు 2, 3/1, 10/1, 19/1 , 20/2, 22/3 లకు చెందిన 80 ఎకరాలు చందనాడ గ్రామ పంచాయితీ పరిధిలో 125/5లో 74ఎకరాలు సర్వేనెంబరు 60లో 10 ఎకరాలు సర్వేనెంబరు 138లో 14.10 ఎకరాలు 37 సర్వేనెంబరులో 39/40 ఎకరాలు, 135/1లో 28/38 ఎకరాలు, డిఎల్‌పురంలో 189 సర్వేనెంబరులో ఉన్న 50 ఎకరాలు దీనికి సంబంధించిన భూమికి చెందిన సర్వేనెంబరులు 193,194,195 గా రికార్డుల్లో మార్చేస్తున్నారని, ఇలా కొంతమంది దళారులు ప్రమేయంతో రికార్డులు మారుతున్నాయని, భూములు అన్యక్రాంతం అవుతున్నాయని తహశీల్దార్‌కు వివరించారు. ఇటువంటి వాటిపై తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వీసం తహశీల్దార్‌ను కోరారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి పూర్తిస్థాయిలో విచారణ చేస్తానని చెప్పారు. అనంతరం వీసం రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ, జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోకపోతే తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

నక్కపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త



సత్యసాయిబాబా 97వ జన్మదినం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కొత్తా భగవాన్ ఇంటివద్ద ఉన్న పీఠం వద్ద నిర్వహించారు. నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన జన్మదినోత్సవ కార్యక్రమాలో భాగంగా ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ సి. హెచ్. ఆర్. ఎస్. ఎన్. రాజు(పెంకుల రాజు), చేతులమీదుగా ఆయన సహకారంతో 97 మందికి ఈ దుప్పట్లును పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బాబా జన్మదిన వేడుకలు

### - తరలివచ్చిన భక్తులు -భారీగా అన్నసమారాధన



నక్కపల్లి, నవంబర్23,ప్రభాతవార్త

సత్యసాయిబాబా 97వ జన్మదినం సందర్భంగా నక్కపల్లి సత్యసాయిబాబా భజనమండలి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. భజనమండలి సభ్యులు, మహిళలు తెల్లవారు ఝామున పురవీధుల్లో ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తణ నిర్వహించారు. కొత్తా భగవాన్ ఇంటివద్ద ఉన్న బాబా వారి సన్నిధిలో నామసంకీర్తణ అనంతరం ఉంజల్‌సేవ, మహా హారతి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పలు అభిసేకాలు నిర్వహించారు. అనంతరం బాబా విశిష్టతను వివరించారు. ఈమేరకు ఏర్పాటుచేసిన మహా అన్నసమారాధన కార్యక్రమానికి 5వేలమంది వరకు భక్తులు హాజరై, స్వామివారిప్రసాదాలు స్వీకరించారు. నక్కపల్లి భజనమండలి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, భజన మండలి సభ్యులు, పురోహితులు, హాజరయ్యారు.







## పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం

విశాఖపట్నం, నవంబర్ 23 ప్రభాతవార్త

పెయిరింగ్ రైలు అందుబాటులో లేనందున పలు రైళ్లు రద్దు చేయాబడినవని మరికొన్ని రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు. భద్రక్-కపిలాస్ రోడ్డు సెక్షన్‌లోని కొరేయి స్టేషన్ సమీపంలో ఖాళీ గూడ్స్ రైలు పట్టాలు తప్పిన కారణంగా, కొన్ని రైళ్లు రద్దు చేయబడ్డాయని వాటిలో తాంబరంనుంచి బయలు దేరు రైలు నెం. 22842 తాంబరం- సంత్రాగచ్చి అంత్యోదయ ఎక్స్‌ప్రెస్, ఎస్ఎంవి బెంగళూరు నుంచి బయలుదేరు రైలు నెం.12864 ఎస్ఎంవి బెంగళూరుహౌరా ఎక్స్‌ప్రెస్ 10.35.గం.కు బదులుగా 12గం.కు తిరిగి షెడ్యూల్ చేయబడిందని ఆయన తెలిపారు.

## సీఎం జగన్‌కు ఘన స్వాగతం

7వ పేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక విమానంలో శ్రీకాకుళం జిల్లాకి వెళ్లారు. ఆయనతో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ, పొలిటికల్ సెక్రటరీ ముత్యాలరాజు కూడా వెళ్లారు.

**విజయవాడకు తిరిగిపయనం**

శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట పర్యటను ముగించుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి మధ్యాహ్నం 2.40 గంటలకు విశాఖ విమానాశ్రయంనకు చేరుకున్నారు. అనంతరం విశాఖ నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో తిరిగి పయనమయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో పాటు ఉన్నతాధికారులు కూడా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## మూడేళ్ళ క్రితం ప్రారంభించిన డ్రామాను..

## రక్తి కట్టించలేకపోతున్నారు 'చంద్రయ్యా!'

7వ పేజీ తరువాయి

మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ గోలను ప్రజలు సహించలేదన్నారు. చంద్రబాబు బృందం వేస్తున్నది అసత్యాల వీధి బాగోతం అని తేల్చేశారు తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికలు ఏడాదిన్నర దూరంలో ఉండడంతో బాబు ఒడిలోని మీడియా మళ్లీ 'కంపెనీలను సర్కారు తరిమేస్తోంది' అంటూ 2019 నవంబర్‌లో మొదలు పెట్టిన ట్వీట్టర్ దుష్ప్రచారం గుర్తుకొచ్చేలా పత్రికల్లో కథలు వండిపోస్తోందని చెప్పారు. సామాన్య ప్రజలకు ఉపాధి, ఉద్యోగాలకు అవకాశం ఇచ్చే కంపెనీలను సాగనంపినా, అసలు ఇంకా రాని వాటిని అడుగుపెట్టనీయకపోయినా ఆయా సంస్థల యాజమానులు నోళ్ళు మూసుకోరు, వందలాది కంపెనీల పేరు చెప్పి ప్రజాధనం దోచుకున్న పాపానికి 2004 ఏప్రిల్, మే ఎన్నికల్లో బాబు టీడీపీని రికార్డు స్థాయిలో అత్యంత తక్కు సీట్లకు (294కు 47 మాత్రమే) జనం కుదించారన్నారు. తర్వాత 15 ఏళ్ళకు నవ్యాంధ్ర ప్రజలు 23 స్థానాలకు పచ్చపార్టీని పరిమితం చేశారన్నారు. ఇంత జరిగినా మళ్లీ మూడు సంవత్సరాల క్రితం మొదలెట్టిన అబద్ధాల డ్రామాకు తెరతీస్తే, దాన్ని చూసే ప్రేక్షకులు కాని, టీడీపీ నేతలు మాటలు నమ్మే ఓటర్లు కానీ ఉండరని చెప్పారు. భారత రాజ్యాంగం ప్రకారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధంగా పెట్టుబడులు పెట్టేందుకు వచ్చి, ఉత్పత్తి ప్రారంభించేందుకు సంసిద్ధమయ్యే ఏ వ్యాపార సంస్థనూ సాగనపదనీ, దగ్గరుండి ప్రోత్సహిస్తోందని, గత మూడున్నరేళ్ళ అనుభవం చెబుతుందన్నారు. ఏపీలో ఇప్పుడు వ్యాపారం చేయడం అత్యంత సులవైన కార్యకలాపమని కూడా అంతర్జాతీయ వ్యాపార పరిస్థితుల పరిశీలన సంస్థలు తేల్చిచెబుతున్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్ విషయంలో ఏపీ ముందు వరుసలో వుందన్నారు. చంద్రబాబుకు ఏపీ ఓటర్లు 2024లో 'గుడ్ బై ఫరెవర్, అన్నయ్యా' అని చెప్పేందుకు సిద్ధమవుతున్నారని విజయసాయిరెడ్డి వెల్లడించారు.

## వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా పంచకర్ల రమేష్‌బాబు!

7వ పేజీ తరువాయి

ప్రస్తుతం కొత్త అధ్యక్షులను నియామకం చేసినట్టు తెలుస్తోంది. మంత్రి పదవి నుంచి తప్పించిన అనంతరం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా వైఎస్సార్‌సీపీ అధిష్టానం నియామకం చేసింది. దాదాపు ఏడాది కాకముందే ముత్తంశెట్టిని తప్పించి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబును ఆ పార్టీ నాయకత్వం నియామకం చేసింది. పంచకర్ల రమేష్ కూడా ముత్తంశెట్టి సామాజికవర్గానికి చెందిన వారే. కాగా, పంచకర్ల రమేష్‌బాబు 2009లో పెందుర్తి ఎమ్మెల్యేగా పీఆర్పీ తరుపున విజయం సాధించారు. 2014లో యలమంచిలి నుంచి ఎమ్మెల్యేగా రెండోసారి టీడీపీ తరుపున విజయం సాధించారు.

## అభిరుచులలో రారాజు స్టాంపుల సేకరణ

### యువతను జ్ఞానం, ఆనందాన్ని అన్వేషించేలా ప్రేరేపించాలి

### ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం

అభిరుచులలో రారాజు స్టాంపుల సేకరణ అని, యువతను జ్ఞానం, ఆనందాన్ని అన్వేషించేలా పేరేపించాలని ఆంధ్రాయూనివర్సిటీ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఏపీ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్(ఎపెక్స్-2022) పోటీలు బుధవారం సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాల ద్వారా యువత మరింత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖలో ఎగ్జిబిషన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఏడాది ఆంధ్రా యూనివర్సిటీ వతాబ్ది ఉత్సవాలకు పోస్టల్ స్టాంపును విడుదల చేసే అవకాశాలను పరిశీలించాలని తపాలా శాఖను కోరారు. రాష్ట్ర పోస్టు మాస్టర్ జనరల్ డిఎస్‌విఆర్ మూర్తి మాట్లాడుతూ 8 ఏళ్ళ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ నిర్వహించే గొప్ప అవకాశం కలిగిందన్నారు. బుధవారం నుంచి శుక్రవారం వరకూ మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఇది నిజంగా ఏపీ ప్రజలకు ముఖ్యంగా విశాఖలోని విద్యార్థినీ విద్యార్థులకు వరమన్నారు. విశాఖ ప్రజలు ఎగ్జిబిషన్‌న్ను సందర్శించి వివిధ ఇతివృత్తాలను అధ్యయం చేయడంలో సహాయపడే వివిధ పోస్టల్ స్టాంపులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ హెచ్‌పిసిఎల్ సీనియర్ మేనేజర్ కె.రాజకిరణ్‌కుమార్, విజయవాడ పోస్టల్ డైరెక్టర్ ఆదిత్య కుమార్‌నాయక్, విశాఖ, కర్నూలు రీజియన్ల పోస్టల్ డైరెక్టర్ జగదీష్ పాయ్, అపెక్స్-2022 స్పెషల్ జ్యూరీ సభ్యులు వి.రోజ్‌మేరీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫిలాటెలిస్ట్‌లు, వివిశా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కోట్లు విలువచేసే ఇరిగేషన్ స్థలం ఆక్రమణ!

7వ పేజీ తరువాయి

కొత్తఆక్రమణలకు తెరలేపారు. స్థానిక షుగర్‌ఫ్యాక్టరీ సమీపంలోగల భూమి ఆనకట్టకు వెళ్ళేదారికి సంభందించి ఇరిగేషన్ భూమి ఉంది. అయితే ఈ భూమిని ఇటీవల కొంతమంది ఆక్రమణదారులు చదునుచేసి చుట్టూ కంచెవేసి లోపల పాకవేసారు. ప్రస్తుతం కంచెవేసిన ఈ ఆక్రమణదారులు కొద్దిరోజులు అధికారుల దృష్టి మళ్ళించి ఏకంగా చుట్టూ గోడకడతారనడంలో ఎటువంటి సందేహం లేదు. అదేజరిగితే ఈ భూమి ఆనకట్టకు వెళ్ళేందుకు కాళ్ళతో నడిచివెళ్ళే రహదారి మార్గం మినహా ఎలాంటి వాహనాలు వెళ్ళడానికి అవకాశం ఉండదు. ఇరిగేషన్ అధికారులు మేలుకోకపోతే ఈభూమి అంతా అంతా ఆక్రమణారుల కభందహస్థాల్లో చిక్కుకునే అవకాశం ఉంది. కోట్లువిలువచేసే సుమారు 40సెంట్లు భూమి ఆక్రమణలకు గురైనట్లు తెలిసింది. ఇరిగేషన్ అధికారులు మేల్కొని ఇప్పుడిప్పుడే ఆక్రమణలకు పాల్పడుతున్న ఆక్రమణ దారులను ఆస్థలంనుండి తరిమికొట్టి ఆ స్థలాన్ని స్వాధీనంచేసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ ఆక్రమణదారులకు కొంతమంది అధికారపార్టీనేతలు సహకరిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ఇరిగేషన్ ఏఈ లోకేష్‌ను వివరణ కోరగా భూమి ఆనకట్ట వద్ద స్థలం ఆక్రమణకు గురైన విషయం తమదృష్టికి వచ్చిందని ఈఆక్రమణపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు పిర్యాదుచేసినట్లు తెలియచేసారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

నక్కపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త:



మండలంలోని ప్రతిష ఆత్మకంగా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై నర్సీపట్నం డివిజనల్ డవలెప్‌మెంట్ అధికారి ఎం.ఉదయ్‌శ్రీ బుధవారం సమీక్షించారు. ఎండిఓ దెందుకూరి సీతా రామరాజు మండలంలో జరుగుతున్న జగనన్న గృహనిర్మాణాలు, రైతు భరోసాకేంద్రాలు, నాడు - నేడు, సచివాలయాల భవనాల నిర్మాణాలపై పూర్తిస్థాయి వివరాలను ఆమెకు వివరించారు. అనంతరం డిఎల్‌డిఓ మండలంలోని దోసల పాడు సచివాలయాన్ని తనిఖీ చేశారు. నిర్మాణం జరుగుతున్న సచివాలయ భవనాన్ని వాలంటీర్లకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు పంచాయితీ కార్యదర్శులు పి.వి.పి. రాజశేఖర్, కిరణ్, అప్పలరాజులు ఉన్నారు.







## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కుచట్టం -2005ను పక్కాగా అమలు చేయాలి

### రాష్ట్ర సమాచార కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సామాచార హక్కు చట్టం 2005ను ఖచ్చితంగాఅమలు చేయాలని రాష్ట్ర సమాచార కమిషన్ ఉల్చల హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సింహాచలం వరహానరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 అమలు తీరును పర్యవేక్షించేందుకు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆనందపురం ఎమ్మార్వో కార్యాలయాన్ని, భీమిలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయాన్ని, జిల్లా పరిషత్ కార్యాలయాన్ని, మహారాణిపేట ఎమ్మార్వో ఆఫీసు, జీవీఎంసీ జోన్-4 కార్యాలయాల్లో ఆర్టీఐ రికార్డులున పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సమాచార హక్కుచట్టం రికార్డులను, అదేవిధంగా బోర్డులను, సిటిజన్ సర్వీసు చార్టులను పరిశీలించారు.



## క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో గాయత్రీ విద్యార్థుల భాగస్వామ్యం

పియంపాలెం నవంబర్ 23 ప్రభాతవార్త




ఎంవీపీ నందు గల గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ,పీజీ కళాశాల ప్రాంగణంలో జాతీయ విద్యా విధానం ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి రూపొందించిన వివిధ రకములైన క్రీడా సాహితి సాంస్కృతిక కార్యకలాపములను చేపట్టింది. వీటిలో 5వ సెమిస్టర్ విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాకప్రావీణ్యము, రంగవల్లికలు, సోలో సింగింగ్ ఇత్యాది సాహిత్యము తదితర అంశాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు విద్యా సంబందిత నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి అవకాశం లభించింది. కళాశాలలో క్రీడా సాహితి సాంస్కృతిక సంబందమైన పీటీలు నిర్వహించుటకు ప్రభుత్వ విద్యావిదానం కీలక పాత్ర వహించడం హర్షింప దగిన అంశమని కళాశాల ప్రిన్సిపాల్ రాజన్, డైరెక్టర్ ఆనంద్ అయ్యగారి పేర్కొన్నారు.

## జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ సమీక్ష



పియంపాలెం నవంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర టీడీపీ పార్టీ నుండి వచ్చిన రాబిన్ శర్మ, విశాఖ పార్లమెంట్ బృందం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఇదేంకర్మ మన రాష్ట్రానికి పై నారా చంద్రబాబునాయుడు నవంబర్ 19న లాంచ్ చేసిన విషయాలు అన్ని వీడియో ద్వారా మీటింగ్‌కు వచ్చిన భీమిలి నియోజకవర్గం, గాజువాక నియోజక వర్గం, శృంగవరపుకోట నియోజకవర్గం పోలింగ్ బూత్స్, క్లస్టర్ ఇంచార్జులు యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు నియోజకవర్గ ముఖ్య నాయకులతో చెప్పి భోదన చేస్తూ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. డిశంబర్ 1 వ తేదీ నుండి ఇంటి. ఇంటికి తిరిగి ప్రజలు ఈ ప్రస్తుత గవర్నమెంట్‌లో పడుతున్న కష్టాలు, నష్టాలు పేపర్ ద్వారా తెలుసుకుంటూ అవి తిరిగి వాట్సాప్ ద్వారా నియోజవర్గనాకి తదుపరి రాష్ట్ర టీడీపీ ఆఫీస్‌లకు చేరవేయాని ఆ కష్టాలను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక అసెంబ్లీ టీడీపీ ఇంచార్జి, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, శృంగవరపుకోట నియోజకవర్గం ఇచార్జి కోళ్లలలితాకుమారి, ఎంఎల్సీ దువ్వారపురామారావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ అభ్యర్థి గాదు చిన్నికుమారి లక్ష్మీ, గంటానూకరాజు, కార్పొరేటర్ వరాహ నరసింహం, ఆనద్దబాబు గొల్లంగి, దాసరి శ్రీనివాసరావు, పిల్లా వెంటకరావు, నాగోతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో టీడీపీ కనుమరుగు ఖాయం



ముంచంగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో టీడీపీ పార్టీ భవిష్యత్తులో కనుమరుగు అవ్వడం ఖాయమని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల పెదగూడ పంచాయితీ కేంద్రంతో పాటు పసన గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ తమర్బ నారాయణ, ఉప సర్పంచ్ కవెర్ల హరిప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ మేడ కర్రిబుడ్డి, వార్డు మెంబర్లు చిట్టపులి నాగేష్ పడాల్, దూరియా నిర్మల, టీడీపీ ముఖ్య నేతలు మాధవరావు, అప్పన్న, సింహాచలం గున్నయ్య, కర్రిబాబు, సుందరరావు, అప్పారావు, హరి, సోమేష్, హరికృష్ణల 28 కుటుంబాలకు చెందిన 98 మంది ఆ పంచాయితీ ఎంపీటీసీ సభ్యులు తమర్బ గణపతి సమక్షంలో బుధవారం వైసీపీలోకి చేరారు. అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలు పార్టీ కండువా వేసి వైసీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి జగనన్న సంక్షేమ పాలన చూసి పార్టీలో చేరామని, పార్టీలో చేరిన టీడీపీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్రలు మాట్లాడుతూ జగనన్న పాలనకు ఆకర్షితులై, టీడీపీ అధినేత చంద్రబాబు కుటిల రాజకీయాలు చూడలేక, వైసీపీలోకి చేరికలు అధికమవుతున్నాయని, భవిష్యత్తులో మన్యంలో టీడీపీ కనుమరుగు అవడం ఖాయమని, 2024లో 175 స్థానాలు వైసీపీ కైవసం చేసుకోవడం తథ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్ మండి బాబూరావు, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, వైసీపీ మండల నేతలు జెవివిఎన్ మూర్తి, శంకర్, దాసు, పులిరాజు, వెంకట్ మత్స్యలింగం, సమ్మయ్య, పిత్‌బాష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారపురంలో పాఠశాల పున:ప్రారంభం

గొలుగొండ నవంబర్ 23 ,ప్రభాతవార్త



సిహెచ్ నాగాపురం పంచాయితీ శివారు కుమార పురంలో ప్రాథమికోన్నత పాఠశాల పునర్‌ప్రారంభాని సర్పంచ్ యలమంచిలి రఘు రాచంద్రరావు స్దిద్దం చేస్తున్నారు. 2015లో పాఠశాలల రేషనైజేషన్‌లో భాగంగా ఈ పాఠశాలను మూసివేసారు. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ గ్రామం పిల్లలు నాగాపురంలో ఉన్న పాఠశాలకు పంపిస్తున్నారు. గ్రామం నుండి దూరం కాండంతో పిల్లల ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకగణేష్ దృష్టికి తీసుకోని వెళ్ళడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి పాఠశాల పునర్ ప్రారంభానికి అనుమతులు తీసుకోచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. అప్పటి నుండి పాఠశాల అవర్ణ మెత్తం అధ్వాన స్దితిలో ఉండటంతో నేడు వాటిని తోలగించారు. పిల్లలకు సౌకర్యంగా ఉండకుండా తగిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల గదులు కూడా శభ్రపచారు. పునర్ ప్రారంభానికి సహరించిన ఎమ్మెల్యే గణేష్,ఎంపిపి గజ్జలపు మణికుమారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ధానిక నాయుకులు పాల్గోన్నారు.

## విద్యార్థినిపై బీరువా పడడంతో తీవ్ర గాయం

**చింతపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త**

వసతి గృహ విద్యార్థినిపై బీరువా మీద పడడంతో కంఠం మీద తీవ్ర గాయమైంది. జికె వీధి మండలం ఆర్వి నగర్ ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో 3వ తరగతి చదువుతున్న మఠం పల్లవి బుధవారం ఉదయం మంచినీటి కొరకు వెళ్ళింది. ప్రక్కనే ఉన్న బీరువా మీద పడడంతో కంఠం వద్ద తీవ్ర గాయమైంది. 108 అంబులెన్స్‌కి సమాచారం అందించడంతో గాయపడిన విద్యార్థినిని చింతపల్లి ఏపివివిపికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కొరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన విద్యార్థినిని వసతి గృహ నిర్వాహకులు, ఉపాధ్యాయులు కాకుండా కార్మికురాలు తీసుకురావడం ఆ పాఠశాల యాజమాన్య నిర్లక్షానికి నిదర్శనమని స్థానికులు మండి పడుతున్నారు.

## ఎన్ని నిర్బంధాలు వచ్చినా గిరిజన ఉపాధ్యాయుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### యూటీఎఫ్‌ను విమర్శించే నైతిక హక్కు జెఏసి కన్వీనర్ రామారావు దొరకు లేదు: యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు

**పాడేరు, నవంబర్23, ప్రభాతవార్త**

జీవో నెంబర్ 3 రిజర్వేషన్ సాధన ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాలకులు చేస్తున్న కుట్రలో జె.ఏ.సి రామరావు దొర ఒక ఏజెంట్‌గా ఉన్నారనే భావం కలిగేలా రామరావు దొర ప్రకటన ఉందనీ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీ ఉపాధ్యాయులు యూటీఎఫ్ నుంచి బయటకు రావాలనీ జె.ఏ.సి పేరుతో రామరావుదొర చేసిన ప్రకటనపై యూటీఎఫ్‌లో వున్న ఆదివాసీ ఉపాధ్యాయులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన ఉపాధ్యాయుల సర్వీస్ రూల్, ప్రత్యేక డి.ఏ.సి సాధించి, గిరిజన ఉపాధ్యాయుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న యూటీఎఫ్‌ను విమర్శించే నైతిక హక్కు కూడా రామరావు దొరకి లేదన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల విద్య సదస్సు విజయవంతం కావడంతో పాలక వర్గంలో ఉలికిపాటు మొదలైందన్నారు. అధికార పార్టీ నేతల ఆదేశాలతో యూటీఎఫ్‌పై ఆరోపణలు చేయడంతో రామరావుదొర ఎవరి ప్రయోజనాల కోసం ఉన్నారో స్పష్టంగా అర్థమౌతోందని ఆయన ఆరోపించారు. షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక గిరిజన తెగల వారికీ వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించే జీవో నెం.3 రద్దుకు యూటీఎఫ్ కారణమంటూ యూటీఎఫ్‌పై బురద జల్లే ప్రయత్నం చేయడం రామరావు దొరకు తగదని మహేశ్వరరావు అన్నారు. జీవో నెంబర్ త్రీ రిజర్వేషన్ రద్దుపై ఆధారాలు లేనీ నిందా ఆరోపణల యూటీఎఫ్‌పై చేస్తే చట్టపరమైన చర్యలకు కూడ వెనుకడుగు వేసేది లేదని యూటీఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ రామరావుదొరను తీవ్రంగా హెచ్చరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉండే సుప్రీంకోర్టు తీర్పు ద్వారా జీవో నెంబర్ 3 రిజర్వేషన్ రద్దు చేస్తే, సుప్రీం కోర్టులో ఎవరి ఆదేశాల మేరకే రివ్యు పిటీషన్ దాఖలు చేయలేదో రామరావు దొర గిరిజన సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. సామాజిక హక్కుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జె. ఏ.సి ఏర్పాటు చేస్తే జీవో నెంబర్ త్రీ రిజర్వేషన్ రద్దు చేస్తే ఒక రోజు ఆందోళన కార్యక్రమం నిర్వహించి అధికార పార్టీకి కొమ్ము కాసారని ఆయన ఆరోపించారు. ఆదివాసీ ఉద్యమ జె.ఏ.సి జిల్లా కన్వీనర్‌గా రామరావు దొరకు ఉండే నైతిక అర్హత లేదనీ, 1/70 చట్టాని అమలు పేరుతో గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయుల, విద్యార్థి, మహిళ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పడిన జె.ఏ.సినీ రామరావు దొర తన వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు అనుగుణంగా వాడుకొని పాలకులకు తాకట్టు పెట్టారని, మహేశ్వరరావు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. అందుకే జె.ఏ.సి నుండి యూటీఎఫ్‌తో పాటు జె.ఏ.సి రాష్ట్ర చైర్మన్ చెండాఏలీయా డి.ఎల్.ఓ, గిరిజన సంఘం, ఏపిటీఫ్, గిరిజన సమాఖ్య, పి.అర్.టి.యు తదితర ప్రజా సంఘాలు జె.ఏ.సి నుండి బయటకు వచ్చేశాయని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ ఆత్మ గౌరవ సభకు లక్షలాది రూపాయలు విరాళం ఇవ్వడంతో పాటు గిరిజన ప్రజలు సమీకరించడానికి ఉద్యోగులుగా మేము గ్రామ స్థాయిలో తరలించి ఆదివాసీ ఆత్మ గౌరవ సభ నిర్వహించామన్నారు. గిరిజన ఉద్యమాన్ని పాలకులకు తాకట్టు పెట్టిన రామరావు దొరకు జె.ఏ.సి జిల్లా కన్వీనర్ గా ఉండే నైతిక అర్హత లేదని ఇటువంటి వారు యూటీఎఫ్‌ను విమర్శిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇన్ని నిర్బంధమైన ఎన్ని విమర్శలు అయినా ఎదుర్కొని గిరిజన ఉపాధ్యాయ ఉద్యమాన్ని గిరిజన సామాజిక హక్కుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చీకటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొర్ర కర్రీ బాబు పాల్గొన్నారు.

## బదిలీ అయిన హెల్త్ అసిస్టెంట్‌లను రిలీవ్ చేయండి

### డిఎం అండ్ హెచ్‌ఓని కోరిన హెల్త్ అసిస్టెంట్లు

**పాడేరు, నవంబర్23, ప్రభాతవార్త**



బుధవారం గిరిజన ప్రాంత వైద్యారోగ ఉద్యోగుల సంఘం నాయకులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలసి బదిలీ అయినా కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లను రిలీవ్ చేయాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లను డిప్యుటేషన్ చేసే ఈ కార్యక్రమంలో భాగమయ్యేలాగా చూడాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దాని ప్రకారంగా ఉమ్మడి జిల్లా విశాఖపట్నంలో ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను పూర్తిగా కౌన్సిలింగ్ చేసి కౌన్సిలింగ్ అయిన సిమ్మెల ఆర్డర్స్ జారీ చేశారు కాని నేటికి 20 రోజులు గడుస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో హెల్త్ అసిస్టెంట్లకు రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క హెల్త్ అసిస్టెంట్ రెండు నుంచి ఆరు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో విధులను నిర్వహించే విధంగా మ్యాపింగ్ చేయగా గిరిజన ప్రాంతం యొక్క ప్రత్యేకతలను దృష్ట్యా ఒక్కో హెల్త్ అసిస్టెంట్‌కి కేవలం ఒక్క వైఎస్సార్ హెల్త్ క్లినిక్ మాత్రమే ఇవ్వడం జరిగింది. హెల్త్ అసిస్టెంట్లు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయినప్పటికీ విధులు నిర్వహించాలో లేక గతంలో పనిచేసిన చోట విధులు నిర్వహించాలో ఇప్పటికీ అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో హెల్త్ అసిస్టెంట్ లందరూ గందరగోళంలో ఉన్నారు. కావున ఈ సమస్యకు పరిష్కారం చూపే విధంగా కౌన్సిలింగ్ ప్రకారంగా హెల్త్ అసిస్టెంట్లకు బదిలీ అయిన చోట ఆర్డర్స్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కాన్సెప్ట్‌లో విధి నిర్వహణ చేసుకునేలాగా అవకాశం కల్పించవలసిందిగా యూనియన్ నాయకులు డిఎం అండ్ హెచ్‌ఓని కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ల బదిలీ కౌన్సిల్లో భాగంగా రిలీవ్ ఆర్డర్స్ ఇవ్వకపోవడానికి జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఒక డాక్టర్ యొక్క ప్రమేయం ఉందని, సదరు వైద్యాధికారి జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం వలన ఆలస్యమైందని. డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో, ఉద్యోగుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై స్పందించిన డిఎంహెచ్‌ఓ యూనియన్ నాయకులతో మాట్లాడుతూ ప్రస్తుతం కలెక్టర్ అందుబాటులో లేనందున కలెక్టర్ వచ్చిన వెంటనే ఆయన దృష్టికి తీసుకెళ్లి తొందరగా సమస్యను పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యకు పరిష్కారం చూపించకపోతే గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగులందరూ కూడా నిరసన కార్యక్రమాలు తెలియజేయాల్సి ఉంటుందని యూనియన్ నాయకులు అధికారులకు తెలియజేశారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**పాడేరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం, ఏ.బి కాలనీ గ్రామానికి చెందిన పలిమెల వెంకట లక్ష్మి ఈనెల 21న ఇంటి నుండి కనిపించకుండా పోయినట్లు తల్లి నాగమణి జడ్డంగి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్సై కె.శివకుమార్ తెలిపారు. జడ్డంగి గ్రామానికి చెందిన పలిమెల నాగమణి కుమార్తె వెంకటలక్ష్మిని మామయ్య కొడుకు అయిన దావీదుతో మూడేళ్ళ క్రితం వివాహం జరిగింది. అత్తవారింటి వద్ద వెంకటలక్ష్మి ఉంటుంది. 21న పొలానికి అత్త, మామ, భర్త వెళ్ళి వచ్చేసరికి ఇంటి వద్ద వెంకటలక్ష్మి లేదని, జడ్డంగికి చెందిన ఆమె తల్లికి వెంకటలక్ష్మి కన్పించడం లేదని చెప్పి బంధువుల ఇళ్లు వెతికారు. వెంకటలక్ష్మి తల్లి నాగమణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ అన్నారు.

## పాఠశాల భవనానికి భూమి పూజ

**జి.మాడుగుల, నవంబర్ 23 ప్రభాతవార్త**



జి.మండలం వంతల పంచాయితీ మారుమూల గ్రామమైన మండి గురువ, సంగం గ్రామాలలో శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశాలు మేరకు నాడు-నేడు కింద రూ.32లక్షల నిధులతో స్కూల్ భవనానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, కె.కోడపల్లి సర్పంచ్ వెంకట రమణ యువజన అధ్యక్షులు కళ్యాణ్, ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్ స్కూల్ హెడ్ మాస్టర్ లకే సూరిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి

**యలమంచిలి, నవంబర్ 23 ప్రభాతవార్త**

మండలంలో గల పలు గ్రామాల్లో దోమల బెడద నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదివారం పలువురు కోరారు. వాతావరణ మార్పుల్లో కారణంగా పట్టణంతో పాటు అన్ని గ్రామాలలో దోమల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కుట్టడంతో ప్రజలు వైరల్ జ్వరాల బారిన పడి ఇబ్బంది పడటంతో పాటుగా రాత్రుళ్ళు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి యలమంచిలి పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ స్ప్రే చేయిస్తూ, డ్రైనేజీల కాలువల్లో పారకపోవడం వలన చెత్త పేరుకుపోయి నీరు నిల్వ ఉండిపోవడంతో అధికసంఖ్యలో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇనపరాడ్డు పడడంతో కార్మికునికి గాయాలు



**జి.మాడుగుల, నవంబర్ 23 ప్రభాతవార్త**

ఏకలవ్య పాఠశాల భవననిర్మాణ పనులు చేపడుతున్న కార్మికుడు దోసరి లచ్చుపై ఇనపరాడ్డు తలపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని తోటి కార్మికులు జి.మాడుగుల పిహెచ్‌సి కి తరలించడంతో డా.శశికాంత్ వైద్య సేవలు అందించారు.

## అంగరంగ వైభోగంగా అనంత పద్మనాభ స్వామి

**పద్మనాభం, నవంబర్ 23 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలసియున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం కనుల పండుగగా అంగరంగ వైభోగంగా లక్షలాది ప్రజల హర్షధ్వానాల మధ్య నామస్మరణములతో మార్మోగింది. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తొలి పావంచ వద్దకు స్వామివారి ఉత్సవమూర్తులను డప్పు వాయిద్యాలతో మంగళ వాయిద్యాలతో మేళ తాళాలతో మహిళల కోలాటంతో తప్పుడు గుళ్ళుతో ఊరేగింపుగా తొలిగిపావంచా వద్దకు తీసుకువచ్చారు. ఈ దీపోత్సవానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు వచ్చి తొలి పావంచ వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామి ఆశీస్సులను అందుకొన్నారు. సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో గిరి శిఖరంపై ఉన్న అనంతుని ఆలయంలో అర్చకులు జేగుంట మోగించిన వెంటనే కొండపై నుండి క్రింది భాగం వరకు ఉన్న 1280 మెట్లకి ఇరువైపులా ఉన్న దీపాలను భక్తులు వెలిగించారు. ఈ దీపకాంతులకు అనంతుని గిరి దేదీప్యమానముగా వెలిగింది. బాణాసంచా కాంతులతో ఆ పరిసర ప్రాంతాలన్నీ ప్రకాశించినట్లు అయ్యాయి. విద్యుత్ వెలుగులతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ అనంతపద్మనాభ స్వామి క్షేత్రాల సమన్వయంతో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమ పర్యవేక్షణను పద్మనాభం దేవస్థానం ఈవో కీర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ దీపోత్సవం తిలకించుటకు ఉభయ రాష్ట్రాల నుండే కాక ఒరిస్సా రాష్ట్రం నుండి కూడా 3 లక్షల పైగా భక్తులు వచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ ముగ్గురు ఏసీపీలను 12 మంది సీఐలను 10 మంది ఎస్ఐలను 800 మంది కాని స్టేబుల్‌లను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకుని పర్యవేక్షించారు. అదే విధంగా ట్రాఫిక్ ఆంక్షలు అన్న విధించి రవాణా సదుపాయాలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చేశారు. స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ల యూనియన్ ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటుచేసి భక్తులకు వైద్య సదుపాయాలు అందించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు భక్తులకు ఉచిత పులిహోర వాటర్ ప్యాకెట్లు అందజేశారు. దేవస్థానం వారు భక్తుల కను విందు చేసే ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎప్పటిలాగే ప్రతి సంవత్సరము అనంతుని దీపోత్సవాలలో చిరు వ్యాపారులు భారీగా వచ్చి తమ వ్యాపారాలను చేసుకుని ఈ దీపోత్సవాన్ని తిలకించుటకు తెలుగు సినిమా హీరో కిరణ్ అబ్బవరం వచ్చి స్వామి వారి ఆశీస్సులను పొందారు. స్వచ్ఛందంగా వాలంటీర్లు సత్యసాయి సేవకులు భక్తులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు. దైవ సంబంధిత స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేసి అనంతుని ఘనతను గురించి చెప్పి మైక్‌లో అర్చకులు స్వామి వారి దేవస్థానం మనకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి స్వామి ఆశీస్సులు ఉంటాయని దీపోత్సవం జయప్రదం చేసిన వారికి అభినందనలు తెలిపారు.

### అనంత పద్మనాభ స్వామి దీపోత్సవంలో సినిమా హీరో కిరణ్ అబ్బవరం సందడి

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో వెలసి అన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం మన కు సినిమా హీరో కిరణ్ అబ్బవరం దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సందడి చేశారు. సినిమా హీరోకు దేవస్థానం వారు ప్రత్యేక పూజలు చేశారు. సినిమా హీరోను చూడటాని కి దీపోత్సవానికి వచ్చిన భక్తులు ఎగబడ్డారు. ఈ సినిమా హీరోతో పాటు పద్మనాభం మండల మాజీ ఎంపీపీ కాళ్ల నగేష్ కుమా ర్ కూడా ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలను సినిమా హీరోకు ఇచ్చారు.

### అనంత పద్మనాభ స్వామి దీపోత్సవానికి విచ్చేసిన భీమిలి ఎమ్మెల్యే అవంతి

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవ కార్యక్రమం భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు హాజరై స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. ఆలయ దేవస్థానం అర్చకులు తొలిపావంచ వద్ద అవంతి శ్రీనివాసకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే దీపోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. ఎమ్మెల్యే వెంట పద్మనాభం మండలం ఎంపీపీ రాంబాబు మండల పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ పద్మనాభం సర్పంచ్ టి.పాప ఉన్నారు.

## ప్రధాన రహదారి కిరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగింపు

**యలమంచిలి, నవంబర్ 23 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, సైతార్ పేట రోడ్డు వద్ద గల ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఏంక్రోచ్ మెంట్‌లను బుధవారం మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది జేసిబితో తొలగించారు. ప్రధాన రహదారి పక్కన వాహనాలు కూడా నిలిపేందుకు వీలులేకుండా ఆక్రమించి దుకాణాల ముందు వేసిన షెడ్డులను తొలగించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ ఆక్రమణల తొలగింపు వలన వాహనాలు నిలుపుకునేందుకు, అలాగే రహదారి పక్కన ఉన్న డ్రైనేజీల వ్యవస్థను సక్రమంగా ఉంచుకోవడానికి అవకాశం ఉం టుందని అన్నారు. అలా కాకుండా రోడ్డుపై వాహనాలు నిలుపుతూ ఉండడం వలన రవాణా సమస్య పెరిగిపోతోందని అన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న భవన యజమానులు దుకాణదారులు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ప్రధానంగా ఎంకరోజ్మెంట్లు తొలగించే కార్యక్రమం పట్టణంలో గల ప్రధాన రహదారి ఇరువైపులా నిర్వహిం చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, ఎటువంటి ఘర్షణలు జరగకుండా టౌన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## 25న పంచాయితీ కార్యదర్శులతో సమావేశం

**హుకుంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త**

మండలంలోని పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులతో ఈనెల 25 శుక్రవారం అత్య వసర సమావేశం నిర్వహిస్తున్నమని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ ఈఆర్ వెంకట రమణ తెలిపారు. బుధవారం వస్తానికి విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశం ఉదయం 11గం.కు మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయితీలకు చెందిన సమస్యలపై అన్ని రికార్డులతో పంచాయితీ కార్యదర్శులు హాజరు కావాలని తెలిపారు.

## అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు

**హుకుంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త**



మారుమూల గ్రామాల్లో గిరిజనులకు అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పని చేయాలని జెడ్పిటిసి రేగం మత్స్యలింగం అన్నారు. బుధవారం మండలంలోని పాతకోట పంచాయితీ కేంద్రాలతో పాటు మర్రిపాలేం, పనసపుట్టు, పాలెం గ్రామాలకు ఆయన సందర్శించారు. ఈ నేపథ్యంలో ముందుగా పాతకోటలోని సచివాలయంలో సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయ గ్రామాల్లో గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ కేంద్రంలో సిబ్బంది, పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. ప్రభుత్వం అందించే పథ కాలు అందజేసే విషయంలో నిర్లక్ష్యం చేయరాదని కోరారు. అనంతరం పాలెం గ్రామంలో పర్య టించి అక్కడ పాఠశాలలో నాడు- నేడు పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం వేయాలని కోరారు. స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి వైఎస్ ఆర్ సీపీ స్థానిక నాయకులు చిన్నయ్య, రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్ బాలన్న, వెల్ఫేర్ అసి స్టెంట్ వెంకటరావు, ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ సింహాచలం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హాజరు



**హుకుంపేట, నవంబర్23, ప్రభాతవార్త**

అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం తాడేపుట్ పంచాయితీ గడుగుపల్లి గ్రామంలో సత్య సాయిబాబా జయంతి వేడుకల్లో తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాబా ట్రస్ట్ ద్వారా గిరిజన ప్రాంతంలో ఆయన జయంతి వేడుకలు మన గడుగుపల్లి గ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందకరమైన విషయం అని బాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ బాబా ట్రస్ట్ ద్వారా గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాల్లో ప్రభుత్వం చెయ్యలేని పని గ్రామాలకు మంచినీరు అందించిన ఘనత మీదేనని ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చెయ్యాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. అలాగే దైవదుత, శాంతి స్వరూపుడు వేడుకలు ఇలా జరుగుతూనే ఉండాలని వారి ద్వారా ప్రజలకు మంచి ఫలాలు అందేవిధంగా చూడాలని ఇలాంటి మంచి కార్యక్రమాలకు అందరు సహకరించాలని కోరుతూ సాయిబాబా ట్రస్ట్ వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీమంత్రితో పాటు మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, ప్రధాన కార్యదర్శి సిరాగం సూర్యకాంతం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, ఎక్స్ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, తాడేపుట్ సర్పంచ్ సొమెలి సత్యవతి, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ్, గతుమ్ మాజీ సర్పంచ్ భీమానాయుడు, పాతకోట మాజీ సర్పంచ్ రామలింగం, ఏడేలి చిట్టిబాబు, మామిడి వంతల మాజీ ఎంపీటీసీ వెన్నెల దేముడు, కోడా సింహాచలం పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం ధ్యేయం

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్23, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ శాసనసభ్యులు స్వయంగా ఇంటింటికీ తిరిగిన పరిస్థితులు ఎప్పటి వరకు చూడలేదని ఆమె చెప్పారు. చింతపల్లి మండలం పశువుల బంధం, సోమరవీధి, గడిదలమెట్ట, చౌడుపల్లి, పశువుల కాలనీ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వంలి కార్యక్రమాన్ని బుధ వారం నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమానికి హాజరై 228 గడపలను సందర్శించారు. ప్రతి గడపలోనూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు గురించి ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఆర్థిక అంశాలతో కూడినటువంటి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చాలా మంది ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారానికి గ్రామ సచివాలయాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆమె తెలిపారు. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం జగనన్న రాజ్యంలో సాధ్యమైందని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా సచి వాలయానికి రూ.20 లక్షలు ప్రభుత్వం కేటాయించినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లలిత, ఎంపీటీసీ మీనా కుమారి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపీపీ కోర్రాబు అనూష దేవి, ఎంపీటీసీలు దాసరి పద్మ, జయలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, కోఆప్షన్ సభ్యుల నాగూర్ బాబు, నాయకులు గంగన్న పడాల్, కరుణానిధి, వైఎస్ సర్పంచ్ రాజేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## జీడి రైతుల ఉత్పత్తి సహకార సంఘం సమావేశం

**నర్సీపట్నం, నవంబర్ 23 ప్రభాతవార్త**

పప్పు శెట్టిపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జీడి రైతుల ఉత్పత్తి సహకార సంఘం సమావేశం నిర్వహించారు. జీడి తోట రైతులు సంఘంలో సభ్యులుగా చేరడం వల్ల ప్రభుత్వం నుంచి పలు రాయితీలు పొందచ్చని సంఘం సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఉప సర్పంచ్ మాకిరెడ్డి వరహాలు బాబు, సచివాలయం వ్యవసాయశాఖ సిబ్బంది నరేష్, రైతులు మాజీ సర్పంచ్ బెల్లపు రాజులమ్మ, మాజీ సర్పంచ్ గొట్టెటి రాజు, రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ యిసంశెట్టి శ్రీను, నాగన్న దొర పాలెం రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుకలు



**మాడుగుల నవంబర్ 23 ప్రభాతవార్త**

భగవాన్ సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈనెల 19 నుండి ఈ ఉత్సవాలు ప్రారంభించారు. ప్రతి రోజు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం స్వామివారి జన్మదినం పురస్కరించుకుని తెల్లవారుజామున నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభించారు. తదుపరి ప్రత్యేక పూజలు హెూమాధి కార్యక్రమాలు సత్యసాయి వ్రతాలు నిర్వహించారు. అనేకమంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందుకే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమార్తె జిల్లా పరిషత్ శ్రీ శ్రీ సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కే.కోటపాడు జెడ్పిటిసి ఇర్ల అనురాధ, ఎంపీపీ రామధర్మజ గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, పలువురు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో కూడా వారు పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవ గ్రామ పురవీధుల్లో ఘనంగా జరిగింది. అనంతరం స్వామివారి నామ సంకీర్తనతో జన్మదిన వేడుకలు ముగించారు. మాడుగుల సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.

## ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**మాడుగుల, నవంబర్ 23 ప్రభాతవార్త**



మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి బూడు ముత్యాల నాయుడు సహకారంతో తమ వంతు కృషి చేస్తున్నామని మాడుగుల ఎంపిపి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వి.రామధర్మజ చెప్పారు. బుధవారం మాడుగుల ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి చీఫ్ ముని లక్ష్మి అధ్యక్షతన ఆసుపత్రి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను విద్యాధికారి సలహా సంఘం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రోగులకు అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, రోగులు పట్ల గౌరవం చూపాలని ఎంపీపీ సూచించారు. ఇంకా వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి మురళీకృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కే.సంతోష్ బి.ప్రసన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**భీమునిపట్నం, నవంబర్ 23 ప్రభాతవార్త**

2022వ సంవత్సరం మార్చి నెలలో కార్మిక సంఘాలు, యాజమాన్యం మధ్య చర్చలలో పరిష్కరించుటకు అంగీకరించిన సమస్యలు నేటికి యాజమాన్యం పరిష్కరించలేదని కావున మరొక పర్యాయం మీ దృష్టికి ఈ వినతిపత్రం ద్వారా తీసుకు రావడమైందని చిట్టి వలస జ్యూట్ మిల్లు ఐక్య కార్యచరణ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాడ్యూటి - నష్టపరిహారం, బోనస్, ఏఎల్స్ సెలవులు రాని మిగులు ఉన్న కార్మికులకు నేటికి యాజమాన్యం వారు కార్మికులకు చెల్లించలేదని వారికి వెంటనే చెల్లించాలని, పిఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న వందలాది మంది కార్మికులకు నేటికి ఏ ఒక్కరికీ కూడా పి.ఎఫ్, చెల్లించలేదని వారికి వెంటనే చెల్లించాలని చనిపోయిన కార్మికుల భార్యలకు రూ.5,000 ఒక్కొక్కరికి చెల్లిస్తామని అన్నారని ఇంత వరకు ఎంతమందికి ఇచ్చారని అలాగే ఎంతమందికి ఇవ్వలేదని ఆ లిస్టు కార్మిక సంఘాలకు యాజమాన్యం ఇవ్వాలని కార్మికులు, ఇతరులు యాజమాన్యం వద్ద దాచుకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు వారికి చెల్లించుట కొరకు దరఖాస్తులు తీసుకొన్నారని కాని నేటి వరకు ఏ ఒక్కరికీ చెల్లించలేదని హర్వెట్‌మిల్లు స్టాఫ్ కార్మికులకు గ్రాడ్యూటీ పి.ఎఫ్. నష్టపరిహారం, ఇతర రావల్సిన దొయిలు కార్మికులకు 75% మందికి చెల్లించవలసి ఉందని వారికి వెంటనే చెల్లించాలని మిగిలి ఉన్న కార్మికులు, అప్రెంటీస్ కార్మికులకు యాజమాన్యం వారు నోటీసు వేసి నష్టపరిహారం చెల్లించుటకు దరఖాస్తులు స్వీకరించాలని వారు నేటి వరకు ఎంతమంది కార్మికులకు గ్రాడ్యూటీ పి.ఎఫ్, సెలవులు చెల్లించిందని కార్మికుల పేర్లతో కూడుకున్న లిస్టు వివరాలను సంబంధిత యూనియన్లకు ఒక వారం రోజులలోగా ఇప్పించవలసిందిగా కోరుతున్నామన్నారు.

## ఆర్టిఏ సమాచారం రిజిస్టర్ పోస్టు ద్వారా మాత్రమే అందించాలి

### సమాచార కమిషనర్ ప్రభుత్వ కార్యాలయాలు సందర్శన

**ఆనందపురం నవంబర్ 24,ప్రభాతవార్త**

అనందపురం మండలంలో రాష్ట్ర సమాచార కమిషనర్ యు.హరి ప్రసాద్ రెడ్డి పలు ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించారు. అందులో భాగంగా ముందుగా తహశీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలన చేశారు. హరిప్రసాద్ మాట్లాడుతూ సమాచార చట్టం ద్వారా అందించే పత్రాలను రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే అందించాలన్నారు. ఆర్డినరీ పోస్ట్ చేయకూడదన్నారు. రికార్డులను తహశీల్దార్ లోకవరపు రామారావు డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. తదుపరి పోలీస్‌స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో లవరాజు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, పరిపాలన అధికారి నాగేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఏసీని విమర్శించే హక్కు ఎవరికీ లేదు : జేఏసీ

**ముంచింగిపుట్టు, నవంబర్ 23 ప్రభాతవార్త**



జేఏసిని విమర్శించే హక్కు ఆదివాసి ప్రాంతంలో నైతిక హక్కు ఎవరికి లేదని జేఏసి సభ్యులు తెలిపారు. జేఏసీ మీద తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకొనే వారిని సహించేది లేదని ఆదివాసి ప్రాంతంలో పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఏర్పాటుచేసిన జేఏసీని విమర్శించడం తగదని జేఏసీ ఏర్పాటు మూలంగా ఆదివాసి ప్రాంత హక్కులు, చట్టాలపై రాజీలేని పోరాటం చేస్తుందని జేఏసీ లేకుంటే హక్కులపై పోరాడే నాధుడే లేడని అలాంటి జేఏసీ మీద ఆరోపణలు చేస్తే ఆదివాసి ప్రజలు, మేధావులు సహించరని గుర్తించుకోవాలన్నారు.

## పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి



**ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** ఏషియన్ ఇన్‌ప్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఎఐఐబి) నిధులతో చేపడుతున్న పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజారావు ఆదేశించారు. 58 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో నిర్మిస్తున్న తాగునీటి పైపులైన్ విస్తరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, డిఇ సుధాకర్, ఎఇ పృద్వీ, కామేష్, మరియు బ్యాంకు బృందం పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం మహారుద్రాభిషేకం



**రేగిడి, నవంబర్ 23 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా గార మండలం బైరి గ్రామంలో గల శ్రీరామానందమయి దివ్యక్షేత్రంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ మహాయజ్ఞ బిరుదాంకితులు శ్రీవిద్యోపాసకులు అంపోలు ఉమారుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దార్లపూడి బుజ్జిబాబుశర్మ సమక్షంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం శ్రీసుబ్రహ్మణ్య పాశుపత సంపుటిత పాశుపత మహారుద్రాభిషేకం కార్యక్రమం 108 మంది రుత్వికులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచి 108 మంది రుత్వికులు సుబ్రహ్మణ్య పాశుపతం, రుద్రపారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అంపోలు రుద్రకోటేశ్వరశర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్తీకమాసం మాస శివరాత్రి కృషాంగారక చతుర్ధశి కావడంతో లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా ఈ విధమైన కార్యక్రమాలు లోక కళ్యాణార్థం కార్తీకమాసం సమయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 108 మంది దంపతులు అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 108 మంది రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా బిటిరోడ్డు



**గార, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కొర్లాం పంచాయతీ కుమ్మరిపేటకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉంది. సుమారు పది సంవత్స రాల క్రిందట వేసిన ఈ రహదారి పూర్తిగా దెబ్బ తింది. నిత్యం స్కూలు పిల్లలు, రైతులు మెయిన్‌రోడ్డుకు వెళ్లాలంటే ఈ రహ దారి గుండా వెళ్లాలి. అంతేకాకుండా వత్సవలస పంచాయతీలో జరుగుతున్న ఆక్వా కల్చర్‌కు కూడా ఈ రహదారే ముఖ్యం. రోడ్డు పాడవడంతో ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, పాద చారులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఈ రోడ్డును మరలా బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా సత్యసాయి దీక్షా కార్యక్రమాలు

### – మారుతీ నగర్ సహా పలు మందిరాల్లో అన్నసంతర్పణలు



**నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** నరసన్నపేట స్థానిక మారుతి నగర్ శ్రీసత్యసాయి మందిరంలో స్వామి వారి 97వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 97 రోజుల పాటు తాము రూపొందించుకున్న పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు సత్యసాయి ఆధ్మాత్మిక ఫలాలను అందించారు. ఇందులో భాగంగా పిల్లల్లో, యువతి యువకుల్లో ఆధ్యాత్మిక భావాలు మెరుగుపర్చడానికి విలువలను పెంపొందించడానికి క్రమశిక్షణ కలిగిన జీవన విధానానికి స్వామి దివ్య సందేశంలోని పలు సంఘటనలను, రోల్‌ప్లేలు, నాటకాలు, వ్యాసరచన పోటీల ద్వారా పరిచయం చేశారు. 108 మంది మహిళలతో సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. స్వామి జన్మదినం సందర్భంగా 2వేల మందికి అన్నసంతర్పణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ వివిఎస్ఎస్ఎన్‌మూర్తి, కన్వీనర్ ఎంఎల్. నాయుడు, జిల్లా మహిళా సేవాదళ్ సమన్వయకర్త ఎం.అమ్మాయమ్మ, ఆర్.అప్పలస్వామి, నాగేశ్వరరావు, ముద్దాడ గోపాల రావు, ఎల్.వి. రమణ, తర్ర జగ్గునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా జయంతి



**సంతబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త :** భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు మండలంలో సాయి మందిరాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నౌపడ సాయి మందిరంలో ఉదయం నగర సంకీర్తన నిర్వహించారు. జొన్నలపాడు, మర్రిపాడు, తదితర ప్రాంతాల్లో ఉదయం అభిషేకాలు నిర్వహించి సామూహిక సాయి పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి గణపతి పీఠాధిపతి విధాత నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, హారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు భగవత సత్సంగము నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, నారాయణసేవ నిర్వహించారు. శ్రీసత్యసాయి విద్యార్థులు పాల్గొని సత్సంగము, భజనలు నిర్వహించారు. సాయంత్రం ఊయలసేవ నిర్వహించి కేక్ కట్ చేసి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దీనులకు, పేదవారికి దుప్పట్లు, చీరలు పంచారు. అలాగే వేదపండితులకు సన్మానం చేశారు. మహాహారతి, కర్పూరం హారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందిరం కన్వీనర్ చెన్నూరు మురళి, చెన్నూరు సూరిబాబు, ఎం.చంద్ర మాస్టారు, నీలకంఠం మాస్టారు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని నరసన్నపేటలో ఇచ్ఛాపురం వైస్ చైర్‌పర్సన్ ఉళాల భారతీదివ్య మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

## బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

### – ఎంఇఓ దుప్పల రామారావు



**ఆమదాలవలస, నవంబర్ 23 ప్రభాతవార్త :** మనబడి, నాడునేడు కార్యక్రమంతో పాటు మన పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుని, బాల బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని మండల విద్యాశాఖాధికారి దుప్పల రామారావు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో గల లక్ష్మీనగర్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు పేడాడ వెంకటరమణమ్మ అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అమ్మఒడి పథకం, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుకలో పిల్లలకు అందించిన యూనిఫాం, బెల్ట్, బూట్లు తప్పనిసరిగా పిల్లలందరూ ఉపయోగించేటట్లు ఉండాలని సూచించారు. జగనన్న విద్యాకానుక కిట్‌లో అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు తదితర అన్నింటికి బయోమెట్రిక్ అథెంటికేషన్ తీసుకుని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలిపారు. ప్రతిక్లాస్‌లో కూడా చదువులో వెనుకబడుతున్న పిల్లలను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి బోధన జరగాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌళిక వసుతలలో స్థల సమస్య వల్ల కొంత మేరకు ఇబ్బంది ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి పైడి కూర్మారావు, పాఠశాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రశాంత్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు



**సంతకవిటి, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం కలియుగ ప్రత్యక్ష దైవం సహస్ర పూర్ణ చంద్ర కళాధారుడు, పరిపూర్ణ అవతారి నిజసేవ చైతన్యస్ఫూర్తి, విశ్వ కళ్యాణ చక్రవర్తి భగవాన్ శ్రీసత్య సాయిబాబా 97వ జన్మదినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మహా అన్నదానం, అలాగే వృద్ధులకు, వికలాంగు లకు, దివ్యాంగులకు, పేదలకు వస్త్రదానం చేశారు. అలాగే కొంత మందికి డబ్బులు, బియ్యం దానంగా ఇచ్చారు. బుధవారం 1008 దీపాలతో దీపోత్సవం చేశారు. అలాగే సాయంత్రం బాబాని పల్లకిలో నామసంకీర్తనతో ఊరేగించారు. గ్రామస్తులందరూ కడు భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజలు చేశారు. వస్త్రదాన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గట్టి భాను, కమిటీ సభ్యులు శ్రీను, సాయి మాస్టార్, గాంధీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. చుట్టుప్రక్కల గ్రామాలైన గర్కిపాడు, మందరాడ, జానాం గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## పారాపురంలో ఘనంగా శ్రీసత్యసాయి జయంతి



**కొత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని భగవాన్ శ్రీసత్యసాయి 97వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు గ్రామంలో పెద్ద ఎత్తున మహాన్నప్రసాద కార్యక్రమాన్ని జరిపారు. మహాన్నప్రసాద కార్యక్రమంలో గ్రామంలో ఉన్న భక్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి సుమారు 2వేల మంది భక్తులు పాల్గొని సత్యసాయి మహాన్నప్రసాదం స్వీకరించినట్లు సత్యసాయి మందిర సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని కొత్తూరు, మెట్టూరు, గూనభద్ర, ఓంద్రుజోల, నివగాం, ఆకులతంపర, మాకవరం, కురిగాం, కడుము తదితర గ్రామాల్లో కూడా సత్యసాయి జయంతి వేడుకలను ఆయా మందిర సభ్యులు ఘనంగా జరుపుకున్నారని పారాపురం సత్యసాయి మందిర సభ్యులు తెలిపారు.

## టిఎఆర్‌ఎల్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమం



**సోంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** సోంపేట మండలం స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో జరుగుతున్న రెండవ విడత టిఎఆర్‌ఎల్ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సోంపేట మండల పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు తెలుగులో ఉన కృత్యాలను రిసోర్స్ పర్సన్స్ ఎం.సునీత, బి.వెంకటేష్, కె.శోభారాణిలు చేసి చూపారని మండల విద్యాశాఖాధికారి ఎస్.జోరాడు పేర్కొన్నారు.

## వైభవంగా బాబా జన్మదిన వేడుకలు



**బూర్జ, నవంబర్ 23 ప్రభాతవార్త :** చిన్నకురింపేట గ్రామంలో బాబా భక్తులు భగవాన్ శ్రీసత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో పూజలు, భజనలు నిర్వహించారు. బాబా చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. చినకురింపేట, కెకె.రాజపురం, రాజుపేట, పి.ఎల్ దేవిపేట భక్తులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. లాక్కుపురం గ్రామంలో ఎంపిపి కర్నేని దీప ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను భారీగా నిర్వహించారు. బాలబాలికలు కోలాటం, పగటి వేషాలు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. బూర్జ, తోటవాడ, మదనాపురం గ్రామాల్లో బాబా వేడుకలు నిర్వహించారు.

## నేడు గ్రామ వాలంటీర్ల నియామకాలకు ఇంటర్వ్యూలు

### –ఎంపీడీఓ చిన్నమ్ముడు



**కొత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల ప్రకారం మండలంలోని కొత్తూరు గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, మాతల, గురండి, నీలకంఠాపురం, కుంటిభద్ర సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఏడు గ్రామ వాలంటీర్ల పోస్టుల నియామకాలకు ఆన్‌లైన్ ధరఖాస్తులు కోరుతున్నట్లు స్థానిక ఎంపిడిఓ బంట్రోతు చిన్నమ్ముడు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఇప్పటి వరకు 37 ధరఖాస్తులు స్వీకరించామన్నారు. స్వీకరించిన ధరఖాస్తుల్లో స్క్రూట్నీ అనంతరం 14 తిరస్కరించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన 23 ధరఖాస్తులను ఆమోదించి 24వ తేదీన కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నియామకాల గురించి ఇంటర్వ్యూలు జరుపుతామన్నారు. ఇదే విషయమై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు. స్క్రూట్నీలో ఎంపిక కాబడిన అభ్యర్థులు విధిగా ఇంటర్వ్యూలకు హాజరు కావల్సిందిగా ఎంపిడిఓ చిన్నమ్ముడు కోరారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 24 నవంబర్ 2022

## నరసన్నపేటకు సీఎం వరాల జల్లు

### –కృష్ణదాస్ అభ్యర్థనతో పలు పనులకు నిధులు మంజూరు







**నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం నరసన్నపేట పర్యటనలో భాగంగా జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పత్రాల పంపిణీ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వరాల జల్లు కురిపించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఈ బహిరంగ సభలో మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ మొదట మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనులు, వాటికి నిధుల మంజూరు విషయంపై సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థించారు. వీటిపై సీఎం తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ పలు పనులకు విస్తృతంగా నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. నరసన్నపేట పట్టణ పరిధిలో ఆర్‌అండ్‌బి రోడ్డుని విస్తరిస్తూ సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.10కోట్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. 4వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా మడపాం ఎత్తిపోతల పథకానికి రూ.15కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సారవకోట మండలం బొంతు ఎత్తిపోతల పథకం మిగిలిన పనులకు పూర్తి చేయడానికి రూ.40కోట్లును మంజూరు చేస్తున్నామన్నారు. నరసన్నపేట పట్టణంలోని రాజుల చెరువు అభివృద్ధికి రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. గ్రుప్పిడిపేట వద్ద సముద్రపు నీరు గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి చేరకుండా ఆటోమెటిక్ ఫాలింగ్ షట్టర్ల ఏర్పాటుకు కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. డిఎల్‌పురం వద్ద వంశధార కాలువపై లోలెవల్ కాజ్‌వే నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరు చేస్తామన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకుముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరాల జల్లు కురిపించడంపై సభకు వచ్చిన విశేష ప్రజానీకం తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గడపగడపలో సంక్షేమ నిబద్దత : –స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస, నవంబర్ 23 ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దార్శనికతతో రూపుదిద్దుకున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో గడపగడపలో సంక్షేమ నిబద్ధత స్పష్టంగా తెలుస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 14వ వార్డు ఐజెనాయుడు కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో ఆత్మ గౌరవం పెంపొందింపజేసే దిశగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళా సాధికారతలో భాగంగా అన్ని సంక్షేమ పథకాలలో అగ్ర తాంబూలం మహిళలకే కేటాయించి ఆడపడుచుల తోబుట్టువు అయ్యారని తెలిపారు. యావత్ భారతావని దృష్టి సారించేలా పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు కొనసాగుతున్నారన్నారు. విద్య, వైద్యం మెరుగుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎఇ కె.అప్పలనాయుడు, నాయకులు బి.వి.రమణమూర్తి, పద్మావతి, కనకరాజు, ఎం.జోగారావు, ఎ.ఉమామహేశ్వరరావు, బి.అజంతాకుమారి, డి.శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## యాచకుడికి దహన సంస్కారాలు చేసిన నౌపడ పోలీసులు



**సంతబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలో నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల రహదారి ప్రమాదంలో మృత్యువాత పడిన యాచకుడుకి నౌపడ పోలీసులు బుధవారం దహన సంస్కారాలు చేశారు. సుమారుగా 12 సంవత్సరాలుగా నౌపడ పరిసర గ్రామాల్లో బిక్షాటన చేస్తూ జీవనం చేస్తున్న కిషోర్ అనే యువకుడు ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెల్సిందే. దీంతో నౌపడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతుడు యాచకుడు కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియకపోవడంతో మృతదేహం కోసం ఎవరు రాకపోవడంతో నౌపడ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం టెక్కలిలో దహన సంస్కారాలు చేశారు.

## ఆటపాటలతో సరైన స్థాయి బోధన



**కోటబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త :** స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం నుంచి ప్రారంభమైన 2వ విడత సరైన స్థాయి బోధన కార్యక్రమం పూర్తి కృత్యాధారంగా ఆటపాటలతో గురువారం కొనసాగింది. తెలుగులో పిల్లలకు పదాల భావన, భాషలో నాలుగు భాష నైపుణ్యాలు సులభంగా ఆటపాటలతో బోధించవచ్చో రిసోర్సు పర్సన్లు షన్ముఖరావు, శ్రీనివాసరావులు ఆటలు జోడించి పిల్లలకు ఎలా బోధించి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించాలో తెలియజేశారు. కోటబొమ్మాళిలోని 1, 2, 3 వార్డుల పిల్లలు కుందేలు, వనదేవతల వంటి కథలను పాత్రాభినయంతో బోధించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గోవిందరావు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
– 35 ఏళ్ళ లోపు వయస్సు – స్థానికంగా నివాసం ఇంటర్ లేదా – డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
రాజాం, పొందూరు, వంగర, సారవకోట, శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, విజ్రపుకొత్తూరుకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 9848997281





# రాజసం నీ ఇంటి పేరు..

## 25న 'వీరసింహారెడ్డి' ఫస్ట్‌సింగిల్

నటసింహ నందమూరి బాలకృష్ణ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి' .. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.. వీరసింహారెడ్డి ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య.. నవంబర్ 25న లాంచ్ కానుంది.. ఈసందర్భంగా రాజసం నీ ఇంటి పేరు.. అనిపేర్కొంటూ మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ లుక్ ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది.. వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో ట్రాక్టర్ నడుపుతూ రాయల్‌గా కన్పించారాయన.. ఈచిత్రంలోశ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్నిభారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాటలు అందిస్తున్నారు. 2023 సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లెజండరీ దర్శకుడిని కలిసిన 'విశ్వనటుడు'



ఇండియా సినిమా వద్ద సెన్సేషనల్ కాంబినేషన్స్ ఎప్పటికీ చెక్కుచెదరకుండా ఉంటాయి.. అలాంటి అరుదైన అపురూప కలయికలో కళాతపస్వి కె.విశ్వ నాథ్, 'లోకనాయకుడు' కమల్ హాసన్ కాంబినేషన్ కూడ ఒకటి.. మరి వీరి కలయికలో వచ్చిన ప్రతి చిత్రం కూడ ఒక ఆణిముత్యం కాగా, ప్రతి సినిమా ఓ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.. మరి లేటెస్ట్‌గా కమల్ హాసన్ హైదరాబాద్ లోని విశ్వనాథ్‌గారి ఇంటికి వెళ్లి ఆయన్ని ఆప్యాయంగా పలకరించారు.. ఈ సంఘటన సినీ ప్రేమికులను ఆనందింపజేసింది.. కమల్ హాసన్ విశ్వనాథ్ చేతిని పట్టుకుని ఆశీర్వాదం తీసుకుంటున్నట్టుగా ఈ పిక్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. చాలా కాలం తర్వాత వీరు కలిసి ఉన్నఫొటో సోషల్‌మీడియా, సినీ వర్గాలోల వైరల్‌గా మారింది.. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం కమల్‌హాసన్ ఇండియన్2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# అదరగొట్టిన ఫస్ట్ సింగిల్ బాస్ పార్టీ

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య. 2023లో విడుదల అవుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లోఒకటి.. ఈసినిమా విశేషమేమిటంటే..చిరంజీవి మాసియస్ట్ క్యారెక్టర్‌లో అభిమానులు, మాస్‌కు పూనకాలు తెప్పించను న్నారు.. మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని అయిన దర్శకుడు బాబీ కొల్లి , మెగాస్టార్‌ను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. కాగా బుధవారం విడుదలైన వాల్తేరు వీరయ్య ఫస్ట్‌సింగిల్ బాస్ పార్టీ వెండితెరపై సృష్టించబోయే మాస్ ప్రభంజనంకు సాక్ష్యంగా నిలిచింది.. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రోమో సోషల్‌మీడియా వేదికగా వైరల్‌గా మారింది. టీమ్ ప్రమోట్ చేసిన ప్రకారం..బాస్ పార్టీ పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కానుంది.. మెగాస్టార్ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుతూ దేవిశ్రీ ప్రసాద్ ఈ పాటను కంపోజ్ చేసి, ఆయనే రాసి పాడారు. బాస్ పార్టీ డిఎస్పీ స్టయిల్‌లో మాస్ మసాలా నెంబర్ ఇపుడు మెస్మరైజ్ చేస్తోంది..ఈచిత్రంలోరవితేజ కీలకపాత్రలోకన్పించనున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీమూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# టిఎఫ్‌సిసి-నంది సౌత్ ఇండియా ఫిల్మ్అవార్డులు -2020-22

సినీ పరిశ్రమకు కొత్తవారిని పరిచయం చేస్తూ టాలెంట్ ఉన్న వారికి గుర్తింపు నివ్వటంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎపుడూ ముందుంటుందని సినీ పరిశ్రమలోని నటీనటులతోపాటు వివిధ శాఖల్లో పనిచేసే ప్రతిభావంతులకు టిఎఫ్‌సిసి-నంది అవార్డుల ద్వారా గుర్తింపు ఇవ్వనుంది..గత ఎనిమిది సంవత్సరాలుగా 10వేలమంది సభ్యులతో టిఎఫ్‌సిసి కొనసాగుతోంది.. టిఎఫ్‌సిసి నిర్వహించే టిఎఫ్‌సిసి-నంది అవార్డ్స్ కార్యక్రమం వచ్చేఏడాది ఉగాది పండుగ రోజున భారీస్థాయిలో నిర్వహించనుంది.. ఈసం దర్భంగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడా రు..



తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి -నంది సౌత్ ఇండియా ఫిలిం అవార్డ్స్ 2020-22 ఉగాది రోజున నిర్వ హిస్తున్నామ న్నారు.. ఈ కార్యక్రమానికి సంబం ధించి బిగ్‌బి అమితాబ్ బచ్చన్, సూపర్‌స్టార్ రజనీ కాంత్, మలయాళం హీరో మోహన్‌లాల్, కన్నడ స్టార్ హీరో యష్, మెగాస్టార్ చిరంజీవి గార్లను కలిసి టిఎఫ్‌సిసి-నంది సౌత్ ఇండియా ఫిలిం అవార్డ్స్ 2020-22 కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై విజయవంతం చేయాలని కోరటమైందనానరు. విశేష ఆదరణ పొందిన తెలుగు,తమిళ, మలయాళం, కన్నడ భాషా చిత్రాలకు ఈ అవార్డులను అందజేయటం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం సహకారం , మరింత తోడ్పాటును అందజేయాలని ఇటీవల మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలవటం జరిగిందన్నారు.




# సుమన్‌కు కాంతారావు పురస్కారం

అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామారావుతెలుగు చలన చిత్ర పరిశ్రమలో అగ్రహీరోలుగా వెలుగొందిన సమయంలోనే వారికి ధీటుగా ప్రముఖ హీరో కాంతారావు నిలబడ్డారని ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. తాజాగా జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలోజరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. డిసెంబర్‌లో రవీంద్ర



భారతి వేదికగా కాంతారావు శతజయంతి పురస్కార సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రసిద్ధి హీరో సుమన్ ఈ అవార్డును అందుకుంటారని అన్నారు. హీరోగా నిలదొక్కుకున్న తదనంతరం ఆయన సహాయ పాత్రల్లో చేయక తప్పలేదన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహా రావు మాట్లాడుతూ, కాంతారావు కత్తి యుద్ధాలు తనకు చాలా ఇష్టమని చెబుతూ సుందర్ సుబ్బారావులో ఆయనకు మంచి వేషం ఇచ్చానని గుర్తుచేసుకున్నారు. మరో దర్శకుడు పిసి ఆదిత్య మాట్లాడుతూ, కాంతారావు బయోపిక్ చేస్తున్నట్టు ఈ విషయమై వారి స్వ గ్రామం కోదాడ మండలం గుడిబండ వెళ్లి వచ్చినట్టు తెలిపారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిక్కీ సిఎండి అచ్యుత జగదీష్ చంద్ర, కాంతారావుకుమారుడు నటుడు రాజాతోపాటు పలువురు ప్రమఖులు పాల్గొన్నారు

# ఈ విజయం ప్రతిఒక్కరిదీ...

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన చిత్రం గాలోడు... గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి రాజశేఖరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మించింది. నవంబర్ 18న విడుదలైన హిట్ టాక్ సొంతం చేసుకుంది.




ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్ నిర్వహించింది.. ఈకార్య క్రమంలో ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, కష్టాన్ని నమ్మినవాడికి అదృష్టం వస్తుంది అనే డైలాగ్ ఈచిత్రంలో ఉందని, సుధీర్ కష్టపడ్డాడని అన్నారు. అదృష్టం కూడ కలిసి వచ్చిందన్నారు. సుధీర్ ఎంతో సహజంగా నటించాడని అన్నారు. సినిమాలోఏదో మంచి థ్రిల్ ఉందనా్రను. అందుకే సినిమా అద్భుతంగా ఆడుతోందని అన్నారు. సుధీర్ ఇంకా మంచి సినిమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ గెహ్నా సిప్పి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, సీనియర్ నటి ఇంద్రజ, దర్శక, నిర్మాత రాజశేఖర్‌రెడ్డి, సుడిగాలి సుధీర్ మాట్లాడారు.

# ఉత్కంఠగా 'హిట్-2' ట్రైలర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హిట్-2.. శైలేష్ కలను దర్శకత్వంలో రూపొందుతున్న ఈసినిమాను నాచురల్‌స్టార్ నానిసమర్పణలో వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పైప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్నారు.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..




డిసెంబర్ 2న ఈచిత్రం విడుదల కానుది..తాజాగా ఈచిత్రంట్రైలర్‌ను విడుదల చేశారు. సాధారణంగా ఈ క్రిమినల్స్ తెలివి తక్కువ వాళ్లు. కోడి బుర్రలు, ఐదునిముషాలు చాలు వీళ్లని పట్టుకోవటానికి అంటూ శేష్ చెప్పే డైలాగ్‌తోట్రైలర్ స్టార్ట్ అవుతుంది.. సంజన అనే ఒక యువతి హత్యకేసు పోలీసు ఆఫీసర్ రోల్‌లో శేష్ ఎలా పరిష్కరించాడన్నది ట్రైలర్‌లోని ప్రతి సీన్ ఉత్కంఠకు గురిచేసేలా ఉంది. రావు రమేష్ శ్రీనాథ్ మాగంటి, కోమలి ప్రసాద్ కీలకపాత్రల్లో నటించారు.



# అంతర్జాలంలో వాడీవేడీ చర్చ

ఇటీవల మీడియాలోబ్యూటీ భామ దిశాపటానీ సంచలనంగా మారింది. ఆమె పార్టీలు, ఫంక్షన్లు అంటూ షికార్లు చేస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది..దిశాపటానీ కొత్తప్రియుడితో తరచూ కన్పిస్తోందని బాలీవుడ్ మీడియా కథనం.. ఈ మంగళవారం కార్తీక్ ఆర్యన్ బర్త్‌డే పార్టీకి దిశాపటానీ తనకొత్త స్నేహితుడితోకలిసి విచ్చేసింది. వాస్తవంగా దిశాపటానీతోఉన్న వ్యక్తి మరెవరోకాదు తన ఫిట్నెస్ శిక్షకుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్. అతను నటుడు కం మోడల్ కూడ.. అలెక్స్‌తో ఉన్న ఫొటోలు ఇటీవల సోషల్‌మీడియాల్లో వైరల్‌గా షేర్ అయ్యాయి.. దిశా ఆమెశిక్షకుడు అలెక్స్ ఇంతకుముందు రెండుసార్లు కలిసి కన్పించారు. ఆ ఇద్దరూ మంచి స్నేహితులు వాస్తవానికి అలెక్స్ తన వెబ్‌షో అరంగేట్రం కోసం హిందీ నేర్చుకోవటంలో దిశాపటానీ సహాయం చేస్తోందనే కథనాలు వచ్చాయి.. తాజాగా అలెక్స్‌తో వరుస ఫొటోషూట్లు అంతర్జాలంలో వాడివేడి చర్చకు తెరలేపాయి.

# ఇండియన్ పనోరమాలో అరుదైన గౌరవం

ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ చిత్రం 'కిడ'.. గోవాలో ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా లో ఈచిత్రానికి అరుదైన గౌరవం లభించింది. ఇండియన్ పనోరమాలో ఈచిత్రాన్నిప్రదర్శించారు. థియేటర్లో ఈచిత్రానికి స్టాండింగ్ ఒవేషన్ లభించింది.. కిడలో పూ రామన్, కాళీ వెంకట్ తదితరులుప్రధాన పాత్రల్లో నటించారు. ఓ తాత మనుమడు, మేక చుట్టూ కథ తిరుగుతుంది. ఇందులో ఓఅందమైన ప్రేమకథ కూడ ఉంది..



తమ సినిమాకు అరుదైన గౌరవం లభించటంతో స్రవంతి రవికిశోర్ సంతోషం వ్యక్తం చేశారు. తమ సంస్థలో ఇది తొలి తమిళ చిత్రమన్నారు.. సినిమాకు భాషాపరమైన ఎల్లలు, హద్దులు లేవని, మంచి సినిమా వస్తే, సబ్‌టైటిల్స్‌తో కూడ చూస్తారన్నారు.అందుకనే తమిళంలో తీశానని అన్నారు. త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు ఆర్ ఏ వెంకట్‌మాట్లాడుతూ, మధురైకి సమీపంలోని ఓగ్రామం నేపథ్యంలోఈసినిమాను తీయటం జరిగిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు.

# గుణసుందరి కథ..సెన్సార్‌కు రెడీ

మార్త క్రియేషన్స్ బ్యానర్‌పై సునీత సద్గురు, త్రిలోక్ రేవంత్, ఆనంద చక్రపాణి, కార్తీక్ సాహస్ ప్రధాన పాత్రలుగా, ఓం ప్రకాష్ మార్త నిర్మాణ దర్శతకత్వంలో రూపొందిన చిత్రం గుణ సుందరి కథ. .సెన్సార్‌కు సిద్ధమైంది.. ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్‌లుక్‌ను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ చైర్మన్ మామిడి హరికృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడరు.వి



ఫస్ట్‌లుక్, టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. ఇలాంటి కంటెంట్ ఉన్న చిత్రాన్నిఅందరూ ఆదరించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు ఓం ప్రకాశ్ మార్తా, రచయిత కవి సిద్ధార్థ, డిఒపి విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నాగరాజు గడమల్ల పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకు పత్తి కొనుగోలు




**పార్వతీపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు పత్తి కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాటన్ ప్రోక్యూర్‌మెంటు సమావేశంలో జె.సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పత్తిని రైతుల నుంచి కొనుగోలు చేయాలని మార్కెటింగ్‌శాఖాధికారులను ఆదేశించారు. సాలూరు మార్కెట్ యార్డ్‌లో పత్తిని కొనుగోలు చేయడానికి కేంద్రం నిర్దేశించిన ధర కన్నా తక్కువకు కొనుగోలు చేయకూడదని, కాటన్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు రైతులందరూ స్థానిక సచివాలయంలో సిఎంఆప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను జె.సి ఆదేశించారు. రైతులు పత్తి సహజమైన రంగు మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి తడవకూడదని, నాణ్యమైన పత్తిని మాత్రమే సిసిఐ ద్వారా కొనుగోలు చేయడ జరుగుతుందన్నారు. పత్తిలో అపరిపక్వమైన కాయలు వేరు చేయాలని, ఎండిన ఆకులు, కాయలు, కొమ్మలు లేకుండా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్నప్పుడే రైతులకు మంచి ధర లబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక్రాప్ ఉన్న రైతుల వద్దే కేంద్రం పత్తిని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రిట్రెడ్, మార్కెటింగ్‌శాఖ, వ్యవసాయ శాఖాధికారులు, జిల్లా ప్రదాన అగ్ని మాపక అధికారి, కేంద్ర పత్తి కొనుగోలు ప్రతినిది పి.ప్రవీణ్ క్యారి, రవాణాశాఖాధికారి, కాటన్ ట్రేడర్స్ ప్రతినిధి ఎస్.కణ్ణన్, పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు, సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి : డిపిఎం



**గరుగుబిల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పంటలను సాగుచేస్తే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖరాజు తెలిపారు. బుధవారం మండలంలోని లఖనాపురంలో రబీలో బహుళ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిశ్రమ పంటలు వేయడంతో నేల సారవంతం కావడంతో దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతులు బహుళ పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. రబీలో బహుళ పంటలకు సంబంధించి ఆర్‌డిఎస్ కిట్లను రైతులకు అందించారు. అనంతరం జియ్యమ్మవలస మండంలోని ఇటుకలో ప్రకృతి పద్దతి ఆధారంగా సాగు చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఎం.డి రామగోవిందు, మరడాన అప్పలనాయుడు, వి.పోలినాయుడు, ఎస్.బాలామణి, ముదిలి గౌరునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



**శృంగవరపుకోట, నవంబర్ 23 ప్రభాతవార్త :** సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులోని సాయిగిరి మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సతీమని సుధారాజులు సత్యసాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సత్యసాయిబాబా సాక్షాత్తూ భగవంతుని స్వరూపుడని, ప్రతీయేటా ఆయనను స్మరించుకుని భక్తి శ్రద్దలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం హర్షణీయమని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. అలాగే పట్టణంలో దత్తసాయి మందిరంలో షిరిడీసాయిబాబాను ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, సరపంచ్ సుంకర ఈశ్వరరావు, సర్పంచ్ యాళ్ల రమణ, సర్పంచ్ సొలుబోంగు దారప్ప, పలువురు ఎంపిటిసిలు, వైఎస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి



**సాలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :** రైతులు వద్ద ఉన్న ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి జీడి, పత్తి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం ఉదయం పట్టణ తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కమిటీ సభ్యులు గంటా స్వామినాయుడు మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యాన్ని గిట్టుబాటు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయకపోవడం వలన రైతులు ప్రైవేటు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్ట పోయారని తెలిపారు. అందువలన ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతులు పండించిన ధాన్యాన్ని రైతుభరోసా కేంద్రాలు ద్వారా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, రైతులు అప్పలస్వామి, లక్ష్మణరావు, గిరిజన సంఘం నాయకులు చింత జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**బాడంగి, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో మూడు నుంచి పదోతరగతి చదువు తున్న 560 మందికి వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ తోటలక్ష్మి తనిఖీలు చయగా 25 మందికి కంటి అద్దాలు అవసరమని కొందరికి విటమిన్ లోపాలు ఉన్నాయని గుర్తించి వారికి ఉచిత కళ్ల అద్దాలు మందులు పంపిణీ చేస్తామని ఆపరేషన్ అవసరం గల వారికి ఉచితంగా చేస్తారని తెలిపారు. కంటి సమస్యలకు ప్రదాన కారణం అదే పనిగా టీవి, మొబైల్ వాడటం, ప్రమాదాలు వలన వస్తున్నాయని పిల్లలు విటమిన్ ఏ ఆహార పదార్థాలు తీసుకుని టివి మొబైల్స్‌కి దూరంగా ఉంటే ఎటువంటి కంటి సమస్యలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎస్.త్రినాథరావు, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎం రమేష్ పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి



**రామభద్రపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జాతీయ రహదారిపై చొక్కాపు వాని చెరువు వద్ద లారీ ఢీకొనగా మోటారు సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని హఠాత్తుగా లారీ ఢీ కొనగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం మృతి చెందిన వ్యక్తి విశాఖపట్నం చెందిన వాసుదేవ్ (38) గుర్తించారు. మోటారు బైకుపై బొబ్బిలి నుంచి వస్తుండగా అదేమార్గంలో వెనుక నుంచి లారీ ఢీ కొట్టగా మృతి చెందినట్లు తెలిపారు. రామభద్రపురం పోలీసువారు హుహుటీన ఘటనా స్థలానికి చేరిన కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాడంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి సి.ఐ అప్పారావు తెలిపారు.

## వసతి గృహాల సమస్యలు పరిష్కరించండి : కిమిడి



**గరివిడి, నవంబర్ 23 ప్రభాతవార్త :** వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగు పరచాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కిమిడి నాగార్జున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యార్థులకు వసతి గృహాల్లో మరుగుదొడ్ల సైతం సక్రమంగా లేకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చీపురుపల్లిలో గల బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చీపురుపల్లిలో గల బి.సీ బాలుర వసతి గృహాన్ని ఆయన పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ సక్రమంగా అమలు లేదు, మరుగుదొడ్లు లేవు, విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు అందివ్వక పోవడం విచారకరమని ఆయన మండిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నెలరోజుల్లో వసతిగృహాల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థులతో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. తెలుగు దేశంపార్టీ విద్యార్థి విభాగం (టిఎన్ఎఫ్) రాష్ట్ర అద్యక్షులు ప్రవీన్‌గోపాల్, ప్రదాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, తారక రామునాయుడు, కోరాడ రామకృష్ణ, కుమిలి ప్రసాద్ తదితరులు నాగర్జున వెంట ఉన్నారు.

## ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

**– వెల్లివిరిసిన ఆధ్యాత్మికశోభ**




**గజపతినగరం, నవంబర్ 23 ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం గజపతి నగరంలో ఘనంగా జరిగాయి. స్థానిక సత్యసేవా సమితి ఆధ్వర్యంలో ప్రతియేటాలాగే ఈ ఏడాది కూడా బాబా జన్మదిన వేడుకలు వైభవంగా చేపట్టారు. ఉదయం ఐదు గంటలకు ఓంకారం, సుప్రబాతం, నగర సంకీర్తన కార్యక్రమాలతో ప్రారంభమైన వేడుకలతో గజపతినగరం పురిటిపెంట, జంట పంచాయతీలలో ఆద్యాత్మికశోభ వెల్లివిరిసింది. రాష్ట్రసేవా కోఆర్డినేటర్ మెట్టా సత్యనారాయణ మందిరం వద్ద పతాకావిష్కరణ చేపట్టిన అనంతరం బాబా జన్మదిన వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక చేతుల మీదుగా కట్ చేయించారు. ఆ తరువాత బాలవికాస్ పిల్లలు, భక్తులచే స్వర్ణ, రజిత కుంకుమ, చందన విభూతి పుష్పాలతో స్వామికి అష్టోత్తర పూజ చేపట్టారు. 10 గంటలకు స్వామి చిత్రపటంతో ఊరేగింపుగా మహానగర సంకీర్తన నిర్వహించారు. మధ్యాహ్నం మహా నారాయణ సేవ చేపట్టి సుమారు నాలుగు వేల మందికి అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం పలు ఆద్మాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాబా నడిపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఉమ్మిడాల వెంకటేష్, మనోహర్, శ్రీను, మానాపురం సత్యఆరావు, సత్యనారాయణ, టి.పవన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కురుపాం, నవంబర్ 23 ప్రభాతవార్త :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పార్వతీపురం ఐటిడిఎ పి.ఓ సి.విష్ణుచరణ్ కోరారు. బుధవారం స్థానిక శివ్వన్నపేటలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఐటిడిఎ పి.ఓ సి.విష్ణుచరణ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పదోతరగతి, ఇంటర్ తరగతుల గదిలో వెళ్ళి విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంబందిత సబ్జెక్టుపై స్వయంగా బోర్డు మీద రాసి వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అలాగే పాఠశాలల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఏకలవ్య పాఠశాల నిర్మాణం పరిశీలించారు. అలాగే కురుపాం 1 సచివాలయం పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు సక్రమంగా అందుతున్నవి లేనివి సచివాలయ సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ



**బొబ్బిలి నవంబర్23 ప్రభాతవార్త :** బొబ్బిలి నియోజవర్గ స్థాయి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శిక్షణా తరగతులు ఎడి మజ్జి శ్యామసుందర్ అధ్యర్యంలో నిర్వహించారు. బుధవారం స్థానిక కళాశాల భారతి ఆడిటోరియంలో ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, తాహశీల్దార్ రాజారావు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడి మాట్లాడుతూ రైతులు అమ్మవలసిన ధాన్యం ముందుగా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని, రైతులు అందుకు సంబంధించిన సెడ్యూల్ తీసుకొవాలన్నారు. రైతు సొంత గోనె సంచులు, రవాణా ఖర్చులకు ప్రభుత్వం తమ అంకౌంటులో జమ చేస్తేందన్నారు. వ్యవసాయాధికారుకు ధాన్యం కొనుగోల్లు కేంద్రాలలో ఉన్నవాలంటీర్లుకు వారి విధులను తెలియజేస్తున్న శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా యంట్రీ ఆపరేటర్‌కు శిక్షణ ఇవ్వబడిందన్నారు. మిల్లు వద్ద కష్టోడియిన్ ఆఫీసర్లు ఉంటారని, ఎవరూ దళారులను నమ్మవద్దన్నారు.

## గొల్లపేటలో గడపగడపకు మన ప్రభుత్వం



**కొత్తవలస, నవంబర్ 23 ప్రభాతవార్త :** 123వ రోజు కొత్తవలస మండలం కంటాకాపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గొల్లపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రభుత్వం నుంచి పథకాలు అందుకుంటున్న లబ్దిదారుల వివరాలు, ఇంకా అందాల్సిన వారి వివరాలను సంబందిత అధికారులు నుంచి అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన సమస్యలతో పథకాలు అందని వారిని గుర్తించి తక్షణమే పరిష్కరించి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పెల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, మండల పార్టీ అద్యక్షులు ఒబ్బిన నాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ బొంతల వెంకటరావు, స్టేట్ డైరెక్టర్స్ లెంక రామన్నపాత్రుడు, పిఎస్ఎన్ పాత్రుడు, స్థానిక సర్పంచ్ పీల కృష్ణ, చినరావుపల్లి సర్పంచ్ భూసాల దేముడు, ఎంపిటిసి పరదేశినాయుడు, కళ్లెంపూడి వెంకటరావు, మిడతాన వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ పెస్టివల్ గోడపత్రిక ఆవిష్కరణ



**పార్వతీపురం రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సౌజ న్యంతో జిల్లా యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24న స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరగబోయే పార్వతీపురం మన్యం జిల్లా యూత్ పెస్టివల్ 2022 గోడ ప్రతిని బుధవారం పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ యవతనోత్సవల్లో వివిధ రంగాలకు చెందిన కళాకారులు పాల్గొని తమ ప్రతిభను వ్యక్తపరిచే అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
గురువారం, 24 నవంబర్ 2022

## ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు!




**– 'వార్త'కు స్పందన**

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** నగరంలోని ప్లాస్టిక్ అమ్మకాలను నిర్వహించే షాపులపై నగరపాలక సంస్థ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 17వ తేదీన ప్లాస్టిక్ నియంత్రణపై 'గుట్టు' లెన్నో అనే వార్తపై నగరపాలక సంస్థ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు నగరపాలక సంస్థకు సంబంధించిన ఎనిమిది ప్రత్యేక బృందాలు నగరంలో నడుం బిగించారు. దీనిలో భాగంగా ప్లాస్టిక్ వస్తువులను విక్రయించే దుకాణాలపై ప్రత్యేక దృష్టిసారించారు. బుధవారం నిర్వహించిన దాడుల్లో ప్లాస్టిక్ విక్రయదారులపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా ప్లాస్టిక్ సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు నగరంలో ప్లాస్టిక్ నియంత్రించేందుకు ఎనిమిది బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఆధ్వర్యంలో నగరంలో ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ విక్రయించే షాపులపై మూకమ్మడిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానాలు విధించాలని నిర్ణయించారు. ఇప్పటికే హోల్‌సేల్ ప్లాస్టిక్ విక్రయదుకాణాలపై దాడులు నిర్వహించిన అధికారులు పెద్దఎత్తున ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్న సంగతి పాఠకులకు విధితమే. చిల్లరవ్యాపారులు ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లను వినియోగించినట్లయితే 500 రూపాయల వరకు, హోల్‌సేల్ ప్లాస్టిక్ దుకాణదారులకు 25 వేల రూపాయల వరకు అపరాధరుసుం విధిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ తనిఖీల్లో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, సి.హెచ్.వెంకటరమణ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కె.కిరణ్, బి.వినోద్‌కమార్, వి.సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ సేవలు వినియోగించుకోవాలి

**– అప్కాబ్ డిజిఎం జి.ఎస్.ఎన్.రాజు**




**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లా సహకారబ్యాంకు (డీసీసీ) సేవలను వినియోగించుకోవాలని అప్కాబ్ డిజిఎం, డీసీసీబీ ఒఎస్డీ జి.ఎస్.ఎన్.రాజు కోరారు. బుధవారం సాయంత్రం డీసీసీబీ విజయనగరం బ్రాంచ్‌లో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో డీసీసీబీ బ్రాంచ్‌లు ముందుంజలో ఉన్నా యన్నారు. ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించే బ్యాంకు బ్రాంచ్‌లను ఆధునీకరణ చేశామన్నారు. వ్యవసాయ రుణాలతో పాటు బంగారు ఆభరణాలపై రుణాలు, ఇతర రుణాలను విరివిగా అందిస్తున్నామన్నారు. సహకార నిధి కింద డిపాజిట్ చేసిన వారికి 8శాతం అధిక వడ్డీ ఇస్తున్నామన్నారు. డీసీసీబీ డిజిఎం విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని సహకార బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామీణ రైతాంగానికి రుణాలు అందిస్తున్నామన్నారు. సహకార బ్యాంకులు, సహకార సంఘాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీసీబీ వి.టి ఆగ్రహం బ్రాంచి మేనేజర్ సతీష్‌రాజు మాట్లాడుతూ రోజురోజుకి వినియోగదారుల ఆదరణ పెరుగుతుం దన్నారు. డీసీసీబీ అక్షరాస్యత కౌన్సిలర్ పి.ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ఆర్థిక క్రమశిక్షణ అవసరమన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్ బాలి పద్మావతి, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మౌనిక, జొన్నవలస, గొట్లాం, జొన్నాడ, గాజులరేగ పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథరావు, మహంతి రమణ, పిన్నింటి సత్యారావు, జమ్ము మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీకేలలో జీవ నియంత్రణ రకాల తయారీ



**పాచిపెంట, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలో రైతుభరోసా కేంద్రాల్లో జీవ నియంత్రత పురుగుల మందు రకరకాలుగా తయారు చేసినట్లు వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. మండలంలో బుధవారం తాడూరు గ్రామాన్ని సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగు చేస్తున్న పంటల్లో కత్తెరపురుగు ఆశించి పంటను విపరీతంగా నష్టపరుస్తుందని రైతులు కనీసం మూడు నాలుగుసార్లు పురుగు మందులు పిచికారి చేయాల్సి వస్తుందని మార్కెట్లో దొరికే కత్తెరపురుగు నివారణ మందులు చాలా ఖరీదు కావడంతో రైతులకు బారంగా ఉందని ఆలోచనతో రూపాయలు తయారు చేసినట్లు తెలిపారు. పోటాష్ ఎరువుకు ప్రత్యామ్నాయంగా జిల్లేడు కషాయం, పొగాకు పంటకు ఎర్ర పోటాష్‌గా పిలువబడే న్యూరైట్ ఆఫ్ పోటాష్ వాడితే దానిలో ఉండే క్లోరిస్ పొగాకు ఆకు నాణ్యతను దెబ్బతీస్తుందని కాబట్టి పోటాష్ ఎరువులు రైతులు పూర్తిగా వినియోగించడం విస్మరించాలని ఆయన అన్నారు. నాణ్యమైన పొగాకు పంటకు పోటాష్ ఎరువు కూడా అవసరమని కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి ఖర్చు లేని జిల్లేడు కషాయం పిచికారి ద్వారా నాణ్యమైన పొగాకును పొందవచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం జిల్లేడు కషాయం తయారీని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ ప్రతినిధులు యశోద తిరుపతినాయుడు ఐసిఆర్‌పిలు బిఎవ దినేష్ పాల్గొన్నారు.

## విజయనగరంలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు ఈనెల 25న విజయనగరం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభించనున్నామని రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డోల మన్మధకుమార్ తెలిపారు. ఈమేరకు రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలను మహిళా, పురుష విభాగాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో 150 మంది పురుషులు, 40 మంది మహిళలు పాల్గొననున్నారని తెలిపారు. కోవిడ్ అనంతరం రెండు సంవత్సరాల విరామం తరువాత జిల్లా కేంద్రంగా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమని నేషనల్ బాక్సింగ్ కోచ్ వెంకటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను యువ బాక్సర్లు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు, కోచ్‌లు పాల్గొన్నారు.

24-11Pg10:Layout 1 11/24/22 11:37 PM Page 1






# టి20లకు కెప్టెన్‌గా హార్థిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీ20ల్లో టీమిండియాకు కొత్తకెప్టెన్ రాక ఖాయం అయింది. త్వరలోనే హార్థిక్ పాండ్యను కెప్టెన్‌గా అధికారికంగా ప్రకటించనున్నారు. బిసిసిఐ పెద్దలు రోహిత్‌శర్మకు ఈ సమాచారం కూడా చేరవేసినట్లు తెలుస్తోంది. బోర్డులో సీనియర్ సభ్యుడు ఒకరు హార్థిక్‌కు టి20 పగ్గాలు అప్పగించే విషయమై అధికారికంగా రోహిత్‌తోమాట్లాడారని బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. పొట్టిఫార్మాట్‌లో పాండ్యకు కెప్టెన్సీ కట్టబెట్టే ఆలోచనపట్ల రోహిత్‌కు ఎలాంటి అభ్యంతరాలు లేవని కూడా బిసిసిఐ అధికారి చెప్పినట్లు స్పోర్ట్స్ పత్రిక కథనం ఒకటి వెలుగులోకి వచ్చింది. వన్డేలు, టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగుతాడని బిసిసిఐ వర్గాలు వెల్లడించినట్లు ఆపత్రికి వెల్లడించింది. నూటన ఎంపిక కమిటీ నియామకం తర్వాత హార్థిక్‌కు టి20 కెప్టెన్సీ అప్పగిస్తున్నట్లు అధికారికంగాప్రకటిస్తారని బిసిసిఐ వర్గాలేతెలిపాయి. శ్రీలంక సిరీస్‌కు ముందే ఈప్రకటన ఉంటుందని సమాచారం. 2023 వన్డే వరల్డ్‌కప్‌వరకూ రోహిత్‌శర్మ వన్డే కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఈ వరల్డ్‌కప్ సైకిల్‌ముగిసేంతవరకూ టెస్టుల్లోకూడా రోహిత్ టీమిండియాకు సారథ్యం వహిస్తాడు. జట్టుకోసం ఇంకా చాలాచేయగల సత్తా రోహిత్‌శర్మకు ఉన్నప్పటికీ ఆతడిపై భారం పెరుగుతుంది.

వయసును దృష్టిలోఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నారని బిసిసిఐ అంతర్గత సమాచారం. 2024 టి20 ప్రపంచకప్‌కోసం ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని సంస్థ భావిస్తోంది. కెప్టెన్సీ రోల్‌కు హార్థిక్ సరైన ఎంపిక అని బోర్డు భావిస్తోంది. కొత్త సెలక్షన్ కమిటీ ఎన్నికయ్యాక నియామకం ప్రకటిస్తుందని అంచనా. టి20 ప్రపంచప్‌లో భారత్ ఫైనల్‌కు చేరలేకపోవడాన్ని బిసిసిఐ సీరియస్‌గా తీసుకుంది. కప్‌ గెలిచే జట్టును ప్రక్షాళన చేయాలిందేనని భావనతో ఉంది. ముందుగా సెలక్షన్ కమిటీపై వేటువేసింది. మూడుఫార్మాట్లకు ఒకే కెప్టెన్ అనే నిర్ణయానికి కట్టుబడిన బిసిసిఐ ఫార్మాట్ల వారీగా కెప్టెన్లను నియమించేందుకు సిద్ధం అయింది. కెప్టెన్లపై భారం తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. హార్థిక్ పాండ్యను టి20ల్లో కెప్టెన్‌గాప్రకటిస్తే టీమిండియా చరిత్రలో ఇద్దరుకెప్టెన్లు అధికారికంగా ఉండటం ఇదే తొలిసారి అవుతుంది. టి20లకు ప్రత్యేక కెప్టెన్‌ను నియమించడంతోపాటు ధోనీకి డైరెక్టర్‌పదవిని అప్పగించి ఆఫార్మాట్‌పూర్తిబాధ్యతలను అప్పగిస్తారని ప్రచారం.

## బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు సూర్యకుమార్!

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ వన్డేసిరీస్‌ముగిసాక టీమిండియా బంగ్లాదేశ్‌పర్యటనకు వెళుతోంది. బంగ్లాతోమూడు వన్డేలు, రెండు టెస్టులకు ప్లాన్‌చేసింది. వచ్చేనెల నాలుగు, ఏడు, పదితేదీల్లో 3వన్డేలుజరుగుతాయి. డిసెంబరు14న తొలి



టెస్టు, 22వ తేదీ రెండోటెస్టుజరుగుతుంది. ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాను బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు ఎంపికచేసారు. అయితే ఆనాటిక ఇజడేజాపూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడా అన్న డౌట్ లేకపోలేదు. ఆఫ్‌స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఎడమచేతివాటం స్పిన్నర్ అక్షర్‌ఫటేల్; లెఫ్ట్‌ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కల్దీప్‌యాదవ్‌లరూపంలో భారత్‌ముందు మూడు స్పిన్ ఆప్షన్లు ఉన్నాయి.నాలుగో స్పిన్నర్ కావాలనుకుంటే సౌరభ్ కుమార్‌ను ఆడించేఛాన్స్ ఉంది. ఇపుడు టి20ల్లో మంచి ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌ను బంగ్లా టెస్టుసిరీస్‌కు ఆడించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. సూర్యకుమార్ కూడా టెస్టు క్రికెట్‌కోరికను వెల్లడించాడు. సూర్యకుమార్‌కు టెస్టుజట్టులో స్థానం వస్తేటెస్టుక్రికెట్‌ను కూడా సూర్యకుమార్ తనకు అనుగుణంగా మలుచుకుని రాణిస్తాడని క్రికెట్ ఫాన్స్ చెపుతున్నారు.



## నోటికి చేతులు అడ్డుపెట్టి జర్మనీ ప్లేయర్ల నిరసన

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్‌పోటీల్లో జర్మనీ జట్టుసభ్యులు అనుసరించిన తీరు ఇపుడు ఆసక్తిగా మారింది. జట్టుప్యేలర్లు మొత్తం తమ చేతులతో నోళ్లమూసుకుని ఫోటోలకు ఫోజులిచ్చారు. ఫిఫా విధించిన నిబంధనలు, ఆతిథ్యదేశం ప్రవేశపెట్టిన నిబంధనలకు నిరసన తెలుపుతూ ఈచర్యలకు దిగారు.

బుధవారం నాటి గేమ్‌కు ముందే 11 మంది ప్లేయర్లు తమ నోటిని చేతులతో మూసుకుని ఫోజులిచ్చారు. జర్మనీ జపాన్‌తో తలపడాల్సి ఉంది. చేతి బాండ్లను వినియోగించడానికి వీలులేదని ఖతార్ ఆంక్షలు విధించడంపై నిరసన తెలిపారు. వన్‌లవ్ ఆర్మ్ బాండ్స్ ధరించినపక్షంలో వారిపై జరిమానా విధిస్తామని ఫిఫా ఆతిథ్యదేశం ఏడు యూరోపియన్ దేశాలను హెచ్చరించింది. ఈచేతి బాండ్ల సమ్మిళితశక్తి, భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని ఏడుజట్ల కెప్టెన్లు వాదిస్తున్నారు. అయితే వారు మాత్రం చేతిబాండ్లను ధరిస్తామని స్పష్టంచేస్తున్నారు.

ఖతార్‌లో మానవహక్కుల రికార్డు, చట్టాలు, స్వలింగసంపర్కులపట్ల నేరపూరిత చర్యలు చేపట్టడంపై ఇపుడు సర్వత్రా చర్చజరుగుతోంది. బుధవారం మ్యాచ్‌కు ప్రారంభం ముందే సాకర్ బాడీ ఫిఫా కెప్టెన్ చేతిబాండ్‌ను ధరించి ఉండటాన్ని హెచ్చరించింది. జర్మనీకోచ్ హాన్సీ ఫ్లిక్, సాకర్ సమాఖ్య అధ్యక్షుడు బెర్న్ న్యూడ్రాఫ్‌లు ఫిఫా నిర్ణయంపై తీవ్రనిరసన వ్యక్తంచేసారు.

## మాంఛెస్టర్ యునైటెడ్‌కు రొనాల్డో గుడ్‌బై




**దోహా:** క్రిస్టియానో రోనాల్డో ఇపుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మాంచెస్టర్ యునైటెడ్‌నుంచి తక్షణమే వైదొలిగాడు. ఇపుడు తదుపరి చర్యలేమిటన్న అంశంపైపే సాకర్ ఫాన్స్‌లో ఉత్కంఠగా ఉంది. పోర్చుగల్ స్టార్ తన కాంట్రాక్టును మాంచెస్టర్‌తో ముగిసినట్లు వెల్లడించారు. 37 ఏళ్ల రోనాల్డో ఇప్పటికీ తన సమర్థతను శక్తి సామర్థ్యాలను నిరూపించుకోగలనని చెపుతున్నాడు. రోనాల్డోకు మాంచెస్టర్ క్లబ్‌నుంచి వారానికి 5.94 లక్షల డాలర్లు ఫీజురూపంలో అందేది. ఇపుడు చాంపియన్స్ లీగ్ క్లబ్‌కు సంతకంచేసేందుకు రొనాల్డో ఆసక్తితోఉన్నట్లు తెలుస్తోంది.యునైటెడ్ క్లబ్‌మేనేజర్ ఎరిక్ టెన్ హాగ్,క్లబ్ యాజమాన్యంపై ఇటీవలే రొనాల్డో విమర్శలు చేసాడు. ఇంచుమించు 50 లక్షలమంది ఇన్‌స్టా ఫాలోవర్లు ఉన్న రొనాల్డో ఎక్కువగా ఇతర ఆఫర్లు వస్తున్నా చాంపియన్స్ లీగ్ క్లబ్‌తరపునే ఆడేందుకు ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది.





## స్టేడియంలో చెత్తను ఏరిపారేసిన జపాన్‌ఫాన్స్

### ఫిఫా ఆతిథ్యదేశంలో జపనీయులకు ప్రశంసలు

**దోహా:** ఖతార్ వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో జపాన్ ఫ్యాన్స్ తమ పనితో అందరినీ ఆకర్షించారు. చెత్తగాళ్ల చెంప చెళ్లుమనిపించారు. పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే జపానీయులు ఫిఫా ప్రపంచకప్‌లోభాగంగా ఖతార్ ఈక్వెడార్ మ్యాచ్‌జరిగినతర్వాత చిందరవందరగా చెత్తతో నిండిన స్టేడియం చూసి తట్టుకోలేకపోయారు.

తమపనికాకపోయినా చెత్తను ఏరిశుభ్రంచేసారు. ఫిఫాప్రారంభం అయిన 20వతేదీ వేడుకలు ముగిసాక ఖతార్ ఈక్వెడార్‌మ్యాచ్‌జరిగింది. ఫ్యాన్స్ రచ్చరచ్చచేసారు. తినుబండారాలు, కూల్‌డ్రింక్స్ వాటర్‌బాటిళ్లు చెత్తడబ్బాల్లో వేయకుండా అక్కడేపడేసారు. దాంతో జపాన్‌కు చెందిన ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ కొంతమంది స్టేడియంలో కలియతిరుగుతూ ఇతర దేశాల ఫ్యాన్స్ పడేసిన చెత్త నంతా సంచుల్లోకి ఎత్తుతూ కనిపించారు. ఖతార్‌లోని యూట్యూబర్ ఈ దృశ్యాలను తన సోషల్‌మీడియాలో పంచాడు. తమ దేశం కాకపోయినా చూడటానికి వచ్చినసజపనీయులు తమచుట్టూపరిసరాలను శుభ్రంచేయడంపట్ల ఖతార్‌వాసులు కూడా వేనోళ్లప్రశంసించారు. జపాన్‌లో చాక్లెట్‌తిన్నా పేపరు జేబులో పెట్టుకుని చెత్తడబ్బా కనిపిస్తే అందులో వేస్తారు. అదే మనదేశంలో ఏంచేస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

## మార్టిన్ గప్తిల్‌ను రిలీజ్‌చేసిన కివీస్ క్రికెట్ బోర్డు!




**వెల్లింగ్టన్:** కివీస్ సీనియర్ ఆటగాడు మార్టిన్ గప్తిల్‌ను న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు సెంట్రల్ కాంట్రాక్టునుంచి విడుదలచేసింది. 36ఏళ్ల గప్తిలక్ష్ తనను కాంట్రాక్టునుంచి తప్పించాలని గతంలోనే కోరడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు బోర్డుప్రకటించింది. సెంట్రల్ కాంట్రాక్టునుంచి తప్పుకోవడంతో గప్తిల్ ఇకపై ఐపిఎల్ వంటి టోర్నీల్లో ప్రపంచంలో ఎక్కడైనా ఆడేందుకు వీలు కలుగుతోంది. గప్తిల్ అభ్యర్థనను సమ్మతించడంతోపాటు వెంటనే విడుదలచేసామని న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. కివీస్ తరపున టి20ల్లో ఎక్కువ పరుగులుచేసిన ఆటగాడిగా గుర్తింపు పొందిన గప్తిల్ వన్డేల్లో కివీస్‌తరపున మూడో గరిష్ట స్కోరరుగా నిలిచాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌జట్టులో గప్తిల్‌సభ్యుడిగా ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్‌లోకూడా ఆతడికి ఆడే అవకాశం లభించలేదు. గప్తిల్ బదులు టాప్ ఆర్డర్‌లో ఫిన్ అలెన్‌ను ఆడించేందుకు మేనేజ్‌మెంట్ ఆసక్తిచూపించింది. ప్రస్తుతం భారత్‌తోజరుగుతున్న సిరీస్‌కు గప్తిల్‌ను కివీస్‌బోర్డు ఎంపికచేయలేదు. కివీస్‌బోర్డును కాంట్రాక్టునుంచి విడుదలచేయాలనికోరడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. ట్రెంట్ బౌల్ట్, కాలిన్ డి గ్రాండ్‌హోం సైతం ఇదే విధంగా కోరారు. కాంట్రాక్టునుంచి విడుదలయినా తాను టి20లనుంచి రిటైర్‌కావడంలేదని, అందుబాటులో ఉంటే ఎంపికకకు పరిగణనలోనికి తసీఉకోవాలని కోరుతున్నట్లు గప్తిల్ తెలిపాడు. గప్తిల్‌స్థానంలో ఎవరిని తీసుకునేది తర్వాతప్రకటిస్తామని న్యూజిలాండ్ బోర్డుప్రకటించింది. మార్టిన్ మాకు అద్భుతబ్యాట్స్‌మాన్ అని వేరే అవకాశాలు అన్వేషించాలనుకుంటున్నపుడు అడ్డుకోవాలని భావించడంలేదని, కివీస్‌క్రికెట్‌చీఫ్ ఎగ్జిక్యూటివ్ డేవిడ్ వైట్ అన్నాడు. గప్తిల్‌నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపాడు.

# వాణిజ్యం

## హెచ్‌పిలోనూ ఉద్యోగుల కోత

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో ఎదురవుతున్న సవాళ్లకు ఉద్యోగుల తొలగింపే ఏకైక సమాధానం అన్నట్లుగా కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలో ఒకటి తర్వాత మరొక కంపెనీ తన ఉద్యోగుల తొలగింపు ప్రణాళికలను ప్రారంభించాయి. తాజాగా ఇందులో కంప్యూటర్ల తయారీ కంపెనీ హెచ్‌పి కూడా చేరిపోయింది. హెచ్‌పి ఇది చిన్నప్పటి నుంచి మనలో చాలా మందికి పరిచయం ఉన్న కంప్యూటర్ల తయారీ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన దీని వ్యాపారాన్ని కూడా ప్రస్తుత మాంద్యం అతలాకుతలం చేస్తోంది. దీంతో ఫేస్‌బుక్, అమెజాన్, ట్విట్టర్ వంటి దిగ్గజాల తర్వాత హ్యూలెట్ ప్యాకర్డ్ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. తన ప్లాన్‌లో భాగంగా కంపెనీ సుమారు 6వేల మందిని తొలగించేందుకు సిద్ధంగా ఉంది. మాంద్యం ఆవరించిన వేళ చాలా మంది ప్రజలు కొత్త వస్తువులను కొనేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో పర్సనల్ కంప్యూటర్లకు




భారీగా డిమాండ్ తగ్గింది. ఇది కంపెనీ ఆదాయం, లాభదాయకతలపై పెద్ద ప్రభావాన్నిచూపింది. రానున్న మూడేళ్లలో మొత్తంగా 10శాతం ఉద్యోగులను తొలగించాలని హెచ్‌పి యాజమాన్యం నిర్ణయంతీసుకుంది. గతంలో అమెరికాకు చెందిన చిప్ మేకర్ ఇంటెల్ కూడా ఇదే కారణంతో ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న 61 వేల మందిలో 10 శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు కంపెనీ సిఇఒ ఎన్రిక్ లోర్స్ వెల్లడించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ఖర్చులు మొత్తం ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసినట్లు చెప్పారు. ఆ ఖర్చుల్లో దాదాపు 60శాతం కొత్త ఆర్థిక సంవత్సరంలో 2023లో తగ్గుతాయని వెల్లడించారు. ఈ ప్రణాళిక 2025 ఆర్థిక సంవత్సరం చివరినాటికి యేడాదికి 1.4బిలియన్ డాలర్లకు ఆదా చేస్తుందని స్పష్టం చేశారు.ప్రస్తుతంమూడవత్రైమాసికంలోప్రపంచ పిసి షిప్‌మెంట్‌లలో దాదాపు 20శాతం క్షీణత నమోదైందన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండోరోజూ లాభాలు నమోదు చేసినట్లయింది. అయితే చివరి అరగంటలో అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. త్వరలో ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అయితే దేశీయంగా ఎలాంటి ప్రతికూల సంకేతాలు లేకపోవడంతో ఎట్టకేలకు సూచీలు లాభాలను నిలబెట్టుకోగలిగాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చివరికి సెన్సెక్స్ 91.62 పాయింట్లు పెరిగి 61,510.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 23.05 పాయింట్లు పెరిగి 18,267.25 పాయింట్ల వద్ద




నిలిచింది. ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కెపిఐటి షేరు బుధవారం 6.38 శాతం పెరిగి రూ.727 వద్ద ముగిసింది. డెలివరీ స్టాక్స్ వరుసగా ఆరో రోజూ నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 5.3శాతం క్షీణించి రూ.317 వద్ద యేడాది కనిష్టానికి చేరింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.81 వద్ద స్థిరపడింది.

## వేలానికి ల్యాంకో అమర్‌కంటక్ పవర్

**ముంబై, నవంబరు 23:** అప్పుల్లో కూరుకు పోయిన ల్యాంకో అమర్ కంటక్ పవర్ అమ్మకానికి సిద్ధమైంది. దీనిని వేలం పాటలో దక్కించుకునేందుకు రెండు ప్రధాన దిగ్గజ కంపెనీలు పోటీ పడనున్నాయి. దేశంలోని ఇద్దరు ధనవంతులైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ ముఖాముఖి పోటీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) కూడా ఆర్ఇసి లిమిటెడ్ భాగస్వామ్యంతో వేలంలో నిలబడింది. ప్రస్తుతం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్ట్ కొనుగోలు రేసులో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం కంపెనీ ముందస్తుగా ఆఫర్ చేసింది. రిలయన్స్ ఈ బిడ్‌ను గెలిస్తే, దీని ద్వారా కంపెనీ తొలిసారిగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి లోకి ప్రవేశిస్తుంది. నవంబరు 25న జరుగనున్న వేలంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అదాని పవర్ తలపడనున్నాయి. దేశంలోని రెండు అతిపెద్ద కార్పొరేట్ సంస్థలు ఒకరిపై ఒకరు నేరుగా పోటీపడడం ఇదే తొలిసారి. పవర్ ఫైనాన్స్ కార్ప్, రిలయన్స్ లిమిటెడ్ కన్సార్టియం కూడా ఈ బిడ్ ప్రక్రియలో పాల్గొంటుంది. ఈ బిడ్‌ను ఆర్ఐఎల్ దక్కించుకుంటే కంపెనీ తొలిసారిగా థర్మల్ విద్యుత్ రంగంలోకి ప్రవేశిస్తుంది. రిజల్యూషన్ ప్లాన్ సమర్పణలో మొదటి రౌండ్‌లో ఆర్ఐఎల్ అత్యధిక బిడ్డర్‌గా నిలవగా, రెండో రౌండ్‌లో అదానీ పవర్ అగ్రస్థానంలో ఉందని నివేదికలో నిపుణులు తెలిపారు. పిఎఫ్‌సి- ఆర్ఇసి కన్సార్టియం రెండు రౌండ్లలో మూడవ స్థానం లో ఉంది.




రెండో రౌండ్‌లో అదానీ రూ.2,950 కోట్లను బిడ్ చేసింది. అందులో 1800 కోట్ల రూపాయలు అడ్వాన్స్ పేమెంట్, మిగిలిన 1150 కోట్ల రూపాయలు ఐదేళ్లలో ఇవ్వనున్నారు. రిలయన్స్ రూ.2వేల కోట్లు ముందస్తు చెల్లింపు ప్రణాళికను రూపొందించింది. అయితే పిఎఫ్‌సి 10-12 సంవత్సరాలలో 3,870 కోట్ల రూపాయలు చెల్లించడానికి ఆఫర్ చేసింది. నవంబరు 25న నిర్వహించనున్న వేలానికి అత్యధిక ధర పలికిన అదానీ పవర్ ఆఫర్ చేసిన 2,950 కోట్ల రూపాయలు బేస్ ధర. ఐదు రోజుల పాటు జరిగిన 51వ కమిటీ ఆఫ్ క్రెడిటర్స్ సమావేశంలో వేలం పాటను నిర్వహించాలని నిర్ణయించారు. దీనిపై ఇప్పటి వరకు ఆర్ఐఎల్, అదానీ, పిఎఫ్‌సి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## ఐనాక్స్ గ్రీన్ లిస్టింగ్

**ముంబై, నవంబరు 23:** విండ్ పవర్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సర్వీస్ ప్రొవైడర్ అయిన ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ సర్వీసెస్ ఐపిఒ బుధవారం మార్కెట్లో లిస్టయింది. అయితే లిస్టింగ్ సమయంలో ఈ ఐపిఒ ఇష్యూ ధర కంటే తక్కువ ధరకు అంటే డిస్కౌంట్‌కు ఎక్ఛేంజీల్లోకి అరంగేట్రం చేసింది. ఎన్‌ఎస్ఇలో ఈస్టాక్ దాదాపు 8శాతం తగ్గింపుతో అంటే రూ.60.5, బిఎస్ఇలో దాదాపు రూ.60కి లిస్టయింది. స్టాక్ వాస్తవ ఇష్యూ బ్యాండ్ ధర రూ.61-65గా ఉంది. నవంబరు 11న ప్రారంభమైన ఈ ఐపిఒ ద్వారా కంపెనీ దాదాపు రూ.740కోట్లను సమీకరించింది. మార్కెట్లో స్టాక్ ఫ్లాట్‌గా లిస్టయింది. పునరుత్పాదక ఇంధన తయారీ రంగంలోని ఈ కంపెనీ ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి మ్యూట్ రెస్పాన్స్ వచ్చిందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



అందుకే ఐపిఒ కేవలం 1.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూనల్ ఇన్వెస్టర్లకు కేటాయించిన భాగం కేవలం 50 శాతం మాత్రమే సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారులు 4.7 రెట్లుసబ్‌స్క్రైబ్ చేశారు. ఇష్యూలో రూ.370 కోట్ల విలువైన తాజా ఈక్విటీ విక్రయం మరియు దాని మాతృ సంస్థ ఐనాక్స్ విండ్ నుంచి అదే మొత్తంలో అమ్మకానికి ఆఫర్ ఉంది.

## వేదాంత మధ్యంతర డివిడెండ్ రూ.17.50

**న్యూఢిల్లీ, నవంబరు 23:** మైనింగ్ కంపెనీ వేదాంత లిమిటెడ్ మరోసారి భారీ డివిడెండ్‌ను వాటాదారులకు ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.17.50 చొప్పున 2022-23 సంవత్సరానికి మూడో మధ్యంతర డివిడెండ్ ఇవ్వాలని బోర్డు సమావేశంలో నిర్ణయించింది. ఈరూపంలో కంపెనీ రూ.6,505 కోట్లను చెల్లించనుంది. సెప్టెంబర్ 30 నాటికి కంపెనీ స్థూల రుణ భారం రూ.58,597కోట్లుగా ఉంది. రుణాలు తీర్చడానికి బదులు వాటాదారులకు భారీ మొత్తంలో డివిడెండ్ ఇవ్వడానికి కంపెనీ ప్రాధాన్యం ఇచ్చింది. ఎందుకంటే కంపెనీలో ప్రమోటర్లకు పెద్ద మొత్తంలో వాటా ఉంది. దీంతో డివిడెండ్ రూపంలో



ప్రమోటర్లకు పెద్దమొత్తంలో నిధులు సమకూరనున్నాయి. డివిడెండ్ చెల్లింపునకు రికార్డ్ తేదీగా నవంబరు 30ని ప్రకటించింది. వేదాంత లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొదటి మధ్యంతర డివిడెండ్ కింద రూ.31.50, రెండో మధ్యంతర డివిడెండ్ కింద రూ.19.50 చొప్పున ఇచ్చింది. ఈ మొత్తం కలిపి చూస్తే యేడాది కాలంలో 68.50 రూపాయల వరకు డివిడెండ్ కింద ఇచ్చింది.

## చైనా ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఉద్రిక్తత !

**బీజింగ్, నవంబరు 23:** చైనాలో కరోనా మరోసారి విజృంభిస్తోంది. రోజుకి దాదాపు 20వేలకుపైగా కేసులు నమోదవుతున్నట్లు అంతర్జాతీయంగా తెలిసింది. తాజాగా ఆపిల్ ప్రధాన తయారీ భాగస్వామి అయిన ఫాక్‌కాన్‌కు చెందిన యూనిట్లలో కార్మికులు బయటకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న విడియోలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్‌తో పాటు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. వీరిని నిలువరించేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ సిబ్బందితో వారు ఘర్షణకు దిగినట్లు తెలిసింది. దీంతో జెంగ్‌ఝౌలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నట్లు తెలుస్తోంది. పరిస్థితిని




అదుపులోకి తెచ్చేందుకు నిరసనకారులపై బాష్పవాయువు కూడా ప్రయోగించినట్లు సోషల్ మీడియాతో విడియోలు చక్కర్లు కొడుతున్నాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తమ వసతి గృహాల నుంచి బుధవారం వేకువజామున కార్మికులు ఒక్కసారిగా బయటకు వచ్చి నిరసనలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. తప్పించుకొని పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న కొంతమంది కార్మికులపై సెక్యూరిటీ సిబ్బంది చేయిచేసుకుంటున్న విడియోలు దర్శనమిస్తున్నాయి. అయితే ఈ విడియోలను ధ్రువీకరించడానికి ఎలాంటి అధికారిక ఆధారాలు లేకపోవడం విశేషం. దాదాపు నెలన్నర క్రితం కొవిడ్ లాక్‌డౌన్లకు భయపడి అనేక మంది సిబ్బంది జెంగ్‌ఝౌ ప్లాంట్ నుంచి పారిపోయినట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. ఈ ప్లాంటులో దాదాపు రెండు లక్షలకుపైగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో లక్ష మంది బయటకు వెళ్లిపోవడంతో కంపెనీ భారీ ఎత్తున కొత్త సిబ్బందిని నియమించుకుంది.

## డాక్టర్ రెడ్డీస్‌పై అమెరికాలో దావా

**వాషింగ్టన్, నవంబరు 23:** రెవ్‌లిమిడ్ ఔషధానికి సంబంధించి డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ (డిఆర్ఎల్)తో పాటు సెల్‌జీన్, బ్రిస్టల్ మయర్స్ స్క్విబ్ తదితర దేశీయ జనరిక్ ఔషధ కంపెనీలపై అమెరికాలో యాంటీ-ట్రస్ట్ దావా దాఖలైంది. రెవ్‌లిమిడ్ పేటెంట్ వివాద పరిష్కార విషయంలో ఆయా సంస్థలు వ్యవహరించిన తీరును తప్పుబడుతూ నవంబరు 18న ఈ దావా దాఖలైనట్లు డిఆర్ఎల్ వెల్లడించింది. తమపై ఆరోపణల్లో ఎలాంటి పస లేదని, లిటిగేషన్‌ను దీటుగా ఎదుర్కొంటామని డిఆర్ఎల్ స్పష్టం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.